



# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

www.news9-india.com





సంపుటి : 12 సంచిక : 351 మంగళవారం, మే 26, 2026 , www.news9-india.com విశాఖపట్నం - హైదరాబాద్ పేజీలు - 12 వెల: 4/-

## ఏపీని జెట్ స్పీడ్ తో

# అభివృద్ధి చేస్తాం

**- సీఎం చంద్రబాబు**

**- చిప్ నుంచి షిప్ వరకు...**



**అమరావతి మే 25(న్యూస్-9)**
టెక్నాలజీని అనుసంధానం చేసుకుని ఆంధ్రప్రదేశ్‌ను జెట్ స్పీడ్‌తో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మెటా, అమెజాన్, జోహో వంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుందని, యువతకు అపార అవకాశాలు సృష్టిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. సోమవారం విజయవాడలో జరిగిన 'ఎంఎస్ఎంఈ గ్రోత్ సమ్మిట్ 2026'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, రాష్ట్ర భవిష్యత్తు నాలెడ్జ్ ఎకానమీపై ఆధారపడి ఉందని, దీన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. అమరావతిని 'క్వాంటం వ్యాలీ'గా మారుస్తామని, క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తిని కూడా ఇక్కడే చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని ప్రకటించారు. యువత, విద్యాసంస్థలు ఈ నూతన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జెన్ జీ, జెన్ ఆల్ఫా, టీనేజర్ల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. రాష్ట్రాన్ని మూడు రీజియన్లుగా అభివృద్ధి చేస్తున్నామని, విశాఖపట్నాన్ని ప్రపంచానికే డేటా సెంటర్‌గా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు వివరించారు. స్టీల్, అల్యూమినియం, రేర్ ఎర్త్ మినరల్స్ వంటి కీలక పరిశ్రమలు రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. పుట్టపర్తి నుంచి బెంగళూరు వరకు డిఫెన్స్ కారిడార్‌గా, రాయలసీమను రూ. 40 వేల కోట్ల పెట్టుబడితో ఉద్యాన హబ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. కేవలం 36 రోజుల్లోనే ఐదో తరం ఫైటర్ జెట్ యుద్ధ విమానాల టెస్టింగ్ ఫెసిలిటీని రాయలసీమలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. సూర్యలంక, గండికోట వంటి పర్యాటక ప్రాంతాలను ప్రపంచ స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు.
ప్రధానమంత్రి మోదీ ఇచ్చిన 'చిప్ టు షిప్' పిలుపునకు అనుగుణంగా రాష్ట్రంలో మాన్యుఫ్యాక్చరింగ్‌పై దృష్టి సారించామని సీఎం తెలిపారు. కేవలం ఒప్పందాలు చేసుకోవడమే కాకుండా, పరిశ్రమలు వాస్తవ రూపంలో కార్యకలాపాలు ప్రారంభించేలా చూస్తున్నామని, 'సైనింగ్, గ్రౌండింగ్, ఓపెనింగ్' తమ ప్రభుత్వ విధానమని పునరుద్ఘాటించారు. గత 23 నెలల్లో నెలకు రూ.లక్ష కోట్ల చొప్పున మొత్తం రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామని ఆయన

మిగతా 2లో...

**మోగా డీఎస్సీ కాదు..**

# "దగా డీఎస్సీ"



**అమరావతి మే 25 (న్యూస్-9)**
ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేక నిరుద్యోగులను మోసం చేసిన దగా డీఎస్సీనా అని వైసీపీ అధినేత జగన్ నిలదీశారు. తమ హయాంలో ఇచ్చిన డీఎస్సీని రద్దు చేసి, కావాలనే ఆలస్యం చేస్తూ కొత్త నోటిఫికేషన్‌తో పబ్లిసిటీ చేసుకున్నారని విమర్శించారు. తీరా చూస్తే పేపర్లు లీక్ చేసి, డేటా డిలీట్ చేసి, మెరిట్ లిస్టులను మాయం చేస్తూ అభ్యర్థులకు పెద్ద ద్రోహం చేశారని మండిపడ్డారు. ఈ కుంభకోణానికి బాధ్యత వహిస్తూ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని, ఈ లీకులపై సీబీఐ చేత విచారణ జరిపించాలని జగన్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న ఒక ఎస్ సీఈఆర్టీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి మొదటి

మిగతా 2లో...

**సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి ప్రభుత్వం**

# పెట్రోల్ జల్లుతోంది



**--ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

**న్యూఢిల్లీ మే 25(న్యూస్-9)**
అంతర్జాతీయంగా చమురు ధరలు పెరుగుతుండటంతో ప్రభుత్వరంగ చమురు సంస్థలు ఆ భారాన్ని వినియోగదారులకు బదలాయిస్తున్నాయి. సోమవారం మరోసారి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగాయి. దీంతో లీటర్ పెట్రోల్‌పై రూ. 2.84, డీజిల్‌పై రూ. 2.86 చొప్పున పెరిగింది. పెట్రోల్, డీజిల్ ధరలు గత రెండు వారాల్లో పలుమార్లు పెరిగాయి. దీంతో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12, లీటర్ డీజిల్ రూ. 95.25గా, హైదరాబాద్‌లో పెట్రోల్ రూ. 115.58, డీజిల్ ధర రూ. 103.74గా ఉంది. పెట్రోల్, డీజిల్ పెరుగుదలపై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ఇంధన ధరల భారం రోజురోజుకూ పెరుగుతోందని అన్నారు. రోజువారీ దోపిడీ వల్ల ఎవరు బాగుపడుతున్నారని

మిగతా 2లో...

## పద్మ పురస్కారాల

# ప్రదానం

**- ధర్మేంద్ర తరపున పద్మ విభూషణ్ అందుకున్న హేమమాలిని**



**న్యూ ఢిల్లీ :** రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి ఙూ రాధాకృష్ణన్, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్రమంత్రులు పాల్గొన్నారు. ఇద్దరు పద్మవిభూషణ్, ఆరుగురు పద్మ భూషణ్, 58 మంది పద్మశ్రీ అవార్డులను రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నారు. బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీ నటుడు ధర్మేంద్రకు మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించగా, ఆయన భార్య హేమమాలినీ రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. కళల విభాగంలో ఎన్. రాజమ్ పద్మ భూషణ్ పౌర పురస్కారాన్ని అందుకున్నారు.

## సహనానికి కాలం చెల్లింది

# ఇక నేనేంటో చూపిస్తా

**-- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**

**అమరావతి మే 25(న్యూస్-9)**
రాజమండ్రిలో పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సుదీర్ఘంగా, ఆవేశంగా ప్రసంగించారు. తాను రాజకీయాల్లోకి వచ్చింది పదవుల కోసం కాదని, ప్రజలకు సేవ చేసేందుకేనని పునరుద్ఘాటించారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి కరెంట్, రోడ్లు లేని మారుమూల గ్రామానికి ఆ సౌకర్యాలు కల్పించినప్పుడు కలిగే సంతృప్తి, ఆస్కార్ అవార్డు కంటే గొప్పదని అన్నారు. డోలీ మోతలతో ప్రాణాలు కోల్పోతున్న గిరిజనులకు రోడ్డు వేయగలిగితే అది ప్రపంచ స్థాయి గుర్తింపు కంటే ఎక్కువ తృప్తినిస్తుందన్నారు. "భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి త్యాగధనుల స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చాను. వారికి ఏ పదవులు ఉన్నాయి? దేశం కోసం వారు చేసిన త్యాగమే వారిని ప్రజల గుండెల్లో నిలిపింది. అలాంటి స్ఫూర్తితోనే నేను పనిచేస్తున్నాను" అని పవన్ వ్యాఖ్యానించారు. ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం ఉంది.. కానీ..! ఇటీవల రాజకీయ విశ్లేషకుడు ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ చేసిన వ్యాఖ్యలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడుకుంటున్నప్పుడు వైసీపీ నాయకుడిని (జగన్ ను) అరెస్ట్ చేయాలని కోరినట్లు, దానికి అమిత్ షా తనపై క్లాస్



తీసుకున్నట్లు ఆ విశ్లేషకుడు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. "ఆ రాజకీయ విశ్లేషకుడు అంటే నాకు గౌరవం

మిగతా 2లో...

## కేంద్రం సహకరించకున్నా ధాన్యం

# కొనుగోలు చేస్తున్నాం

**: సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్ మే 25 (న్యూస్-9)**
కేంద్రప్రభుత్వం సహకరించ కపోయినా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ ఏడాది మొక్కజొన్న దిగుబడి బాగా వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు నేతృత్వం లో సీపీఐ బృందం సోమవారం సచివాలయంలో సమావేశం అయ్యారు. సీఎంని కలిసిన వారిలో సీపీఐ ఎమ్మెల్సీ సత్యం, పశ్య పద్మ , ఈ.నరసింహ, చాడ వెంకట్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే భాగం హేమంతరావు, శంకర్, బాల నరసింహ, వీఎస్ బోసు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ఉన్నారు. కార్మికులకు కనీస వేతనాల పెంపుపై ముఖ్యమంత్రికి సీపీఐ నాయకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ



సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎంతో సీపీఐ నేతలు చర్చించారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులతో సీఎం మాట్లాడారు. కేంద్రప్రభుత్వం మొక్కజొన్న కొనుగోళ్లు చేయడం లేదని తెలిపారు.

మిగతా 2లో...

## బీఆర్ఎస్‌కు వీఆర్ఎస్ ఇచ్చేందుకు ప్రజలు

# సిద్ధంగా ఉన్నారు

**: మంత్రి పొంగులేటి**

**హైదరాబాద్ మే 25(న్యూస్-9)**
సొంత చెల్లి, బావ ఫోన్లు ట్యాప్ చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యనిర్వా హక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఇందిరమ్మ పేరు పలికే అర్హత లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన తొలి రెండున్నర ఏళ్లలోనే రాష్ట్రంలో 4.5 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ఇందిరమ్మ పాలన అంటే ఏమిటో గ్రామాల్లోకి వెళ్లి ఆ ఇళ్లు కట్టుకున్న కుటుంబాలను అడిగితే తెలుస్తుందని కేటీఆర్‌కు ఆయన స్పష్టం చేశారు. ఫామ్‌హౌస్‌లలో ఉంటే ఏం తెలుస్తుందంటూ కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి చురకలంటించారు. జూన్ 1వ తేదీన మరో



2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారని వివరించారు. మే 23వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో హైద రాబాద్ పరిధిలోని మూడు కార్పొరేషన్లలో లక్ష

మిగతా 2లో...

**భూ వివాదంలో యన్ హెచ్ ఏ ఐ కు సుప్రీంకోర్టులో**

# ఊరట దక్కలేదు



**న్యూఢిల్లీ మే 25 (న్యూస్-9)**
భూ వివాదంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా కు సుప్రీంకోర్టులో ఊరట దక్కలేదు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై 'స్టే' ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. భూములు కోల్పోయిన యజమానులు పెంచిన నష్ట పరిహారాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణ హైకోర్టు ఆర్డర్‌పై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు ససేమిరా అంది. యాదాద్రి - వరంగల్ నేషనల్ హైవే భూసేకరణ వివాదంలో భూ యజమానులకు అనుకూలంగా

మిగతా 2లో...

# సంపాదకీయం

## కాంగ్రెస్, ఆప్ ఎజెండాతో కాక్రోచ్ పార్టీ

భారత రాజకీయాల్లో యువత ప్రవేశించాలి. నేతల అక్రమాలను ప్రశ్నించాలి. అక్రమాలను నిలదీయాలి. అక్రమార్కులను ఎండగట్టాలి. పాచిపోయిన విధానాలను తూర్పరా పట్టాలి. ఈ దేశానికి ఏది అవసరమో దానిని ఎజెండగా ముందుకు తీసుకుని రావాలి. కానీ యువత ఎందుకనో అచేతనంగా ఉంటోంది. ఓటు వేయడానికే బద్దకిస్తోంది. జెన్ జి అంటూ వార్తలు వస్తున్నా..గట్టిగా నిలబడి రాజకీయ అవినీతిని నిలదీయడం లేదు. రాజకీయ అక్రమాలను నిలదీయడం లేదు. కానీ కాక్రోచ్ జనతా పార్టీ పేరుతో ఆన్‌లైన్ వేదికగా పుట్టుకు వచ్చిన ఓ పార్టీకి కోట్లల్లో లైక్‌లు కొడుతూ..వస్తున్నారు. నిజంగానే ఈ పార్టీ పెట్టిన వారు..దీని లక్ష్యం గురించి ఆలోచిస్తే..అసలు విషయం బయటపడుతుంది. పక్కాగా కాంగ్రెస్, ఆప్ పార్టీల ఎజెండాతో ఇది అవతరించింది. ఇందులో ప్రధాన ఎజెండాలో ఉన్న ఐదు హామీలు కాంగ్రెస్, ఆప్‌లవే అని చెప్పాలి. ఈ రెండు పార్టీల సూత్రధారులుగా అభిజిత్ అన్న వ్యక్తి అమెరికా నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ద్వారా ప్రకటించిన ఈ పార్టీ కేవలం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత యువతను బొద్దింకలతో, పరాన్నజీవులతో పోల్చడం వల్లే జెన్‌జీ గొంతెత్తిందని ప్రచారం చేస్తున్నారు. అయితే ఇక్కడ జస్టిస్ సూర్యకాంత ఏ సమయంలో ఎవరిని ఉద్దేశించి, ఎందుకు బొద్దింకులు, పరాన్న జీవులు అన్నాడో తెలుసుకోకుండా ఇష్టం వచ్చినట్లుగా బొద్దింకల పార్టీ అంటూ ప్రకటించడం, దానికి గొర్రెల్లాగా మద్దతు తెలపడం దారుణం. ఇది ఓ రకంగా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుంది. కొందరు ఫేక్ సర్టిఫికెట్లతో లాయర్లుగా, ఆర్టిఐ కార్యకర్తల్లాగా సమాజం మీద పడి పోతున్నారన్న సందర్భంగా జస్టిస్ట్ సూర్యకాంత బొద్దింకలు పదాన్ని వాడారు. నిజంగానే జెన్‌జీ పోరాటం చేయాల్సిన సామాజిక రుగ్మతలు ఉన్నాయి. పాలకుల దుష్ట పన్నాగాలను దునుమాడాలి. మన విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నందుకు గొంతెత్తాలి. మన వైద్యారోగ్య రంగాన్ని ప్రైవేటుకు తాకట్టు పెట్టినందుకు నిలదీయాలి. స్వాతంత్రోద్యమ కాలంలోనూ, ఆ తరవాత కూడా యువత దేశంలో కీలక భూమిక పోషించింది. అసోంలో విదేశీ చొరబాట్లకు వ్యతిరేకంగా అస్సాగణపరిషత్ చేసిన పోరాటం అనన్యసామాన్యం. ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. తెలంగాణ తొలిదశ, మలిదశలోనూ యువతే కీలక భూమిక పోషించింది. అయితే ఇవన్నీ పక్కన పెట్టి కేవలం కాంగ్రెస్, ఆప్ గేమ్ ప్లాన్‌లో యువత పడిపోవడం దౌర్భాగ్యం. నిజానికి చట్టసభల్లో అటు పార్లమెంటులోనూ,ఇటు అసెంబ్లీల్లోనూ కొన్ని కుటుంబాలే ఏళ్లుగా పట్టుకుని వేళ్లాడుతున్నాయి. ఆప్ చరిత్ర ఎవరికీ తెలియనిది కాదు. అన్నా హజారే అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని హైజాక్ చేసుకుని వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ అవినీతిలో కూరుకుపోయారు. ప్రజల్లో కల్పించిన ఆశలను వమ్ముచేశారు. అన్నా హజరానేనే మోసం చేసి మనముందు ఇప్పుడు నిలబడ్డాడు. ఇకపోతే గబ్బిలాల్లాగా చట్టసభల్లో తరతరాలుగా కొందరే పట్టుకుని వేలాడుతున్నారు. ఒకే కుటుంబం నుంచి కొందరే పార్లమెంట్ లేదా, అసెంబ్లీల్లో ఉంటున్నారు. పార్లమెంటులో సోనియా, రాహుల్, ప్రియాంక ఉన్నారు. ఒకే కుటుంబం నుంచి వీరు ముగ్గురూ ఎందుకు ఉండాలి. అమిత్ షా కొడుకు ఏం అర్హత ఉందని బిసిసి అధ్యక్షుడయ్యారు. ఇలాంటివి ప్రశ్నించాలి. చంద్రబాబు కుటుంబంలో చంద్రబాబు, లోకేశ్, బాలకృష్ణ, శ్రీభరత్, పురందేశ్వరిలు మాత్రమే ఎందుకు ఉండాలి. తెలంగాణలో వెంకటస్వామి ఇద్దరు కొడుకులు వివేక్, వినోద్‌లు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వివేక కొడుకు వంశీ ఎంపిగా ఉన్నారు. వీరంతా ఎస్సీ రిజర్వ్ కేటగిరీలో ఎంపికయ్యారు. మల్లు భట్టివిక్రమార్క బ్రదర్స్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఆయన భార్య పద్మవతిలు కూడా ఒకే ఇంటినుంచి ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వీరే నాయకులా..ఇక వేరే వారు లేరా. తెలంగాణ ఉద్యమంలో యువత బలిదానాలు చేస్తే...కెసిఆర్, ఆయన కొడుకు, కూతురు, అల్లుడు, ఇంకా కొందరు బంధువులు తెలంగాణను భ్రష్టు పట్టించి దోచుకున్నారు. ఇలాంటి ఉదాహరణలు కోకొల్లుగా ఉన్నాయి. జెన్‌జీ అని చెప్పకుంటున్న యువత వీటిని నిలదీయాలి. కొందరే ఎల్లకాలం ప్రజాప్రతినిధులుగా ఎందుకు ఉండాలో అడగాలి. ప్రస్తుత డిజిటల్ యుగంలో రాజకీయాలను విశ్లేషించే విధానం పూర్తిగా మారిపోయింది. గతంలో తీవ్రమైన చర్చలు, వీధిపోరాటాల ద్వారా సాగిన రాజకీయ నిరసన నేడు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్నది. మీమ్స్, పొలిటికల్ సెటైర్ల రూపంలో సాగుతున్నది. ఈ క్రమంలో జెన్-జీ యువత సృష్టించిన సరికొత్త వ్యంగ్యాస్త్రమే 'కాక్రోచ్ జనతా పార్టీ'. ఇది నిజమైన రాజకీయ పార్టీ కాకపోయినా ప్రస్తుత రాజకీయ వ్యవస్థలోని లోపాలను, నాయకుల అవకాశవాదాన్ని ఎండగట్టే విధంగా సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నది. అయితే ముందే చెప్పినట్లు దీని ఎజెండా కేవలం కాంగ్రెస్, ఆప్ ఎజెండగా నిలవడమే పెద్ద లోపభూయిష్టంగా ఉంది. అసలు సమస్యలు వదిలి రిటైర్డ్ జడ్జిలని ఎంపిలుగా తీసుకో, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను నిలదీస్తాం వంటివన్నీ కాంగ్రెస్ ఎజెండా.

సుమారు 145 కోట్ల ఈ దేశ జనాభాలో 65శాతానికి పైగా జనాభా 35ఏండ్ల లోపు ఉన్నవారే. అంటే ప్రపంచంలోనే అత్యధిక యువతను కలిగిన దేశమిది. ఈ దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సింది వీరే. వీరే ముందుండి నడపాల్సిన అసవరం ఉంది. అపారమైన శక్తి కలిగిన ఈ దేశ యువతను తప్పుదోవ పట్టించేలా అభిజీత్ దీప్కే సామాజిక మాధ్యమాల వేదికగా కాక్రోచ్ జనతా పార్టీ ఏర్పాటుకు ముందుకు రావడం, యువతను ఆకట్టుకోవడం చేశాడు. అంతవరకు మంచిదే అయినా, ఆయన గతమంతా ఆప్‌లో పనిచేసిన అనుభవాన్ని మరువ రాదు. అధికార బీజేపీ, ప్రతిపక్ష కాంగ్రెస్‌లకంటే కూడా 1.6 కోట్ల ఫాలోవర్స్‌తో దేశంలోనే అతిపెద్ద ఫాలోయింగ్ ఉన్నట్లుగా తేలింది. దేశంలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా, ఏ సిద్దాంతం గెలిచినా.. కొందరు నాయకులు మాత్రం తమ పదవులను, ఉనికిని కాపాడుకోవటానికి రాత్రికి రాత్రే అధికార పార్టీలోకి మారిపోతుంటారు. సిద్ధాంతాలు, విలువలతో సంబంధం లేకుండా ఎల్లప్పుడూ అధికారంలో కొనసాగే అవకాశవాద, ఫిరాయింపు నాయకులను ఈ బొద్దింకల పార్టీ నిలదీయగలిగితే మంచిదే. మన దేశ యువతరం ఆలోచనలు ఎంత ఉన్నతంగా ఆలోచనాత్మకంగా ఉన్నాయనేదానికి వారి కార్యాచరణ ముఖ్యం. సమాజంలో పెరుగు తున్న అవినీతిని, రాజకీయ అస్థిరతను సంస్కరించేందుకు యువత నడుం బిగించాలి. ప్రజాస్వామ్యంలో పాలకులను ప్రశ్నించటానికి, విమర్శించటానికి ఆరోగ్యకర మైన వేదిక అవసరం ఉంది. దేశంలో నిరుద్యోగాన్ని పెంచిపోషిస్తున్న పాలకులను ఎంతమాత్రం క్షమించ రాదు. వారు ఏ పార్టీ వారైనా నిలదీయల్సిందే. ప్రజల ముందు దోషులగా నిలబెట్టాల్సిందే. నీట్ పరీక్షా పత్రం లీకేజీపై కూడా నిలదీయాల్సిందే. నేర చరిత్రలేని నాయకులు చట్టసభల్లో ఉండాలి.

(మొదటి పేజీ తరువాయి)

## ఏపీని జెట్ స్పీడ్ తో

వెల్లడించారు.ఎంఎస్‌ఎంఈ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని చంద్రబాబు తెలిపారు. వ్యవసాయం తర్వాత అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న ఈ రంగాన్ని ప్రోత్సహించేందుకు ఎంఎస్‌ఎంఈ పాలసీతో పాటు ప్రైవేట్ పారిశ్రామిక పార్కుల పాలసీలను తీసుకొచ్చామన్నారు. ప్రతి



నియోజకవర్గంలో ఒక ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇప్పటికే 100 పార్కులకు శంకుస్థాపన చేశామని చెప్పారు. 'వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్' లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తామని ప్రకటించారు. రాష్ట్రం నుంచి 100 యునికార్న్ సంస్థలను ఏర్పాటు చేయడమే లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

**డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కళావేదికను ప్రారంభించిన సీఎం** అంతకుముందు, విజయవాడలో 4.4 ఎకరాల విస్తీర్ణంలో 1.45 లక్షల చదరపు అడుగుల స్థలంలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ కళావేదికను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఇలాంటి మరో ఐదు కన్వెన్షన్ సెంటర్లను నిర్మిస్తామని ఈ వేదికగా సీఎం హామీ ఇచ్చారు.

## మెగా డీఎస్సీ కాదు..



ర్యాంకు ఎలా వచ్చిందో సమాధానం చెప్పాలని జగన్ డిమాండ్ చేశారు. ఆ తర్వాత ఆ వివరాలను డేటాబేస్ నుంచి ఎందుకు డిలీట్ చేశారో, మెరిట్ లిస్టులను ఎందుకు దాచారో, టాపర్ వివరాలను ఎందుకు తొలగించారో స్పష్టం చేయాలన్నారు. కేవలం సెలెక్ట్ అయిన వారికి మాత్రమే నేరుగా మెసేజ్‌లు పంపి, కలెక్టర్ ఆఫీసుల్లో సెలక్షన్ లిస్టులు పెట్టకపోవడం వెనుక పెద్ద మతలబు ఉందన్నారు. డీఎస్సీలో 'స్పోర్ట్స్ కోటా' పోస్టులను ఒక్కొక్కటి రూ.15 లక్షలకు అధికార పార్టీ నాయకుడే ఇంటికి పిలిచి బేరసారాలు సాగించారని ఆరోపించారు. క్రీడా మైదానంలో అడుగుపెట్టని వారికి కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చి ఉద్యోగాలు అమ్ముకు న్నారని, ఇది రిక్రూట్‌మెంటా లేక వేలం పాటా అని ధ్వజమెత్తారు. టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారే డీఎస్సీ పరీక్షకూ కన్వీనర్‌గా ఉన్నప్పటికీ... ఉన్నపళంగా ఆయన్ను తొలగి ంచి జాయింట్ డైరెక్టర్‌ను కన్వీనర్‌గా ఎందుకు మార్చాల్సి వచ్చిందని ప్రశ్నించారు. ఈ మెగా అవినీతిపై చంద్రబాబుకు ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే లోకేష్‌ను పదవి నుంచి తప్పిం చి, సీబీఐ దర్యాప్తు కోరి ప్రతిభ గల అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి ప్రభుత్వం



ప్రశ్నించారు. సామాన్యుల పొదుపును తగలబెట్టడానికి మోదీ ప్రభుత్వం పెట్రోల్ చల్లుతోందని విమర్శించారు. రెండు వారాల్లో పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగుసార్లు పెరిగాయని మండిపడ్డారు. 2014లో లీటర్ పెట్రోల్ రూ.71.41గా ఉంటే ఇప్పుడు రూ.102.12కు చేరుకుందని గుర్తు చేశారు. రోజువారీ ఇంధన దోపిడీ ఇంకా ముగిసిపోలేదని హెచ్చరించారు. గత పన్నెండేళ్లలో మోదీ ప్రభుత్వం ఇంధనంపై రూ.43 లక్షల కోట్లు దోచుకుందని విమర్శిం చారు. పెట్రోల్, డీజిల్ ధరలు నాలుగోసారి పెరగడంతో ఈరోజు హెచ్‌పీసీఎల్, బీపీసి ఎల్, ఐవోసీ షేర్లు పెరిగినట్లు చెప్పారు. ప్రజల అవసరాల కంటే లాభానికే ప్రాధాన్యం ఇవ్వడం బీజేపీ నైజమని విమర్శించారు. ఇంధన ధరల పేరుతో రైతుల నుంచి ఎంఎస్‌ఎంఈల వరకు, సమాజంలోని ప్రతి వర్గం బీజేపీ దోపిడీ భారాన్ని మోస్తోందని అన్నారు.

## సహనానికి కాలం చెల్లింది

ఉంది. కానీ విశ్లేషణ వేరు, వదంతులు వేరు. విశ్లేషకులు వాస్తవాల ఆధారంగా మాట్లాడాలి తప్ప, ఎవరో చెప్పారని విని మాట్లాడకూడదు. సర్దార్ పటేల్ తర్వాత అంతటి దృఢమైన హోంమంత్రి అమిత్ షా. కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు వంటి సాహసోపేత నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఆయన. అలాంటి వ్యక్తి గురించి తేలికగా మాట్లాడటం సరికాదు. ఒకవేళ నేరం జరిగితే చట్టం తనపని తాను చేసుకుపోతుంది. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయి. వాళ్లను జైల్లో పెట్టండి, వీళ్లను బయటకు తీయండి అని చెప్పడానికి నేనెవడిని? అలాంటి మాటలు మాట్లాడటం వ్యవస్థను అవమానించడమే. అయినా అదేం లాజిక్కో నాకు అర్థం కావడం లేదు. జగన్ ను జైల్లో పెడితే నేను సీఎం అవుతానా?" అని పవన్ మండిపడ్డారు.లోపలున్న వాడే తలుపు తీయాలి!పార్టీలో నెలకొన్న అనైక్యత, అంతర్గత విభేదాలపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆవేదన, అసహనం వ్యక్తం చేశారు. బయటి శత్రువు దాడి చేయాలంటే లోపలున్న వాడే తలుపు తీయాలని, జనసేనలో కూడా అదే జరుగుతోందని వాపోయారు. "తమిళనాడులో ఒక హీరోని అభిమానిస్తే, అతని కోసం అభిమానులంతా ఏకతాటిపై నిలబడి సీఎంను చేశారు. కానీ ఇక్కడ నా అభిమానులు కూడా పాలిటిక్స్ అనగానే కులాలుగా, పార్టీలుగా విడిపోతున్నారు. పార్టీలోని కొందరు నాయకులే టీవీ ఛానెళ్లకు లీకులు ఇస్తున్నారు. ఒక అడుగు ముందుకు వేద్దామంటే మనవాళ్లే రెండు అడుగులు వెనక్కి లాగుతున్నారు. ఈ పరిస్థితి మారాలి" అని ఆయన అన్నారు.సహనానికి కాలం చెల్లింది..

**ఇక నేనేంటో చూపిస్తా!** గడిచిన 12 ఏళ్లుగా ఎన్నో అవమానాలు, విమర్శలు భరించానని, పార్టీ శ్రేణుల కోసం ఎంతో సహనంగా ఉన్నానని, కానీ ఇకపై ఆ సహనం ఉండదని పవన్ తేల్చిచెప్పారు. "నా మౌనాన్ని బలహీనతగా తీసుకోవద్దు. భరించాను, సహించాను, అవసరమైతే తాట తీస్తానని గతంలోనే చెప్పాను. అది సినిమా డైలాగ్ కాదు, నాలోని సగటు మనిషి ఆవేదన. ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే, దాడి చేస్తే నవ్వుతూ భరించడానికి నేను సిద్ధంగా లేను. ప్రతి చర్యకు ప్రతిచర్య ఉంటుంది. ఇకపై పరిణామాలు తీవ్రంగా ఉంటాయి" అని గట్టిగా హెచ్చరించారు.

**పార్టీ ప్రక్షాళనకు పక్కా ప్రణాళిక.. ఆగస్టు 14 డెడ్‌లైన్** పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు పవన్ ప్రకటించారు. "రాబోయే రోజుల్లో 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు ప్రత్యేక కమిటీలను పంపుతున్నాను. వీరు నాయకులను ఎంపిక చేయరు, క్షేత్రస్థాయిలో పనిచేసిన నిజమైన కార్యకర్తలు, సాధక్స్‌ను గుర్తిస్తారు. ప్రతి నియోజకవర్గంలో పనిచేసే వారి జాబితాను సిద్ధం చేస్తారు. నా లక్ష్యం ఒక్కటే.. ఆగస్టు 14 స్వాతంత్ర్య దినోత్సవం నాటికి రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మన పార్టీ కార్యవర్గం జెండా ఎగురవేయాలి. అంత పటిష్ఠంగా పార్టీని నిర్మించబోతున్నాను. వ్యూహం నేను రచిస్తాను, మీరు ఆచరించండి. ఇకపై నన్ను ప్రశ్నించవద్దు. సేనానిగా నేను చెప్పింది వినండి" అని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

**శత్రువు బలంగా ఉన్నప్పుడే కొడతా.. అది నా నైజం**

తన రాజకీయ నైతికతను వివరిస్తూ, శత్రువు బలహీనంగా ఉన్నప్పుడు దాడి చేయడం తన నైజం కాదని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. "ఒకరు జైల్లో ఉన్నప్పుడు మనం బలపడదామని నేను అనుకోను. అదే నిజమైతే చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు నేను ముఖ్యమంత్రి అయిపోవచ్చని అనుకోవాలి కదా! నా విలువలు అలాంటివి కావు. శత్రువు బలంగా ఉన్నప్పుడే నేను పోరాడతాను, బలంగానే కొడతాను. అంతేగానీ, బలహీనంగా ఉన్నప్పుడు దెబ్బతీయను. అందరూ ఆరోగ్యంగా, బలంగా ఉండండి, అప్పుడు తలపడదాం. నీ సామర్థ్యం ఎంత వరకు ఉందో అంత యుద్ధం చేస్తాను... అది ఆ నైజం" అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, జనసేన బలాన్ని బలంగా ప్రదర్శించాలని పిలుపునిచ్చారు.

## కేంద్రం సహకరించకున్నా ధాన్యం

తమ ప్రభుత్వానికి నష్టం వచ్చినా మొక్కజొన్న కొనుగోలు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## బీఆర్‌ఎస్‌కు వీఆర్‌ఎస్ ఇచ్చేందుకు ప్రజలు



ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు. రాజకీయ సన్యాసం తీసుకుంటామంటున్న డ్రామారావు.. అసెంబ్లీ ఎన్నికల్లో మిమ్మల్ని ఓడగొట్టి, లోక్‌సభ ఎన్నికల్లో మీకు సున్నా సీట్లు ఇచ్చారని కేటీఆర్‌కు పొంగులేటి గుర్తు చేశారు. ఇక కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ సిట్టింగ్ స్థానాల్లో కూడా మిమ్మల్ని ఓడగొట్టిన ప్రజలు.. వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు వీఆర్‌ఎస్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. మీరు ప్రత్యేకంగా రాజకీయ సన్యాసం తీసుకోనక్కర్లేదంటూ కేటీఆర్‌కు పొంగులేటి సూచించారు.రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగదన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు లేని గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఓట్లు అడగకూడదని కేటీఆర్‌కు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సవాల్ విసిరారు. ఈ సవాల్‌కు సిద్ధమేనా అంటూ కేటీఆర్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు

## భూ వివాదంలో యన్ హెచ్ ఏ ఐ కు సుప్రీంకోర్టులో




సుప్రీంకోర్టు ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో హైకోర్టు ఆదేశాలు యథాతథంగా సుప్రీంకోర్టు ఉంచినట్లు అయింది.దాంతో రైతులకు భారీ ఉపశమనం కలిగినట్లు అయింది. అలాగే అధికారులు పెంచిన నష్టపరిహార మొత్తాన్ని విత్‌డ్రా చేసుకోవచ్చని రైతులకు వెల్లడించింది. నగదు విత్‌డ్రా చేసుకుంటే తర్వాత రికవరీ కష్టమన్న ఎన్‌హెచ్‌ఏఐ వాదనను ఈ కేసు విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం తోసిపుచ్చింది. కేవలం ఆర్థిక భారాన్ని సాకుగా చూపి భూ బాధితులకు అందాల్సిన న్యాయమైన పరిహారాన్ని ఆపలేరని స్పష్టం చేసింది. కోర్టు విధించిన షరతులకు లోబడి పెరిగిన పరిహారం మొత్తాన్ని తెలంగాణ భూయజమానులు విత్‌డ్రా చేసుకోనున్నారు

## నాలుగోసారి పెరిగిన పెట్రో ధరలు

### - పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంపు

**న్యూఢిల్లీ,మే25:** దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు మళ్లీ పెరగడంతో ప్రజలపై ఆర్థిక భారం మరింత పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజా ధరల సవరణలో భాగంగా లీటర్ పెట్రోల్‌పై రూ.2.61, డీజిల్‌పై రూ.2.71 పెంచినట్లు వెల్లడించాయి. ఈ సవరించిన ధరలు సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయి. ముఖ్యంగా గత పది రోజుల వ్యవధిలో ఇది నాలుగోసారి ఇంధన ధరలు పెరగడం గమనించదగ్గ



విషయం. వరుస ధరల పెరుగుదలతో ఇప్పటికే ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ఈ తాజా పెంపు మరింత భారంగా మారింది. గత పది రోజుల్లోనే పెట్రోల్, డీజిల్ ధరలు కలిపి లీటరుకు సుమారు రూ.8 వరకు పెరిగినట్లు అంచనా. తాజా పెంపుతో ఢిల్లీలో పెట్రోల్ ధర లీటరుకు రూ.102.12, డీజిల్ రూ.95.20కు చేరింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.115.58, డీజిల్ రూ.103.74గా నమోదవగా, విజయవాడలో పెట్రోల్ ధర రూ.117.19, డీజిల్ రూ.104.88కు పెరిగింది. ఇంధన ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరల పెరుగుదలని నిపుణులు పేర్కొంటున్నారు. పశ్చిమాసియా ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు, చమురు సరఫరాపై నెలకొన్న అనిశ్చితి కారణంగా గ్లోబల్ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు ఎగబాకుతున్నాయి. ఈ ప్రభావాన్ని చమురు మార్కెటింగ్ సంస్థలు నేరుగా వినియోగదారులపై మోపుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాకుండా రవాణా ఖర్చులు, నిత్యావసర సరుకుల ధరలపై కూడా పడే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతర్జాతీయ పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారితే భవిష్యత్తులో కూడా ఇంధన ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

## పాక్ మధ్యవర్తిత్వంపై భారత్‌కు అభ్యంతరం లేదు

### అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో

**న్యూఢిల్లీ,మే25:** అమెరికా-ఇరాన్ శాంతి చర్చల్లో పాకిస్థాన్ మధ్యవర్తిత్వం వహించడంపై భారత్‌కు ఎలాంటి అభ్యంతరమూ లేదని అగ్రరాజ్య విదేశాంగ మంత్రి మార్కో రుబియో పేర్కొన్నారు. నాలుగు రోజుల పర్యటన నిమిత్తం భారతదేశంలో ఉన్న రుబియో మంగళవారం జరగబోయే క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరుకాబోతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మీడియాతో మాట్లాడిన రుబియో.. భారత్, పాక్ సంబంధాల గురించి స్పందించారు. 'భారత్‌కు పాకిస్థాన్ విషయంలో ఉన్న



ప్రధాన ఆందోళనలు ఉగ్రవాద సంస్థల గురించే. వాటికి ఇరాన్ చర్చల్లో పాకిస్థాన్ పాత్రతో సంబంధం లేదు. పాక్ భూభాగం నుంచి పనిచేస్తూ భారతదేశాన్ని లక్ష్యంగా చేసుకుంటున్న సాయుధ ఉగ్రవాద బృందాల గురించే ఇండియన్లు ఎక్కువగా మాట్లాడతారు. వారు దాని గురించే ఎప్పుడూ ఆందోళన చెందుతూ ఉంటారు. కానీ ఇరాన్ విషయంలో మధ్యవర్తిత్వం గురించి ప్రస్తావన రాలేదు. దాని గురించి వారు ఫిర్యాదు చేస్తారని నేను అనుకోను' అని రుబియో పేర్కొన్నారు. ఻ారతదేశం అమెరికాకు అత్యంత ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామి అని, ప్రముఖ వాణిజ్య భాగస్వామి అని రుబియో అభివర్ణించారు. 'ఈ బంధం బలంగా కొనసాగుతుందని నేను భావిస్తున్నాను. ప్రస్తుత అమెరికా పరిపాలన ముగిసేనాటికి రెండు దేశాల మధ్య బంధం మునుపెన్నడూ లేనంత బలంగా ఉంటుందని నేను నమ్ముతున్నాను' అని రుబియో అన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com

మంగళవారం,
మే 26, 2026



# వాహనాలను తనిఖీ చేసిన సీఐ




**పాలకుర్తి మే 25:**
పాలకుర్తి మండల కేంద్రంలో వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు పాలకుర్తి రాజీవ్ చౌరస్తా వద్ద సీఐ జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి పోలీస్ సిబ్బంది కలిసి నాకాబంది నిర్వహించారు.ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు చేపట్టి, అనుమానాస్పద వ్యక్తులను పరిశీలించడం జరిగింది. ప్రజల భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా నిర్వహించిన ఈ నాకాబందిలో పాలకుర్తి సీఐ జానకిరామ్ రెడ్డి , ఎస్సై పవన్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసు అధికారులు సూచించారు.

# పరామర్శించిన మహిళ కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత



**పాలకుర్తి భవిష్యత్ ప్రజాపాలన మే 25:**
పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన కామారపు విజయ్ వడదెబ్బతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు చిట్యాల శ్వేత విజయ్ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు వారి వెంట కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు...

# రాష్ట్రంలో విభిన్న వాతావరణం - ఓ వైపు భానుడి భగభగలు - మరో వైపు ఆకస్మిక వానలు



**కర్నూలు:** ఎల్ నినో ప్రభావంతో వాతావరణ ంలో తీవ్రమైన మార్పులు చోటుచేసు కుంటున్నాయి. రాష్ట్రమంతటా భానుడి ప్రతాపానికి ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతుం డగా, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద చెట్లు నేలకూలాయి. ఈ కుండపోత వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.వర్షాలకు అంతా అల్లకల్లోలం: అల్లూరి జిల్లాలో భారీ వర్షాపాతం నమోదైంది. పాడేరు, హుకుంపేట, డుంబ్రిగూడ మండలాల్లో వీచిన తీవ్రమైన ఈదురుగాలులతో ఒక్కసారిగా బీభత్సం సృష్టించింది. వర్షం తీవ్రత కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ నీటితో నిండిపోయాయి. మార్కాపురం జిల్లాలోని యర్రగొండపాలెంలో, బలమైన ఈదురుగాలులతో పాటు వడగళ్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి తీవ్రమైన ఉక్కపోతతో సతమతమవుతున్న స్థానికులకు, ఈ వర్షంతో కొంత ఉపశమనం లభించింది. త్రిపురాంతకం మండలంలోని మేడపి వద్ద ఉన్న టోల్ ప్లాజా పైకప్పు కూలిపోయింది. అదృష్టవశాత్తు, ప్రమాదం జరిగిన సమయంలో అక్కడం ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రస్తుతం వాహనాల రాకపోకలను టోల్ ప్లాజా పక్కనే ఉన్న సర్వీసు రోడ్డు ద్వారా మళ్లిస్తున్నారు.కర్నూలు జిల్లాలోనూ ఇదే పరిస్థితి: కర్నూలులో వీచిన ఈదురు గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలాయి. కర్నూలు కలెక్టర్ కార్యాలయ ఆవరణలోనే పలు భారీ వృక్షాలు కూలిపోయాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కూలిన చెట్లు కార్లు, ద్విచక్ర వాహనాలపై పడ్డాయి. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రం, చల్లదనాన్నిచ్చే పందిరి కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయి. విద్యుత్? కోతలపై స్పందించిన మంత్రి : భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన పరిస్థితిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే స్పందించారు. ఆయన క్షేత్రస్థాయి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాలుల తీవ్రతను తట్టుకోలేక చెట్లు,సరఫరాకు అంతరాయం ఏర్పడిన పరిస్థితిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే డిస్‌ప్లే హోర్డింగ్‌లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు మంత్రికి వివరించారు. వివిధ ప్రదేశాలలో లైన్లను క్లియర్ చేస్తూ, పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నట్లు వారు ఆయనకు తెలియజేశారు.

# ORRపై 200 కి.మీ వేగంతో కారు నడుపుతూ రీల్స్.. ‘ఇన్‌స్టాగ్రామ్’ వీరుడిని అరెస్ట్ చేసిన నార్సింగి పోలీసులు

**రంగారెడ్డి జిల్లా,** : ఔటర్ రింగ్ రోడ్ (ORR) పై అమాయక ప్రజల ప్రాణాలను పణంగా పెడుతూ, అత్యంత ప్రమాదకర వేగంతో వాహనం నడిపి ఆ వీడియోను సోషల్ మీడియాలో అప్లోడ్ చేసిన ఒక ప్రైవేట్ ఉద్యోగిని నార్సింగి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం..ఈ నెల 19వ తేదీన రోడ్ పట్రోలింగ్ ఆఫీసర్ శ్రీ కారింగుల సాయిరాం గారు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో ఒక ఫిర్యాదు చేశారు. మే 10వ తేదీ ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో, ఒక వ్యక్తి తన వోక్స్‌వ్యాగన్ విర్టస్ కారును (తాత్కాలిక నెంబర్ “ు+ు=2026”) నార్సింగి టోల్ ప్లాజా నుండి ు+ూూ టోల్ ప్లాజా వైపు ORR పై గంటకు 200 కిలోమీటర్లకు పైగా అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా నడిపాడు. ఇతర వాహనదారులు, టోల్ ప్లాజా సిబ్బంది ప్రాణాలకు ముప్పు వాటిల్లేలా ప్రవర్తించడమే కాకుండా.. ఆ దృశ్యాలను మొబైల్ ఫోన్‌లో వీడియో తీసి “ఖంష్ట్రఖుత్ష్ట్ర =వసుఎ” అనే పేరుతో ఇన్‌స్టాగ్రామ్‌లో అప్లోడ్ చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించాడు.రంగంలోకి దిగిన పోలీసులు నిందితుడి గుర్తింపురోడ్ పట్రోలింగ్ ఆఫీసర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా నార్సింగి పోలీస్ స్టేషన్‌లో క్రైం నెంబర్ 396/2026,



ఖ/ం 125, 281 దీఛీూ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సాంకేతిక ఆధారాల సహాయంతో నిందితుడిని రంగారెడ్డి జిల్లా, పుప్పాలగూడలోని ఆల్కాపూర్ టౌన్‌షిప్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి కొత్తపల్లి యశ్వంత్ రెడ్డి (32), తండ్రి: విశ్వనాథ్ రెడ్డి గా గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.
నిందితుడి వాంగ్మూలం:తాను ఏప్రిల్-2026లో కొత్తగా వోక్స్‌వ్యాగన్ విర్టస్ కారును కొనుగోలు చేశానని, మే 10న వాహనం కండిషన్‌ను పరీక్షించడానికి ORR ఎంట్రీ నెం. 18(ూ) ద్వారా లోపలికి ప్రవేశించి, సుమారు 200 ఖవీూం వేగంతో నడిపినట్లు నిందితుడు అంగీకరించాడు. నేరానికి ఉపయోగించిన కారును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.
సైబరాబాద్ పోలీసుల హెచ్చరికర్యాష్ డ్రైవింగ్ చేయడం, ప్రమాదకరమైన స్టంట్లు చేస్తూ వాటిని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో అప్లోడ్ చేయడం వంటి చర్యలపై చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని నార్సింగి పోలీసులు హెచ్చరించారు. ఇటువంటి నిర్లక్ష్యపు పనులు అమాయక రోడ్డు వినియోగదారుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టడమే కాకుండా, ఘోర రోడ్డు ప్రమాదాలకు దారితీస్తాయని స్పష్టం చేశారు.

# ఆధ్యాత్మికం ఉట్టిపడేలా పరిసర ప్రాంతాలు ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించిన మఠాధిపతి శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి

**తక్షణ చర్యలు తీసుకోవాలని మేనేజర్ ఈశ్వర చారినీ ఆదేశించారు**

**బ్రహ్మంగారిమఠం (న్యూస్9 ) మే 25** సోమవారం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం మఠాధిపతులు పూజ్యశ్రీ శ్రీశ్రీశ్రీ వీరధర్మజ వేంకటాద్రి స్వాములవారు టీటీడీ లో ఉన్నటువంటి రూములను మరియు పరిసర ప్రాంతాలను మరియు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి పార్క్ మరియు పార్కులో ఉన్నటువంటి భవనాన్ని కూడా సందర్శించి ఈ పరిసర ప్రాంతాలన్నీ కూడా ఎప్పుడు పరిశుభ్రంగా ఉండేలా భక్తుల సౌకర్యార్థం భక్తులు సేద తీర్చుకునేయటానికి పార్కును ఆహ్లాదకరమైన మరియు ఆధ్యాత్మికం వాతావరణాన్ని పార్కులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి గారికి ఫోను ద్వారా మఠాధిపతులు ఆదేశించారు . అలాగే మాడవీధులను



కూడా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అలాగే



ఈ మాడవీధులు పరిశుభ్రంగా ఉండేలా షాప్ యజమానులు కూడా సహకరించాలని తెలియజేశారు. మఠాధిపతి వెంట వారి తమ్ముడు దత్తాత్రేయ స్వామి మరియు సిబ్బంది ఉన్నారు

# జనగణన లెక్కింపు వేగవంతం చేయాలి



**(న్యూస్9),శ్రీకాకుళం,మే 25:** శ్రీకాకుళం జిల్లాలో జనగణన గృహ జాబితా లెక్కింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలతో




ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు జనగణన ఎంతో కీలకమైందని, ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ప్రజలతో స్నేహపూరిత వాతావరణంలో మెలుగుతూ సమాచారాన్ని సేకరించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్తున్న సిబ్బందికి ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించి, సరైన వివరాలు అందించాలని కోరారు. డేటా నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావుండకూడదని, అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావు, ఆర్డీఓ కృష్ణమూర్తి, సి-సెక్షన్ సూపరింటెండెంట్ రాజేశ్వరరావు, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా కు విశేష స్పందన





**బ్రహ్మంగారిమఠం ( న్యూస్9) మే 25**
బ్రహ్మంగారిమఠంలోని స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాల నందు సోమవారం నాడు నిర్వహించిన మెగా జాబ్ మేళాకు నిరుద్యోగుల నుండి విశేష స్పందన లభించినట్లు ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ స్కిల్ డెవలప్మెంట్ ప్లేస్మెంట్ ఆఫీసర్ పెంచలయ్య తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలోని కొప్పర్తి ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఛానల్ పే కంపెనీ వారు ద్వారా కళాశాలలో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని ఈ జాబ్ మేళాకు మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు 109 మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనగా వారిలో 86 మంది అర్హత సాధించారని వారికి త్వరలోనే నియామక పత్రాలను అందజేసి ఉద్యోగాన్ని కల్పిస్తామని ఉద్యోగం పొందిన వారికి ఆకర్షణీయమైన జీతంతో పాటు ఉచిత భోజన, రవాణా, వసతి సౌకర్యం కల్పిస్తామని వారు తెలిపారు అంతేకాకుండా కళాశాల ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో ఇకమీదట ప్రతినెల ఈ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులను దృష్టిలో ఉంచుకొని జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని ఇందులో సాఫ్ట్వేర్ కు సంబంధించిన జాబ్ అలాగే హార్డ్వేర్ మరియు మరియు టెక్స్టైల్ వంటి కంపెనీల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ సంస్థ ద్వారా కృషి చేస్తామని ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు బాలసుబ్బయ్య కంపెనీ సిబ్బంది చంద్ర నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు

# తమిళనాడులో ఆట మొదలుపెట్టిన విజయ్.. ముగ్గురు అన్నాడీఎంకే ఎమ్మెల్యేల రాజీనామా..



**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీ కొద్ది దూరంలో నిలిచినప్పటికీ మిత్ర పక్షాల సాయంతో అధికారంలోకి వచ్చిన విజయ్ తన ఆట మొదలుపెట్టారు. బలపరీక్షలో తనకు అను కూలంగా ఓటేసిన 25 మంది అన్నాడీఎంకే రెబల్ ఎమ్మెల్యేల వర్గంలోని ముగ్గురు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయి ంచారు. ఈ ముగ్గురు స్పీకర్‌కు రాజీనామా లేఖలు సమర్పించడం.. ఆయన వాటికి ఆమో దం తెలపడం చకచకా జరిగిపోయాయి. త్వరలో రానున్న ఉపఎన్నికల్లో ఈ ముగ్గురూ టీవీకే టికెట్ల మీద పోటీ చేసే అవకాశం ఉంది. కొత్త ప్రభుత్వం కొలువు దీరిన కొద్ది రోజులకే తమిళనాడులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రెండు వారాల క్రితమే ఎమ్మెల్యేలు ప్రమాణం చేయగా.. వారిలో ముగ్గురు నేడు (సోమవారం) రాజీనామా చేశారు. పెరుందురై ఎమ్మెల్యే ఎస్.జయ ్కుమార్, మధురాంతకం (ఎస్సీ రిజర్వ్‌డ్) ఎమ్మెల్యే మరగతం కుమారవేల్, ధరపురం (ఎస్సీ రిజర్వ్‌డ్) ఎమ్మెల్యే పి.సత్యభామ తమ పదవులకు రాజీనామా చేశారు. అన్నాడీఎంకేకు చెందిన ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు సోమవారం తమిళనాడు స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌కు తమ రాజీనామా లేఖలను సమర్పించగా.. స్పీకర్ వెంటనే ఆమోదం తెలిపారు. మే 13న అసెంబ్లీలో విజయ్ బలం నిరూపించుకున్న సమయంలో షణ్ముగం సారథ్యంలోని అన్నా ్ఎంకే రెబల్ వర్గానికి చెందిన 25 మంది ఎమ్మెల్యేలు టీవీకే ప్రభుత్వానికి అనుకూలంగా ఓటేసిన సంగతి తెలిసిందే. వారిలో ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. టీవీకే చీఫ్ కోఆర్డినేటర్, మంత్రి కేఏ సెంగొట్టాయన్ ఇచ్చిన మాట ప్రకారం ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు రాజీనామా చేసినట్లు తెలుస్తోంది. మీరు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తే రానున్న ఉపఎన్నికల్లో మళ్లీ మిమ్మల్నే బరిలోకి దింపుతామని టీవీకే నుంచి వారికి హామీ వచ్చిందని సమాచారం. ధరపురం, పెరుందురై నియోజకవర్గాలు.. అన్నాడీఎంకేకు కంచుకోట లాంటి పశ్చిమ తమిళనాడులోని కొంగు ప్రాంతంలో ఉంటాయి. మధురాంతకం నియోజకవర్గం చెన్నై నగరానికి చేరువగా ఉంటుంది. తమ పదవులకు రాజీనామా చేసిన తర్వాత ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు టీవీకే కీలక నేత, మంత్రి ఆధవ్ అర్జునను ఆయన చాంబర్లో కలిశారు.

అయితే అన్నాడీఎంకే రెబల్ వర్గానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలు పార్టీ జనరల్ సెక్రటరీ ఎడప్పడి పళనిస్వామిని కలిశారు. తిరిగి పార్టీతో కలిసిపోతామని వీరు సంకేతాలు ఇచ్చారు. పి.హరిబాస్కర్, ఎస్.మోహన్, ఎస్ఎం సుగుమార్ అనే ముగ్గురు ఎమ్మెల్యేలు పళనిస్వామిని ఆయన నివాసంలో కలిశారు. మే 4న వెల్లడైన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయ్ సారథ్యంలోని టీవీకే 108 సీట్లు సాధించి రాష్ట్రంలో అతిపెద్ద పార్టీగా నిలిచింది. కాంగ్రెస్, వీసీకే, కమ్యూనిస్టులు తదితర చిన్న పార్టీల మద్దతుతో మే 10న విజయ్ తమిళనాడు సీఎంగా ప్రమాణం చేశారు. బలపరీక్ష సమయంలో అన్నాడీఎంకే రెబల్ వర్గం కూడా విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంతో ఆయన సునాయాసంగా బలపరీక్షలో నెగ్గారు. అయితే కీలక నిర్ణయాలు తీసుకోవడానికి విజయ్ మిత్ర పక్షాలపై అతిగా ఆధారపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే అన్నాడీఎంకే చేయించి..

# కర్ణాటకలో నాయకత్వ మార్పు? ఢిల్లీ నుంచి సిద్ధరామయ్యకు పిలుపు

**కర్ణాటక:** ఇటీవల నాలుగు రాష్ట్రాలు, పుదుచ్చేరి ఎన్నికలు ముగియడంతో కర్ణాటక కాంగ్రెస్‌లోని నాయకత్వ పోరు, మరోసారి అంతర్గత చర్చల్లోకి వచ్చింది. గత ఏడాది నవంబరులో నాయకత్వ మార్పుపై ఊహాగానాలు రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితికి కారణమైన సంగతి తెలిసిందే. ఆ సమయంలో కాంగ్రెస్ అధిష్ఠానం బ్రేక్‌ఫాస్ట్ భేటీలతో సంక్షోభాన్ని తాత్కాలికంగా నివారించగలిగింది. కానీ, ప్రస్తుతం పరిస్థితి మొదటికి వచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం సిద్ధరామయ్యను హస్తినకు రావాలని సమాచారం ఇవ్వడంతో ఆయన అనుచరులను వెంటేసుకుని పయనమయ్యారు.

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తన క్యాబినెట్ సహచరులు, సన్నిహితులతో కలిసి ఢిల్లీకి బయలుదేరారు. దీంతో కర్ణాటకలో నాయకత్వం మార్పు తథ్యమనే వదంతులు వ్యాపించాయి. అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతోనే ఢిల్లీకి వెళ్తున్నామన్న సిద్ధూ.. ఈ భేటీలో చర్చించే అంశం ఏమిటో తనకు తెలియదని అన్నారు. "నన్ను ఢిల్లీకి పిలిపించారు. చర్చించే అంశం ఏమిటో నాకు తెలియదు. నాకు మంగళవారం ఉదయం 11 గంటలకు ఒక సమావేశం ఉంది.




ఊహాగానాలు ఎప్పుడూ ఉంటాయి" అని సిద్ధరామయ్య వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు డీకే శివకుమార్‌కు, సిద్ధరామయ్య మధ్య ఉన్న నాయకత్వ పోరును పరోక్షంగా సూచించాయి. ఢిల్లీ భేటీకి డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు ఆహ్వానం అందలేదు. "హైకమాండ్ పిలిస్తే ఢిల్లీకి వెళ్తాను. ముఖ్యమంత్రి మార్పుపై మాట్లాడటం నా పని కాదు" అని ఈ వదంతులపై డీకే శివకుమార్ స్పందించారు. కర్ణాటకకు అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తిగా ఈ ఏడాది జనవరిలో కాంగ్రెస్ దిగ్గజం డి. దేవరాజ్ ఉర్స్ పేరిట ఉన్న రికార్డును సిద్ధరామయ్య అధిగమించి చరిత్ర సృష్టించారు.

కర్ణాటకలో సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌ల మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న అధికార పోరు కొత్త మలుపు తీసుకునే అవకాశం ఉందని, మే నెలాఖరులో జరిగే సమావేశంలో 'అన్ని సమస్యలు' పరిష్కారమవుతాయని వర్గాలు గతంలో తెలిపాయి. గత గురువారం నాయకత్వ మార్పుపై ప్రశ్నించగా.. "శివకుమార్ 'మంచి రోజు వస్తుంది" అని నర్మగర్భంగా సమాధానమిచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లు పూర్తయిన సందర్భంగా గత నవంబరులో నాయకత్వ మార్పుపై సంక్షోభం తొలిసారిగా తలెత్తింది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిన తర్వాత సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ మధ్య తీవ్రమైన పోటీ నెలకుంది. దీంతో చెరో రెండున్నరేళ్లు సీఎంగా ఉండాలని, ముందు సిద్ధరామయ్యకు అవకాశం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం హామీ ఇచ్చినట్టు శివకుమార్ వర్గం గుర్తుచేసింది. ఆ తర్వాత కాంగ్రెస్, ఇరు వర్గాలతో వరుస సమావేశాలు, ఐక్యతను ప్రదర్శించేందుకు డీకే శివకుమార్, సిద్ధరామయ్యల మధ్య జరిగిన బ్రేక్‌ఫాస్ట్ భేటీల ద్వారా ఈ సంక్షోభాన్ని తాత్కాలికంగా వాయిదా వేయగలిగింది.

# 'యూనిఫాం సివిల్ కోడ్ వల్ల గిరిజనులకు ఎలాంటి నష్టం జరగదు': కుట్రలను నమ్మొద్దంటూ అమిత్ షా పిలుపు

**న్యూఢిల్లీ:** యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) అమలుపై గిరిజన ప్రాంతాల్లో రేగుతున్న అపోహలు, అనుమానాలకు కేంద్ర ప్రభుత్వం గట్టి సమాధానం ఇచ్చింది. ఢిల్లీ వేదికగా హోం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ గిరిజన హక్కులకు, ఆచారాలకు ఎలాంటి భంగం వాటిల్లబోదంటూ నొక్కి చెప్పారు. అంతేకా కుండా నక్సలిజం ముగింపు, కాంగ్రెస్ పార్టీ హయాంలో గిరిజన సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ వివరాలు, తాము పెంచిన బడ్జెట్ వివరాల గురించి కూడా వెల్లడించారు. ఆ పూర్తి వివరాలు మీకోసం. దేశవ్యాప్తంగా ప్రతిపాదిత యూనిఫాం సివిల్ కోడ్ (యూసీసీ) అమలుపై జరుగుతున్న చర్చల నేపథ్యంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా గిరిజన సమాజానికి అత్యంత కీలకమైన భరోసా ఇచ్చారు. యూసీసీ వల్ల గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలు దెబ్బతింటాయంటూ జరుగుతున్న ప్రచారాలన్నీ కుట్రపూరితమైనవని ఆయన కొట్టిపారేశారు. ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట మైదానంలో ఆదివారం జరిగిన 'జనజాతి సాంస్కృతిక సమాగమం' ముగింపు సదస్సుకు ఆయన



ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగానే నరేంద్ర మోదీ ప్రభుత్వం తరపున హోం మంత్రిగా తాను స్పష్టమైన హామీ ఇస్తున్నానని.. యూసీసీలోని ఏ ఒక్క నిబంధన కూడా గిరిజన సమాజం లేదా వనవాసి సొసైటీని ఇబ్బంది పెట్టబోదని అమిత్ షా స్పష్టం చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మినహాయింపులు..గిరిజన యోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా.. 'జనజాతి సురక్షా మంచ్' ఈ భారీ గిరిజన మహాసభను నిర్వహించింది. అయితే ముఖ్య అతిథిగా వచ్చిన కేంద్ర మంత్రి అమిత్ షా.. యూనిఫాం సివిల్ కోడ్ గురించి మాట్లాడారు. ముఖ్యంగా యూసీసీ అమలు వల్ల గిరిజనులు తమ ఆచారాలు, సాంప్రదాయాల ప్రకారం జీవించే హక్కును కోల్పోతారనే భయంతో ఉన్నారని.. కానీ ఆ భయం అవసరం లేదని తేల్చి చెప్పారు. గిరిజనుల్లో నెలకొన్న ఈ భయాందోళనలను తొలగిం చడానికి అమిత్ షా గత ఉదాహరణలను ప్రస్తావించారు. బీజేపీ ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాల్లో యూసీసీని అమలు చేసినప్పటికీ.. అక్కడ గిరిజన సమాజాల జీవన విధానానికి ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక నిబంధనల ద్వారా వారిని దీని పరిధి నుంచి పూర్తిగా వెలుపల ఉంచామని ఆయన గుర్తు చేశారు. "యూసీసీ వల్ల మీ సాంప్రదాయాలకు ఎలాంటి హానీ జరగదు. కొందరు కావాలనే గందరగోళం సృష్టిస్తున్నారు. ఈ నిజాన్ని అడవులు, కొండ ప్రాంతాల్లోని ప్రతి గిరిజన గ్రామానికి తీసుకెళ్లి వారిలో అవగాహన కల్పించాలి" అని సభకు హాజరైన ప్రతినిధులకు ఆయన పిలుపునిచ్చారు. అంతేకాకుండా గిరిజన ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకున్న నక్సలిజంపై మోదీ ప్రభుత్వం సాధించిన విజయాన్ని అమిత్ షా ఈ సందర్భంగా గర్వంగా ప్రకటించారు. గత ఐదు దశాబ్దాలుగా దేశాన్ని పీడిస్తున్న నక్సల్స్ సమస్యను తమ ప్రభుత్వం దాదాపు తుడిచి పెట్టేసిందని, నేడు భారతదేశం నక్సల్స్ రహిత దేశంగా మారుతోందని చెప్పారు. గతంలో జరిగిన హింసాకాండ కారణంగా దాదాపు 40,000 మంది గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని.. ఆ ఉగ్ర చట్రం నుంచి గిరిజన సమాజం ఇప్పుడు పూర్తిగా బయటపడిందని ఆయన పేర్కొన్నారు. ఇకపై గిరిజన ప్రాంతాలు, అడవులు, కొండ ప్రాంతాల్లో వేగవంతమైన వృద్ధి, సంక్షేమ పథకాల అమలుకు సమయం ఆసన్నమైందని అమిత్ షా ఆశాభావం వ్యక్తం చేశారు .బలవంతపు మతమార్పిడులపై హెచ్చరిక. .గిరిజన ప్రాంతాల్లో జరుగుతున్న మతమా ర్పిడుల అంశంపై హోం మంత్రి తీవ్రంగా స్పందించారు. ఎవరినీ ఆశజూపి, ప్రలోభాలకు గురిచేసి బలవంతంగా మతం మార్చే హక్కు ఎవరికీ లేదని ఆయన హెచ్చరించారు. భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ తమ సొంత విశ్వాసాలు, సాంప్ర దాయాల ప్రకారం గౌరవంగా జీవించే ఆయన గుర్తుచేశారు.

# నేరస్తుడని తెలిసి ప్రేమకు నిరాకరణ.. యువతి ఇంటిపై పెట్రోల్ బాంబులతో దాడి..!



**తమిళనాడు:** తమిళనాడు కోయంబత్తూరు దారుణ ఘటన చోటుచేసుకుంది. తాను ప్రేమించిన వ్యక్తి నేర స్తుడు అని తెలిసి ఓ యువతి అతడిని దూరం పెట్టింది. అయితే తన ప్రేమను నిరాకరి ంచిందనే కోపంతో ఆ వ్యక్తి యువతి ఇంటిపై పెట్రోల్ బాంబుల దాడికి పాల్పడ్డాడు. కోయం బత్తూరు సమీపంలోని తొండముత్తూరు ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. యువతి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఒక నిందితుడిని అరెస్ట్ చేశారు. మరో వ్యక్తి కోసం గాలిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. కార్తీ అనే యువకుడు ఓ యువతిని ప్రేమించాడు. ఆమె కూడా అతడిని ఇష్టపడింది. అయితే సద రు యువకుడికి నేరచరిత్ర ఉన్నదనే విషయం తెలుసుకున్న తర్వాత యువతి అతడిని దూరం పెట్టింది. ప్రేమించేందుకు నిరాకరించింది. దాంతో యువతిపై కోపం పెంచుకున్న కార్తీ తన స్నేహితుడితో కలిసి బైకుపై యువతి ఇంటివైపు వెళ్లాడు. వెంట తీసుకెళ్లిన రెండు పెట్రోల్ బాంబులను ఆ ఇంటిపై వేశాడు. దాంతో యువతి ఇంటి ప్రవేశ ద్వారం వద్ద ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఇది గమనించిన ఆమె కుటుంబసభ్యులు, చుట్టుపక్కల వారు వెంటనే స్పందించి నీళ్లు చల్లి మం టలను ఆర్పేశారు. దాంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గా యాలు కాలేదని యువతి కుటుంబసభ్యులు తెలిపారు. కాగా ఈ దాడికి సంబంధించిన దృ శ్యాలు అక్కడి సీసీటీవీ కెమెరాలో స్పష్టంగా రికార్డయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు కార్తీని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. పరారీలో ఉన్న అతడి స్నేహితుడి కోసం గాలిస్తున్నారు.

# ఏఐఏడీఎంకేకు షాక్.. టీవీకేలో చేరనున్న ముగ్గురు రెబల్ ఎమ్మెల్యేలు

**తమిళనాడు:** తమిళనాడులో ఎన్నికల తర్వాత కూడా రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. కలిసి పోటీ చేసిన కూటమి నుంచి పార్టీలు బయటకు వస్తున్నాయి. ఒక కూటమి పార్టీ మరో కూటమి పార్టీకి మద్దతు ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. కొందరు ఎమ్మెల్యేలు ఇతర పార్టీలకు మద్దతు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఏఐఏ డీఎంకే పార్టీ ఎమ్మెల్యేలు ముగ్గురు ఆ పార్టీకి రాజీనామా చేశారు. అధికార టీవీకే పార్టీలో చేరబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల ఫలితాల అనంతరం చాలా మంది ఏఐఏడీఎంకే పార్టీ ఎమ్మెల్యేలు టీవీకేకు మద్దతు ప్రకటించారు. అప్పట్లో తిరుగుబాటు చేసిన ఎమ్మెల్యేల్లో ముగ్గురు తమిళనాడు అసెంబ్లీ స్పీకర్ జేసీడీ ప్రభాకర్‌ను కలిశారు. అలాగే, మంత్రి ఆధవ్ అర్జునను కూడా కలిశారని తెలుస్తోంది. వీరంతా సీఎం విజయ్ ఆధ్వ ర్యంలోని టీవీకే పార్టీలో చేరాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇందుకోసమే వీరు ఏఐఏడీఎంకేకు రాజీనామా చేశారు. ముగ్గురు రెబల్ ఎమ్మెల్యేల్లో ఒకరైన కే



మరగతం కుమారవేల్.. టీవీకే అభ్యర్థిపై ఏడు వేల ఓట్ల మెజారిటీతో గెలిచారు. మరో ఎమ్మెల్యే ఎస్ జయకుమార్ డీఎంకే అభ్యర్థిపై గెలిచారు. మరో ఎమ్మెల్యే సత్యభామ డీఎంకే అభ్యర్థిపై విజయం సాధించారు. ఇటీవల జరిగిన అవిశ్వాస తీర్మానం సందర్భంగా ఈ ముగ్గురు ఎమ్మెల్యేలు సహా 25 మంది ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు టీవీకేకు అను కూలంగా ఓటు వేశారు. దీంతో వీరంతా టీవీకేలో చేరుతారని ప్రచారం జరిగింది. ఒకవేళ వీరంతా టీవీకేలో చేరితే ఆ పార్టీకి పూర్తి మెజ రిటీ లభిస్తుంది. ప్రభుత్వం ఎలాంటి ఇబ్బందీ లేకుండా కొనసాగుతుంది. ఏఐఏడీఎంకే రెబల్ నేతలకు ఎస్పీ నాయకత్వం వహిస్తున్నారు.

# నేడే పద్మ అవార్డుల ప్రధానోత్సవం.. 66 మంది ప్రముఖులకు పురస్కారాలు అందించనున్న రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ:** దేశం కోసం నిశ్శబ్దంగా సేవలందిస్తూ.. సమాజ మార్పునకు కారణమైన అనామక వీరులకు భారత అత్యున్నత పౌర పురస్కారాల వేదికపై ఘన గౌరవం దక్కింది. రాష్టపతి భవన్‌లో జరిగే ప్రతిష్టాత్మక వేడుకలో 66 మంది ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులను ప్రదానం చేయనున్నారు. అయితే ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ సహా ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఇతర కేంద్రమంత్రులు కూడా హాజరు కానున్నాయి. ఈ ప్రతిష్టాత్మక కార్యక్ర,మం పురస్కార గ్రహీతలకు సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం. దేశ అత్యున్నత పౌర పురస్కారాల ప్రదానోత్సవానికి రాజధాని ఢిల్లీ సిద్ధమైంది. రాష్టపతి భవన్‌లోని ప్రతిష్టాత్మక గణతంత్ర మండపం వేదికగా మే 25వ తేదీ సోమవారం జరగనున్న మొదటి పౌర పురస్కారాల ప్రదానోత్సవంలో భాగగా.. 66 మంది ప్రముఖులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పద్మ అవార్డులను



బహూకరించనున్నారు. ఈ ఘనమైన వేడుకకు ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

మొదటి విడతలో 66 పురస్కారాలు.. ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం 131 పద్మ పురస్కారాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో ఐదు పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ అవార్డులు ఉన్నాయి. అయితే ఈ రోజు జరగబోయే మొదటి విడత కార్యక్రమంలో భాగంగా రాష్ట్రపతి మొత్తం 66 అవార్డులను ప్రదానం చేయనున్నారు. వీటిలో రెండు పద్మ విభూషణ్, ఆరు పద్మ భూషణ్, 58 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. మిగిలిన విజేతలకు త్వరలోనే జరగబోయే రెండవ విడత పద్మ అవార్డుల కార్యక్రమంలో ఈ పురస్కారాలను అందజేస్తారని అధికారిక వర్గాలు వెల్లడిం చాయి. కళలు, సామాజిక సేవ, ప్రజా వ్యవ హారాలు, సైన్స్ అండ్ ఇంజినీరింగ్, వర్తక–వాణిజ్యం, వైద్యం, సాహిత్యం–విద్య, క్రీడలు, సివిల్ సర్వీసెస్ వంటి వివిధ రంగాలలో విశేష సేవలందించిన వారికి ఈ పురస్కారాలు దక్కాయి. అసాధారణ, విశిష్ట సేవలకు 'పద్మ విభూషణ్', ఉన్నత స్థాయి విశిష్ట సేవలకు 'పద్మ భూషణ్', ఏ రంగంలోనైనా విశిష్ట సేవలు అందించిన వారికి 'పద్మశ్రీ' అవార్డులను అందజేస్తారు. సామాన్యులకు పెద్దపీట..

ఈ ఏడాది పద్మ అవార్డుల ఎంపికలో కేంద్ర ప్రభుత్వం ఒక సరికొత్త సంప్రదాయాన్ని కొనసాగించింది. సమాజం కోసం తెరవెనుక ఉండి నిశబ్దంగా అద్భుతాలు సృష్టిస్తున్న 45 మంది అనామక వీరులకు ఈసారి అవార్డులలో పెద్దపీట వేశారు. దేశంలోని మారుమూల గ్రామాలు నుంచి వచ్చిన ఎంతో మంది సామాన్యులు ఈ జాబితాలో ఉన్నారు. వీరంతా తమ జీవితంలో ఎదురైన వ్యక్తిగత కష్టాలు, కన్నీళ్లు, కఠినమైన సవాళ్లను అధిగమించి తాము ఎంచుకున్న రంగాలలో రాణించడమే కాకుండా.. సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నారు. ముఖ్యంగా సమాజ ంలో వెనుకబడిన వర్గాలు, దళిత సమాజాలు, పురాతన గిరిజన తెగలకు చెందిన వారు ఈ పురస్కార గ్రహీతలలో ఉన్నారు. దివ్యాంగులు, మహిళలు, చిన్నారులు, దళితులు, గిరిజనుల అభ్యున్నతి కోసం తమ జీవితాలను అంకితం చేసిన వారు నేడు దేశ ప్రథమ పౌరురాలి చేతుల మీదుగా గౌరవాన్ని అందుకోనున్నారు. అయితే ఇలాంటి సామాన్య ప్రజల్లోని వ్యక్తులను ఈ పురస్కారాలకు ఎంపిక చేయడంపై దేశవ్యాప్తంగా ప్రశంసలు వ్యక్తం అవుతున్నాయి.

# "బాధితుల బాధను సౌండ్ బైట్స్‌గా మార్చకండి": త్విషా శర్మ మృతి కేసుపై సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మాజీ మోడల్ త్విషా శర్మ అనుమానాస్పద మృతి కేసులో సర్వోన్నత న్యాయస్థానం జోక్యం చేసు కుంది. ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా జరిపేందుకు వీలుగా దీనిని సీబీఐకి అప్పగి స్తున్నట్లు కేంద్రం ప్రకటించగా.. ఇదే సమ యంలో మీడియా ట్రయల్స్‌పై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. బాధితుల వ్యక్తిగత బాధను వార్తా విశేషాలుగా మార్చ వద్దంటూ మీడియాకు ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం. దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన మాజీ మోడల్ త్విషా శర్మ అనుమా నాస్పద మృతి కేసుపై సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు దర్యాప్తు, దీనికి సంబంధించిన పరిణామాలను నివేదించే సమయంలో మీడియా సంస్థలు అత్యంత ఓపికతో, సంయమనంతో



వ్యవహరించాలని కోర్టు స్పష్టం చేసింది. బాధితుల వ్యక్తిగత బాధను కేవలం వార్తా విశేషాలుగా మార్చవద్దని హితవు పలికింది. ఈ ఘోర ఉదంతంపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని.. దర్యాప్తు నిష్పక్షపాతంగా సాగుతుందని న్యాయస్థానం భరోసా ఇచ్చింది. అత్తారింట్లో అనుమానాస్పద మృతి.. ఈ కేసు నేపథ్యాన్ని పరిశీలిస్తే.. మే 12వ తేదీన మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని కటారా హిల్స్ ప్రాంతంలో ఉన్న తన అత్తారిం ట్లో త్విషా శర్మ ఉరివేసుకుని ప్రాణాలు కోల్పో యింది. అయితే ఇది ఆత్మహత్య కాదని, అదనపు వరకట్న వేధింపుల వల్లే ఆమె మృతి చెందిందని త్విషా కుటుంబ సభ్యులు మొదటి నుంచి ఆరోపిస్తున్నారు. చనిపోయేలా ఆమెను మానసికంగా ప్రేరేపించారని భోపాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న త్విషా భర్త సమర్థ్ సింగ్ వృత్తిరీత్యా న్యాయవాది కాగా.. ఆమె అత్త గిరిబాలా సింగ్ మాజీ న్యాయమూర్తి కావడం గమనార్హం. నిందితులు ఇద్దరూ చట్టపరమైన వ్యవస్థలతో సంబంధాలు ఉన్నవారే కావడ ్ంతో.. స్థానిక పోలీసుల దర్యాప్తు పక్షపాతంగా సాగే అవకాశం లేదనే ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే పోలీసులు వారిద్దరిపై ఎఫ్ఐ ఆర్ నమోదు చేసి, కీలక నిందితుడైన సమర్థ్ సింగ్‌ను ఇప్పటికే అదుపులోకి తీసుకు న్నారు. మీడియా విచారించింది.

# విజయ్ ప్రభుత్వం రెండేళ్లకు మించి ఉండదు.. అలా చేయమంటూ ఉదయనిధికి స్టాలిన్ సలహా

**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో దళపతి విజయ్ నాయకత్వంలోని టీవీకే విజయం సాధించి, కాంగ్రెస్ సహా చిన్నా చితకా పార్టీల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అయిత్త, ఈ ప్రభుత్వం పూర్తికాలం అధికారంలో ఉండదని తాజాగా ప్రతిపక్ష పార్టీ డీఎంకే అధినేత జోస్యం చెప్పారు. విజయ్ పార్టీ 107 స్థానాలతో అతిపెద్ద పార్టీగా నిలిచింది. కానీ, సాధారణ మెజార్టీకి 10 సీట్లు తక్కువ కావడంతో సంకీర్ణ ప్రభుత్వాన్ని విజయ్ ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. జోసెఫ్ విజయ్ నాయకత్వంలో తమిళగ వెట్రి కళగం (టీవీకే) ప్రభుత్వ మనుగడపై మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. టీవీకే సర్కారు రెండేళ్లు కూడా కొనసాగదని స్టాలిన్ జోస్యం చెప్పారు. శనివారం జరిగిన డీఎంకే యువజన విభాగం నిర్వా హకుల



సమావేశంలో స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితులకు అను గుణంగా యువజన విభాగం సోషల్ మీడి యాలో చురుకుగా ఉండాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలను సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని స్టాలిన్ పిలుపునిచ్చారు. సొంతంగా కంటెంట్ క్రియేట్ చేసేలా యూత్ వింగ్‌క వర్క్‌షాపులను నిర్వహి ంచాలని ఉదయనిధి స్టాలిన్‌కు డీఎంకే అధినేత సలహా ఇచ్చారు. సినీ గ్లామర్ వల్లే టీవీకే టీవీకే గెలిచిందని, ఇది రాజకీయ చైతన్యం ఏ మాత్రం కాదని అన్నారు. ఈ ఆకర్షణ తాత్కాలికమేనని, ఈ సర్కారు రెండేళ్లు కూడా కొనసాగదని వ్యాఖ్యానించారు. తల్లిని పిల్లలు వెతికినట్టు జనం కొద్దిరోజుల్లో డీఎంకేను వెతుక్కుంటూ వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. దీనికి కొద్ది రోజుల ముందు కూడా విజయ్ ప్రభుత్వం ఎక్కువ రోజులు అధికారంలో ఉండరని, మధ్యంతర ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని డీఎంకే కార్యకర్తలకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. డీఎంకే యూత్ విభాగం కార్యదర్శి ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ... అసెంబ్లీ ఎన్నికల్లో మ్యాజిక్ ఫిగర్ దాటకుండా తమ కూటమిలోని పార్టీల దయాదాక్షిణ్యాలతోనే టీవీకే అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. తమ మిత్రపక్షాలు కొన్ని స్టాలిన్ అనుమతితో విజయ్‌కు మద్దతు ఇస్తే.. రెండు దశాబ్దాలు తమతో కలిసున్న కాంగ్రెస్ మాత్రం ఉదయనిధి విమర్శించారు.

## మాజీ ఎంపీ కొడుకు నుంచి నా తల్లిదండ్రులను రక్షించండి.. భీమవరం కలెక్టర్‌కు అనంత్ శ్రీరామ్ ఫిర్యాదు



**అమరావతి:** సినీ గేయరచయిత అనంత్ శ్రీరామ్ జిల్లా యంత్రాంగం నిర్వహించే గ్రీవెన్స్‌కు హాజరయ్యారు. తన తండ్రితో కలిసి జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన ఆయన , తన కుటుంబానికి ఎదురవుతున్న వేధింపులపై ఫిర్యాదు చేశారు. తన ఇంటి ముందు ఉన్న స్థలం విషయంలో మాజీ ఎంపీ హరిరామజోగయ్య కుమారుడు బెదిరింపులకు పాల్పడుతున్నారని, వృద్ధులైన తన తల్లిదండ్రులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వారికి తక్షణమే రక్షణ కల్పించాలని ఆయన విన్నవించారు.ఉమ్మడి ఆస్తిని తమ అనుమతి లేకుండా వేరొకరు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, తమకు రక్షణ కల్పించాలని కోరుతూ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ పోలీసులను ఆశ్రయించారు. ఆయన తన తండ్రితో కలిసి సోమవారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు. యలమంచిలి మండలం దొడ్డిపట్లలో తమ ఇంటి ముందు ఉన్న ఉమ్మడి స్థలాన్ని తమ అనుమతి తీసుకోకుండానే వేరొకరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని కలెక్టర్ చదలవాడ నాగరాణికి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.ఉమ్మడి స్థలంపై వివాదం న్యాయస్థానంలో ఉండగానే.. అక్రమంగా చొరబడి, లారీలతో నిర్మాణ సామాగ్రి అందులో డంప్ చేశారని ఆరోపించారు. వృద్ధులైన తమ తల్లిదండ్రులను మానసిక క్షోభకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసిన అనంత్ శ్రీరామ్ .. వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు కోరారు. మాజీ ఎంపీ హరిరామ జోగయ్య కుమారుడు సూర్యప్రకాశ్ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు. తన తల్లిదండ్రులకు రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలకు వినతి పత్రం అందజేశారు. వారి ప్రాణాలకు హాని ఉందని, రక్షణ కల్పించాలని తన తండ్రి తరఫున ఆయన విజ్ఞప్తి చేశారు.

## 'విజయ్ సీఎం కావడానికి, పవన్ కళ్యాణ్ కాలేకపోవడానికి కారణాలివే.. వ్యూహాలన్నీ పవన్‌కే తెలుసా?': దాసరి రాము

**అమరావతి:** విజయ్, పవన్ కళ్యాణ్ ఇద్దరూ దక్షిణాదిలో స్టార్ హీరోలే. విజయ్‌కు తమిళనాడులో క్రేజ్ ఉంటే.. పవన్ కళ్యాణ్‌కు ఆంధ్రాలో క్రేజ్ ఉంది. అందరు హీరోలకు అభిమానులు ఉంటే పవన్ కళ్యాణ్‌కు భక్తులు ఉంటారు. తమిళ నాడులో విజయ్ 2024 ఫిబ్రవరిలో పార్టీ పెడితే 2026 మే నెలలో సీఎం అయ్యారు. కానీ పవన్ కళ్యాణ్ 2014లోనే పార్టీ పెట్టినప్పటికీ.. ఆయన సీఎం కాలేకపోయారు. దీనికి కారణాలేంటో పవన్ కళ్యాణ్ ఇప్పటికే చెప్పారు.తమిళనాడులో స్టార్ హీరో విజయ్ పార్టీ పెట్టిన రెండేళ్లలోనే సీఎం అయిన సంగతి తెలిసిందే. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎవరూ ఊహించని రీతిలో టీవీకే విజయం సాధించింది. 108 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకే.. కాంగ్రెస్, ఇతర పార్టీల సాయంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. తమిళనాడు ఎన్నికల ఫలితాలు వెలువడగానే ఇక్కడ పవన్ కళ్యాణ్‌ను నెటిజన్లు ట్రోల్ చేశారు. విజయ్ ధైర్యం చేసి ఒంటరి పోరుతో విజయం సాధించారు.. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం టీడీపీని గెలిపించడానికి ఉపయోగపడుతున్నారనే విమర్శలు వచ్చాయి. ఈ విమర్శల పట్ల జనసేనాని సైతం స్పందించారు. తమిళనాడులో పరిస్థితులు, ఏపీలో పరిస్థితులు వేరుగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. విజయ్‌తో తనను పోల్చొద్దని కూడా పవన్ చెప్పారు. 2019లో ఒంటరిగా పోటీ చేస్తే రెండు చోట్ల తనను ఓడించిన విషయాన్ని గుర్తు చేశారు.పవన్ కళ్యాణ్ ఇలా చెబుతుంటే.. కాపు నేతలు, జనసేన శ్రేయోభిలాషులు మాత్రం మరోలా భావిస్తున్నారు. 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ మరిన్ని సీట్లు అడగాల్సింది.. ఏదొరిపాటు సీఎం పదవి కావాలని అడగాలని తాను జనసేనానికి సూచించానని కాపు సంఘం నేత దాసరి రాము తెలిపారు. ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తమిళనాడులో



విజయ్ సక్సెస్ కావడానికి, పవన్ కళ్యాణ్ ఇక్కడ అతిపెద్ద స్థాయిలో విజయవంతం కాకపోవడానికి కారణాలేంటో చెప్పారు. ఒంటరి పోరుపై పవన్ కళ్యాణ్ క్లారిటీ"విజయ్ సరైన సమయంలో రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ సలహాలు తీసుకున్నారు. పార్టీ మేనిఫెస్టోను కూడా సింపుల్‌గా.. మహిళలను ఆకట్టుకునేలా పెట్టారు. కానీ అలాంటి వ్యూహకర్తలను గతంలో చిరంజీవి కానీ.. ఇప్పుడు పవన్ కళ్యాణ్ కానీ ఎప్పుడైనా పెట్టుకున్నారా? వ్యూహాలన్నీ వీళ్లకే తెలుసా? రాజకీయాల్లోకి అడుగుపెడుతున్న సమయం, సందర్భం ఏంటో పవన్ కళ్యాణ్ చూసుకున్నారా?" అని దాసరి రాము ప్రశ్నించారు.చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడంతో జనసేన పార్టీ పెట్టిన తొలి నాళ్లలో పవన్ కళ్యాణ్‌ను ప్రజలు నమ్మలేదన్నారు. 2019లో ఓడిన తర్వాత కూడా రాజకీయాల్లో కొనసాగిన తర్వాతే పవన్ పట్ల జనంలో నమ్మకం కలిగిందన్నారు. పవన్ కళ్యాణ్ 2014లోనే తన పార్టీ తన తరఫున 10 మందినైనా ఎమ్మెల్యేలుగా బరిలోకి దించాల్సింది.. అప్పుడున్న పరిస్థితుల్లో చంద్రబాబు కూడా ఒప్పుకునే వారని దాసరి రాము అభిప్రాయపడ్డారు. ప్రజారాజ్యం, జనసేన పార్టీలు పెట్టిన సమయం సరైంది కాకపోవడం.. నిర్ణయాలు సరిగా తీసుకోకపోవడం వల్ల అందరి కష్టం వృథా అయిపోయిందని... కమ్మలను గెలిపించడానికి కాపులు పనికొచ్చారని దాసరి ఆరోపించారు.

## జగన్ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడితే.. బీటెక్ రవికి అవినాష్‌రెడ్డి వార్నింగ్

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గతంలో జరిగిన రాజకీయ హత్యలపై ఇటీవల వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. టీడీపీ హయాంలోనే తన తాత వైఎస్ రాజారెడ్డి, బాబాయ్ వివేకానందారెడ్డి హత్యకు గురయ్యారని ఆయన ఆరోపించారు. అయితే జగన్ ఆరోపణలపై టీడీపీ నేత బీటెక్ రవి తీవ్రంగా స్పందించారు. అసలు రాజకీయ హత్యలకు బాట వేసిందే వైఎస్ కుటుంబమంటూ విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో వైసీపీ నేత, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి బీటెక్ రవి వ్యాఖ్యలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు.బీటెక్ రవి స్థాయిని ప్రశ్నిస్తూ అవినాష్ రెడ్డి తీవ్ర పదజాలంతో ధ్వజమెత్తారు. బీటెక్ రవి తమ నాయకులను వాడు వీడు అని మాట్లాడాడని, అతని గురించి తాము కూడా అలా మాట్లాడగలమని, కానీ సభ్యత అడ్డు వస్తోందని అన్నారు. ఇసుక, ముగ్గురాయి వ్యాపారాలకు కన్నం వేసి బతికే వ్యక్తి జగన్ గురించి నోటికొచ్చినట్లు మాట్లాడటం సరికాదని చెప్పారు. బీటెక్ రవి నోరు జాగ్రత్తగా




పెట్టుకోవాలని హెచ్చరించారు. గతంలో తాము అధికారంలో ఉన్న సమయంలో బీటెక్ రవి అప్పటి వైసీపీ నేత విజయసాయిరెడ్డి ఇంటి చుట్టూ ఎందుకు తిరిగారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు.తాను గెలిచిన ఎమ్మెల్సీ పదవిని అమ్ముకోవడానికి రూ.12 కోట్లు ఇప్పించమంటూ బీటెక్ రవి విజయసాయిరెడ్డి ఇంటికి వచ్చాడని అవినాష్ రెడ్డి సంచలన ఆరోపణ చేశారు. తన పదవిని అమ్మేసి, వైసీపీ కండువా కప్పుకుంటానని ఆనాడు రవి ప్రతిపాదించగా.. అలాంటి నీచమైన పనులను తాము ప్రోత్సహించబోమంటూ జగన్ స్వయంగా తిరస్కరించారని చెప్పారు.

## ఏపీలో స్కూల్ విద్యార్థులకు కొత్త విధానం.. స్టూడెంట్ రిలీవ్ రిక్వెస్ట్ మేనేజ్‌మెంట్ గురించి తెలుసా

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్టూడెంట్ రిలీవ్ రిక్వెస్ట్ మేనేజ్‌మెంట్ విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇకపై స్కూల్ విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుంచి మరో స్కూల్‌కు ట్రాన్స్‌ఫర్‌పై వెళ్లే ప్రక్రియను సులభతరం చేశారు. పెండింగ్ ఫీజులు చెల్లింపునకు సంబంధించి కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. ముందు పెండింగ్ ఫీజులో 50శాతం చెల్లించాలి. మిగిలిన మొత్తాన్ని వాయిదాల్లో చెల్లించే అవకాశం కల్పించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యారంగంలో కీలక సంస్కరణలు చేపట్టింది. స్కూళ్లలో మౌలిక సదుపాయాల దగ్గర నుంచి పరీక్షా విధానం వరకు అవసరమైన మార్పులు, చేర్పులు కొనసాగుతున్నాయి. ప్రైవేట్ స్కూళ్లలో చదివే విద్యార్థులు వేరే స్కూల్‌లో



చేరాలంటే అవసరమైన పత్రాలను తీసుకునే విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యలను గుర్తించిన విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దీని కోసం కొత్తగా ఎస్ఆర్ఆర్ఎం ( స్టూడెంట్ రిలీవ్ రిక్వెస్ట్ మేనేజ్‌మెంట్ ) విధానంలో బదిలీ ప్రక్రియను చేపడుతున్నారు.ప్రస్తుతం చదువుతున్న స్కూల్ నుంచి విద్యార్థి వేరే స్కూల్‌కు బదిలీ (ట్రాన్స్‌ఫర్) కావాలనుకుంటే.. ప్రస్తుతం చదువుతున్న ప్రైవేటు స్కూల్ ఫీజు బకాయి ఉంటే మొత్తం ఒకేసారి చెల్లించాల్సి వచ్చేది. ఈ సమస్యను గుర్తించిన ప్రభుత్వం పరిష్కారంగా.. స్కూల్ ఫీజులు బకాయి ఉంటే 50 శాతం వెంటనే చెల్లించాలని తెలియజేసింది. మిగిలిన ఫీజును ఆరు వాయిదాల్లో స్కూల్‌కు చెల్లించేందుకు ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. విద్యార్థి ఆ స్కూల్ నుంచి బదిలీ అయ్యేందుకు ఎస్ఆర్ఆర్ఎం పేరిట విద్యార్థిని రిలీవ్ చేసేందుకు రిక్వెస్ట్‌తో పాటుగా తల్లిదండ్రుల డిక్లరేషన్ ప్రస్తుతం చదువుతున్న స్కూల్‌లో అందజేయాల్సి ఉంటుంది. ఈ వివరాలు పరిశీలించి టీసీ లేదా రికార్డుషీట్ వెంటనే జారీ చేస్తారు.. అనంతరం ఆ విద్యార్థి పేరు డ్రాప్‌బాక్స్‌లో నమోదు చేస్తారు.ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ సరికొత్త విధానంతో ప్రభుత్వ స్కూళ్లలో కూడా అడ్మిషన్లు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ప్రైవేట్ సరీ?కల్ నుంచి రిలీవ్ అయిన విద్యార్థి వెంటనే యూడైస్ ప్లస్ యాప్‌లో పేరును చేర్చేందుకు అవకాశం ఉంటుంది. స్కూల్ హెడ్‌మాస్టర్, ఎంఈవో దగ్గరకు వెళ్లి పేరు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ హెడ్‌మాస్టర్ అజాగ్రత్తగా ఉంటే విద్యార్థి పేరు డ్రాప్‌బాక్స్‌లో శాశ్వతంగా ఉండిపోయే ప్రమాదం కూడా ఉంది. సీఆర్ఎంటీలకు తల్లిదండ్రుల డిక్లరేషన్ పత్రాలు ఇచ్చి.. అనంతరం వాటిని స్కూల్ హెడ్‌వస్టర్లకు అందజేసి వారి సంతకాలతో ఎమ్మార్సీ కార్యాలయాల్లో అందజేయాల్సి ఉంటుంది. మొత్తం మీద ఏపీ ప్రభుత్వం స్కూల్ విద్యార్థుల

## డ్వాక్రా మహిళలకు మరో అద్భుత అవకాశం.. పూచికత్తు లేకుండా రూ.10 లక్షల వ్యక్తిగత రుణం

**అమరావతి:** రాష్ట్రంలో డ్వాక్రా మహిళలకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తీపికబురు చెప్పారు. డ్వాక్రా మహిళలకు రూ.10 లక్షల వ్యక్తిగత రుణం అందిస్తామన్నారు.. ఎలాంటి పూచీకత్తు లేకుండా ఈ రుణాన్ని ఇస్తారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటు చేసుకునేందుకు ఈ రుణాన్ని మంజూరు చేస్తారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు అద్భుత అవకాశం కల్పించింది. ఎలాంటి పూచికత్తు లేకుండా రూ.10 లక్షల వరకు వ్యక్తిగత రుణం అందించనుంది. డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈ యూనిట్ల ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. దీన్‌దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి



కార్యక్రమం కింద ఈ రుణాన్ని అందిస్తారన్నారు. ఈ రుణం తీసుకోవడానికి డ్వాక్రా మహిళలకు ఎలాంటి పూచీకత్తు అవసరం లేదన్నారు. కేంద్రం ఈ రుణం కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఐఈఎల్ఏ విధానాన్ని తీసుకొచ్చిందన్నారు.ఏపీలో డ్వాక్రా మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచనలు చేశారు. ఎవరైనా డ్వాక్రా మహిళలు ప్రస్తుతం నిర్వహిస్తున్న.. ఒకవేళ కొత్తగా ప్రారంభించే ఎంఎస్ఎంఈ యూనిట్ల కోసం ఈ రుణాన్ని తీసుకొవచ్చని తెలిపారు. ప్రధానంగా వ్యవసాయ అనుబంధమైన, ఫుడ్ ప్రాసెసింగ్ (మునగ, తేనె, పుట్టగొడుగుల ఉత్పత్తి, నర్సరీలు, సోలార్ డ్రయ్యర్లు, రక్షిత సాగు, చేపలు) వంటి ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. దీన్‌దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకం కింద వీటిని ప్రోత్స హిస్తారన్నారు. సెర్ప్ శాఖలోని వెలుగు విభాగం అధికారులు ఈ యూనిట్‌లకు సంబంధించిన డీపీఆర్ తయారీ, దరఖాస్తులోనూ సహకారం అందిస్తారని.. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఐపీవోలను ప్రోత్సహించేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. 'ఏపీ ఎస్ఎంఈ ఎక్స్ఛేంజ్' ఏర్పాటుకు అవకాశాలపై రిపోర్ట్ ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది.

## ఆయనకు రూ.3కోట్లు చెల్లించండి.. ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశం.. 40 ఏళ్లుగా పోరాటం!



**అమరావతి:** ఏపీకి చెందిన కాంట్రాక్టర్ 40 ఏళ్ల పాటూ కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసి అనుకున్నది సాధించారు. చివరికి సుప్రీం కోర్టుకు ఆయనకు రూ.3 కోట్లు చెల్లించాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ డబ్బులు చెల్లించేందుకు 8 వారాల సమయం ఇచ్చింది. 1986 నుంచి కొనసాగుతున్న ఈ సమస్యకు సుప్రీం కోర్టు చివరికి పరిష్కారం చూపించింది .ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఓ కాంట్రాక్టర్ విషయంలో సుప్రీం కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. 40 ఏళ్లనాటి వివాదం పరిష్కారం అయ్యింది. 1986లో మోహన్‌రావు అనే కాంట్రాక్టర్‌తో నంద్యాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ సంస్థ తమ భవనాల నిర్మాణానికి ఒప్పందం చేసుకుంది. కాంట్రాక్టర్ మోహన్‌రావుకు నంద్యాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ సంస్థ బకాయిలు చెల్లించలేదు. ఈ పెండింగ్ బకాయిలపై కాంట్రాక్టర్ ఆర్బిట్రేషన్‌ను ఆశ్రయించడంతో అనుకూలంగా తీర్పు వచ్చింది.. రూ.96 లక్షలు (18శాతం వడ్డీతో కలిపి) చెల్లించాలని ఆదేశం చింది.ఆర్బిట్రేటర్ ముందు ఈ బకాయిలుకు సంబంధించిన కేసు కొనసాగుతున్నా సమయంలో నంద్యాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ సంస్థ నష్టాల కారణంగా లిక్విడేషన్‌కు చేరింది. 2001లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ సంస్థలోని కార్మికుల వేతన ప్రయోజనాల్ని కాపాడేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రిలీఫ్ అండర్‌టేకింగ్స్ (స్పెషల్ ప్రొవిజన్స్) యాక్ట్ 1971 కింద ఓ ముఖ్యమైన జీవో జారీచేసింది. అయితే ఆర్బిట్రేషన్ ఇచ్చిన అవార్డును అమలు చేయాలని కాంట్రాక్టర్ మోహన్‌రావు నంద్యాల మూడో అదనపు జిల్లా జడ్జి కోర్టును ఆశ్రయించారు. ఏపీ ప్రభుత్వం నంద్యాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ సంస్థ నిర్వహణలో జీవో ద్వారా జోక్యం చేసుకుందని గుర్తు చేశారు.ఒకవేళ తన బకాయిలు చెల్లించేందుకు మిల్లకు సంబంధించిన ఆస్తులు సరిపోకపోతే ప్రభుత్వ ఆస్తులు కోరారు.

## తిరుమల తరహా విధానం మరో 7 ఆలయాల్లో అమలు.. దర్శనం, వసతి ఉచితం.. దరఖాస్తు చేస్కోండి


**అమరావతి:** ఏపీ దేవాదాయశాఖ భక్తులకు అద్భుతమైన అవకాశం కల్పిస్తోంది. తిరుమల తరహాలోనే మిగిలిని ప్రధాన ఆలయాల్లో కూడా భక్తులకు సేవలు అందించేందుకు వాలంటీర్లుగా ఛాన్స్ ఇస్తోంది. ఈ నిర్ణయం తర్వాత భక్తుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఆయా ఆలయాల్లో సేవలు అందించేందుకు ఎంతోమంది భక్తులు ముందుకు వస్తున్నారు. ఆయా ఆలయాలకు సంబంధించి దాదాపు 60వేలమంది వరకు వాలంటీర్లుగా భక్తులకుసేవలు అందించేందుకు దరఖాస్తు చేసుకున్నారు.తిరుమలలో శ్రీవారి సేవకుల గురించి తెలిసిందే.. శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు సేవలు అందించే అవ కాశం కల్పిస్తున్నారు. తిరుమల తరహాలోనే రాష్ట్రంలోని మరికొన్ని ప్రధాన ఆలయాల్లో వాలంటీర్లుగా సేవలు అందించేందుకు అవకాశం కల్పిస్తున్నారు. విజయవాడ దుర్గమ్మ, శ్రీశైల మల్లన్న, సింహాద్రి అప్పన్న, అన్నవరం సత్యనారాయణస్వామితో పాటుగా పలు ఆలయాల్లో సేవకులుగా వెళ్లొచ్చు. ఏపీ దేవాదాయశాఖ ఏడు ప్రధాన ఆలయాలు, 15 ముఖ్య ఆలయాల్లో ఈ సేవలు అందించే అవకాశం కల్పిస్తోంది. ఈ ఆలయాల్లో పండుగలు, ఉత్సవాలు, పర్వదినాల సమయంలో వాలంటీర్ల సేవలను వినియోగించుకుంటోంది.ఆయా ఆలయాలకు సంబంధించిన అధికారిక వెబ్‌సైట్ల ద్వారా వాలంటీర్లుగా రిజిస్ట్రర్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ వెబ్‌సైట్‌లలో 'వాలంటీర్' ఆప్షన్‌పై క్లిక్ చేసి, వివరాలు నమోదు చేసి ఫొటో అప్‌లోడ్ చేస్తే సరిపోతుంది. ఈ వివ




రాలను పరిశీలించిన తర్వాత ఆలయ అధికారుల నుంచి గ్రీన్‌సిగ్నల్ వస్తుంది.. అనంతరం ఐడీ కార్డు ఇస్తారు. ఆన్‌లైన్ మాతరమే కాదు నేరుగా ఆలయానికి వెళ్లి వాలంటీర్‌గా సేవలు అందిoచేందుకు పేరు నమోదు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఈ ఆలయాల్లో క్యూలైన్లలో రద్దీ నియంత్రణ నుంచి భక్తులకు మంచినీరు, మజ్జిగ, అన్నప్రసాదం వాలంటీర్లు అందిస్తారు. అంతేకాదు ఆలయాల్లో పూలదండల తయారీ, ఆలయ ప్రాంగణం అలంకరణ, హుండీ కానుకల లెక్కింపు, ఇతర సేవలు అందించాల్సి ఉంటుంది.శ్రీశైలం మల్లన్న ఆలయంలో దాదాపు 15వేలమంది వరకు వాలంటీర్లుగా నమోదు చేసుకున్నారు. అన్నవరంలో ఆలయంలో 10వేల583మంది, విజయవాడ దుర్గమ్మ ఆలయంలో 10వేలమందికిపైగా, ద్వారకాతిరుమలలో 9వేల386, శ్రీకాళహస్తిలో6వేల 122, కాణిపాకం ఆలయంలో 4వేల 340, సింహాచలం ఆలయంలో 3వేల 800 మంది నమోదు చేసుకున్నారు. ఇలా మొత్తం 7 ప్రధాన ఆలయాల్లో 59వేల 704 మంది పేర్లు వాలంటీర్లుగా సేవలు అందించేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు.

## నాలుగు ఎయిర్‌పోర్టుల్లో తిరుమల శ్రీవారి దర్శన టికెట్లు.. మెషిన్‌లో భక్తులే బుక్ చేసుకోవచ్చు

**తిరుమల:** శ్రీవారి భక్తుల కోసం టీటీడీ సరికొత్త ఆలోచన చేస్తోంది. తిరుపతితో పాటుగా మరో మూడు విమానాశ్రయాల్లో శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేయాలని కసరత్తు చేస్తోంది. గన్నవరం, రాజమహేంద్రవరం, విశాఖపట్నం ఎయిర్‌పోర్టుల్లో కూడా శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ టికెట్లను కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేసి జారీ చేసే ఆలోచన చేస్తున్నారు.తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి ప్రతి రోజూ వేలాదిమంది భక్తులు దేశ, విదేశాల నుంచి తరలివస్తుంటారు. భక్తుల కోసం టీటీడీ ఆన్‌లైన్‌తో పాటుగా ఆఫ్‌లైన్‌లోనూ దర్శన టికెట్లు జారీ చేస్తుంటారు. దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తుల కోసం తిరుపతి ఎయిర్‌పోర్ట్‌లో టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ దర్శన టికెట్లు జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా టీటీడీ మర కీలక నిర్ణయం తీసుకుంది.. తిరుపతి ఎయిర్‌పోర్ట్ మాత్రమే కాదు మరో మూడు విమానాశ్రయాల్లో కూడా శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేయాలని భావిస్తోంది. తిరుపతి, గన్నవరం, రాజమహేంద్రవరం, విశాఖపట్నం విమానాశ్రయాల్లో శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేసేందుకు టీటీడీ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.
ప్రస్తుతం శ్రీవాణి టికెట్లను మూడు నెలలకోసారి ఆన్‌లైన్‌లో రోజుకు 500 చొప్పున జారీ చేస్తున్న సంగతి తెలిసిందే. కరెంట్ బుకింగ్‌లో రూ.10,500 చెల్లించిన 800మంది భక్తులకు అదే రోజు సాయంత్రం దర్శనం కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తిరుపతి



ఎయిర్‌పోర్ట్‌లో ఆఫ్‌లైన్‌లో మరో 200 టికెట్లు కేటాయిస్తున్నారు. టీటీడీ ఈ కోటాను తగ్గించి, ఒక్కో ఎయిర్‌పోర్ట్‌లో 50 చొప్పున జారీ చేయాలని టీటీడీ ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నాలుగు విమానాశ్రయాల్లో కియోస్క్ మెషిన్లు ఏర్పాటు చేయాలని టీటీడీ భావిస్తోందని సమాచారం.కియోస్క్ మెషిన్ల ద్వారా భక్తులు ఆయా రూ.10,500 చెల్లిస్తే ఫొటో తీసి, టికెట్ జారీ చేసేలా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ టికెట్లు తీసుకున్న భక్తులు తిరుమల వెళ్లిన తర్వాత క్యూలైన్‌లో టికెట్ స్కాన్ చేసి దర్శనానికి వెళ్లేలా టీటీడీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. శ్రీవాణి ట్రస్టుకు దాదాపు 40 వేలకు పైగా భక్తులు విరాళాలు చెల్లించి దర్శన టికెట్లు తీసుకోలేకపోయారు. టీటీడీ కరెంట్ బుకింగ్ కింద రోజూ జారీచేసే 800 శ్రీవాణి టికెట్లను 500కు తగ్గించి.. ఆ మిగిలిన 300 టికెట్లను గతంలో టికెట్లు పొందలేని శ్రీవాణి దాతలకు కేటాయించేందుకు టీటీడీ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ అంశంపై క్లారిటీ వచ్చే అవకాశం ఉంది అంటున్నారు.

## పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు.. గెజిట్ విడుదల, ఆయనకు అదొక్కటే ఊరట

**అమరావతి:** బాపట్ల జిల్లాకు చెందిన పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేస్తూ గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ గెజిట్ విడుదల చేశారు. జిల్లాస్థాయి స్క్రూటినీ కమిటీ సిఫారసుల్ని పరిశీలించి ఎస్సీ హోదా రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఆదేశాలు తక్షణమే అమల్లోకి వస్తాయని గెజిట్‌లో తెలిపారు. ప్రభుత్వం ముందు అప్పీల్ చేసుకునే అవకాశం ఇచ్చారు.బాపట్ల జిల్లాకు చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు అయ్యింది.. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ రాజపత్రం విడుదల చేశారు. ఆనంద్ సర్టిఫికెట్ రద్దు అంశంపై జిల్లా స్థాయి



స్క్రూటినీ కమిటీ సిఫార్సుతో పాటుగా ఏపీ ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల ధ్రువీకరణ పత్రాల రెగ్యులేషన్ చట్టం 1993, సాంఘిక సంక్షేమ శాఖ జీవో నంబరు 58 ప్రకారం తన అధికారాలను ఉపయోగిస్తూ రద్దు చేసినట్లు కలెక్టర్ రాజపత్రంలో తెలిపారు. తాజా నిర్ణయంతో పాస్టర్ చింతాడ ఆనంద్‌కు పిట్టలవానిపాలెం తహసీల్దారు 2021 మే 15.. 2022 అక్టోబరు 22.. 2025 ఫిబ్రవరి 2న జారీ చేసిన ఎస్సీ కులధ్రువీకరణ పత్రాలు రద్దయ్యాయని కలెక్టర్ తెలిపారు.పాస్టర్ చింతాడ ఆనంద్ క్రైస్తవ మతం ఆచరిస్తున్నారని.. ఆయన ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలని పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలేనికి చెందిన అక్కల రామిరెడ్డి ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై పూర్తిస్థాయిలో విచారణ జరిపిన తర్వాత కలెక్టర్ పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాకపోతే పాస్టర్ ఆనంద్ 30 రోజుల్లోగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ వెల్ఫేర్‌లో అప్పీల్ చేసుకోవచ్చని కూడా పేర్కొన్నారు. మొత్తం మీద పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్ రద్దు అంశం చర్చనీయాంశంగా మారింది.గత ప్రభుత్వ హయాంలో పాస్టర్ ఆనంద్ తనపై అక్రమంగా ఎట్రాసిటీ కేసు పెట్టి వేధించారని అక్కల రామిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసుల్ని గత ప్రభుత్వంలో అధికార పార్టీ నేతలు ప్రోత్సహించారని ఆరోపించారు. తాను అన్ని సమస్యల్ని తట్టుకుని నిలబడి న్యాయ పోరాటం చేశాను అన్నారు. పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికెట్‌ను రద్దు చేస్తూ కలెక్టర్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. తాను ఎస్సీగా పుట్టానని.. క్రైస్తవాన్ని విశ్వసించాను కానీ కులాన్ని మార్చుకో లేదంటున్నారు పాస్టర్ ఆనంద్.

# ఒకే ఒక్క వ్యాఖ్యతో జగన్ రెడ్డి నవ్వులపాలైనాడు

**--సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి**



**నెల్లూరు మే 25** ఒకే ఒక్క వ్యాఖ్యతో జగన్ రెడ్డి నవ్వులపాలైనాడు అని సూది పోయిందని సోదికి పోతే రంకు మొత్తం బయటపడినట్టు వైఎస్ కుటుంబ రక్తచరిత్ర మొత్తం వెలుగులోకి వస్తోంది అని అన్నారు సర్వేపల్లి శాసన సభ్యుడు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి తిరుపతిలో నిర్వహించిన మహానాడు సన్నాహక సమావేశంలో టీడీపీ సీనియర్ నాయకులు తో కలిసిసర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు జోనల్ కోఆర్డినేటర్ దామచర్ల సత్య, పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి తదితరులతో కలిసి క్లస్టర్ స్థాయిలో మహానాడు నిర్వహణపై చర్చించారు ..ఈసందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జోన్ కోఆర్డినేటర్ గా దామచర్ల సత్య నియమితులు కావడం సంతోషదాయకం అని సత్య అందరినీ సమన్వయం చేసుకుంటారు..నాకు వాళ్ల తాత దామచర్ల ఆంజనేయులుతో కలిసి మంత్రిగా పనిచేసిన అనుబంధం ఉంది అని అన్నారు 27, 28 తేదీల్లో నెల్లూరులో భారీఎత్తున మహానాడు జరగాల్సింది. పశ్చిమాసియాలో యుద్ధపరిస్థితుల కారణంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి వర్చువల్ గా నిర్వహించాలని నిర్ణయించారు అని నారా లోకేష్ బాబు వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన తర్వాత నిర్వహిస్తున్న మొదటి మహానాడు ఇది..మాకు చాలా ప్రత్యేకమైనది అని అన్నారు క్లస్టర్ స్థాయిలో నాయకులందరూ వర్చువల్ గా మహానాడుకు హాజరవుతారు.. జాతీయ, రాష్ట్ర కమిటీల్లోని నాయకులు టీడీపీ కేంద్ర కార్యాలయంలో పాల్గొంటారు అని అన్నారు తిరుపతి పార్లమెంటు పరిధిలో 78 క్లస్టర్ల నుంచి నాయకులు మహానాడుకు వర్చువల్ గా హాజరవబోతున్నారు అని అన్నారు .ప్రతి క్లస్టర్ పరిధిలో ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా కార్యక్రమాన్ని వీక్షిస్తారు అని ఎన్టీఆర్ పార్టీ ప్రారంభించినప్పటి నుంచి మహానాడు కార్యక్రమాలకు హాజరవుతూ వస్తున్నాం అని అన్నారు నాంపల్లి గ్రౌండ్స్ నుంచి సికింద్రబాద్ పరేడ్ మైదానం వరకు దాదాపు 15 కిలోమీటర్లు కార్యకర్తలతో కలిసి నడిచివెళ్లిన రోజులు ఇంకా గుర్తున్నాయి అని అన్నారు కరోనా విపత్తు సమయంలోనూ, మళ్లీ ఇప్పుడు యుద్ధపరిస్థితుల్లోనూ వర్చువల్ గా నిర్వహించాల్సిన పరిస్థితి వచ్చింది అని అన్నారు తిరుపతి పార్లమెంటు పరిధిలోని అన్ని క్లస్టర్లలో విజయవంతంగా కార్యక్రమాలు సాగేందుకు పనబాక లక్ష్మి, దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తయ్యాయి అని అన్నారు తెలుగు జాతి ఆత్మగౌరవ నినాదంతో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీకి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది అని అన్నారు టీడీపీ ఆవిర్భవించిన కొద్ది కాలానికే పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించింది అని అన్నారు ఇప్పుడు కూడా ఎన్డీఏలో చంద్రబాబు నాయుడు కీలకపాత్ర పోషిస్తున్నారు అని అన్నారు జూన్ 12వ తేదీకి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తవుతోంది అని అన్నారు సంక్షేమ కార్యక్రమాల అమలులో కూటమి ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉంది అని అన్నారు ఒక చిన్న రాష్ట్రమైన ఏపీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం ఏడాదికి రూ.33 వేల కోట్లు ఖర్చుపెడుతున్నాం అని అన్నారు దేశంలోని ఏడు పెద్ద రాష్ట్రాలు కలిపి నెలకు రూ.2745 కోట్లు ఖర్చుపెడుతుంటే, ఒక్క ఏపీలోనే రూ.2725 కోట్లు పింఛన్లుగా లబ్ధిదారులకు అందుతున్నాయి అని అన్నారు తల్లికి వందనం పథకాన్ని ఇంట్లో ఎంత మంది బిడ్డలుంటే.. అందరికీ వర్తింపచేస్తున్నాం...ఫలితంగా నిరుపేదలు, గిరిజనుల కుటుంబాల్లో బడికి వచ్చే వారి సంఖ్య పెరిగింది అని అన్నారు స్త్రీశక్తి పథకం ద్వారా ఆడపడుచులు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నారు అని అన్నారు దీపం పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందుకుంటున్నారు వైసీపీ ప్రభుత్వంలో మూతేసిన కీలకశాఖలను గాడినపెట్టి పూర్వవైభవం తెస్తున్నాం అని అన్నారు ఇవన్నీ చూసి ఓర్వలేని జగన్ రెడ్డికి నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు అని అన్నారు 17 ఏళ్ల క్రితం హెలికాప్టర్ ప్రమాదంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోతే ఇప్పుడు చంద్రబాబు నాయుడిపై అనుమానమున్నట్టు ప్రకటనలు చేస్తున్నారు అని అన్నారు సూది పోయిందని సోదికి పోతే రంకులన్ని బయటపడినట్టు వైఎస్ కుటుంబ రక్తచరిత్ర మొత్తం బయటపడుతోంది అన్నారు వైఎస్ రాజారెడ్డి నుంచి జగన్మోహన్ రెడ్డి వరకు సాగించిన రక్తపాతమంతా ప్రజలకు తెలుస్తోంది అని అన్నారు చనిపోయే నాటికి రాజశేఖర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం..వైఎస్సార్ చనిపోయాక ఆయన ప్రాణమిత్రుడు రోశయ్య ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు అని అన్నారు రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది... వైఎస్సార్ మరణంపై అప్పట్లో సీఎం రోశయ్య కోరిన వెంటనే ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ సీబీఐ విచారణకు ఆదేశించారు అని అన్నారు క్షుణ్ణంగా విచారించిన సీబీఐ ప్రమాదవశాత్తు రాజశేఖర్ రెడ్డి చనిపోయారని తేల్చింది అని అన్నారు 17 ఏళ్ల తర్వాత ఎలాంటి రక్తచరిత్రలు, ఫ్యాక్షన్ హిస్టరీలు లేని చంద్రబాబు నాయుడిపై అనుమానముందని జగన్మోహన్ రెడ్డి తన గొయ్యి తానే తవ్వుకున్నారు అని అన్నారు బాబాయి వివేకానందరెడ్డి హత్యకు గురైన నెల రోజులకే సీఎం సీట్లో కూర్చున్నారు..ఐదేళ్ల అధికారం వెలగబెట్టాక ఇప్పుడు అనుమానాలంట అని అన్నారు ఒకే ఒక్క ప్రకటనతో జగన్ రెడ్డి రాజకీయ జీవితం నవ్వులపాలయ్యే పరిస్థితి వచ్చింది అని అన్నారు సీబీఐ విచారణలు, జైలు జీవితం అంటే జగన్మోహన్ రెడ్డికి లెక్కలేకుండా పోయింది అని అన్నారు పులివెందులలో, కడపలో ఏం జరిగిందో ఈ రోజు పార్థసారధి రెడ్డి, బీటెక్ రవీంద్ర రెడ్డి చెబుతుంటే రాష్ట్రమంతా విస్తుపోతోంది అని అన్నారు కళాశాల విద్యార్థులను కూడా హత్యచేశారనే రక్తచరిత్రను దేశమంతా తెలుసుకుంటోంది అని అన్నారు వైసీపీ ప్రభుత్వంలో దుర్మార్గమైన పాలన జరిగింది. ప్రజాస్వామ్య హక్కులను కాలరాశారు. ప్రజలు తమ హక్కులను అనుభవించలేని పరిస్థితి నెలకొంది అని అన్నారు కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకుపోతోంది. .పరిశ్రమలు, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన జరుగుతోంది అని అన్నారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాన్ తోడ్పాటు, నారా లోకేష్ బాబు పట్టుదల, శ్రమతో చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారు అని అన్నారు మహానాడును పండగ వాతావరణంలో జరుపుకోబోతున్నాం...టీడీపీ లక్ష్యాలు, ఎన్టీఆర్ ఆశయాలు, నాలుగు దశాబ్దాలుగా తెస్తున్న కీలకమార్పులు, భవిష్యత్ కార్యాచరణను ఈ తరానికి మహానాడు వేదికగా తెలియజేయబోతున్నాం అని అన్నారు

# హత్యాచార కేసులో రెండు మరణశిక్షలు



**చెన్నై మే 25** తమిళనాడులోని విలాతికుళం ప్రాంతానికి చెందిన 12వ తరగతి విద్యార్థిని హత్యాచారం కేసులో పోక్సో కోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో దోషిగా తేలిన ధర్మ మునీశ్వరన్‌కు రెండు మరణ శిక్షలు విధించింది. చిన్నారిపై అత్యాచారానికి పాల్పడమే కాకుండా అతి దారుణంగా ప్రవర్తించినందుకు గానూ.. ఈ శిక్షలు విధిస్తున్నట్లు వెల్లడించింది. గతంలోనూ పలు నేరాల్లో అతడి ప్రమేయం ఉన్నట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపింది. దీనిని అరు దైన కేసుగా పేర్కొంది.ఏమిటీ కేసు..? విలాతికుళం సమీపంలోని వేదనాథం గ్రామానికి చెందిన 12వ తరగతి విద్యార్థిని మార్చి 10వ తేదీ సాయంత్రం నుంచి కనిపించలేదు. ఆమె తల్లిదండ్రులు పోలీసుస్టేషన్‌కు వెళ్లగా ఫిర్యాదు తీసుకోవడంలో జాప్యం చేశారు. మరుసటి రోజు వేదనాథం అటవీ ప్రాంతంలో తీవ్రమైన గాయాలతో బాలిక మృతదేహం లభ్యమైంది. పోలీసుల నిర్లక్ష్యం వల్లే తమ కుమార్తె ప్రాణాలు కోల్పోయిందని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. దీంతో ఉన్నతాధికారులు విలాతికుళం ఇన్‌స్పెక్టర్ ప్రవీణను సస్పెండ్ చేశారు. ఈ కేసుపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా మార్చి 19న సాయల్గుడికి చెందిన ధర్మను అరెస్టు చేశారు. నాటి నుంచి కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. కాగా గతంలోనూ ఓ వృద్ధురాలిపై హత్యాచారానికి పాల్పడినట్లు నిందితుడిపై కేసు ఉందని బాధితుల తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. విద్యార్థినిపై హత్యాచారానికి పాల్పడిన సమయంలో అతడు ఆ కేసులో బెయిల్‌పై బయట ఉన్నట్లు తెలిపారు.

# నారాయణ తన ఇష్టానుసారంగా డివిజన్లను విడదీయడం.. కలపడం చేసాడు

**- ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి**




**నెల్లూరు మే 25**
మంత్రి నారాయణ తన ఇష్టానుసారంగా డివిజన్లను విడదీయడం.. కలపడం చేశారని ధ్వజమెత్తారు నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాల యంలో జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నెల్లూరు రూరల్ నియోజకవర్గం విజయకుమార్ రెడ్డి పాత్రికేయ సమావేశం నిర్వహించి మాట్లాడారు.యం ఎల్ సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిమాట్లాడుతూ నెల్లూరు నగరంలో చేపట్టిన డిలిమిటేషన్ ప్రక్రియ అస్తవ్యస్తం గా వుంది అన్నారు .. అస్తవ్యస్తమైన డీలిమిటేషన్ ప్రక్రియతో నగర స్వరూపం.. ముక్కలు ముక్కలుగా మారిపోయింది. ఒకే వీధిలో రోడ్డు కు ఒక పక్క ఒక డివిజన్.. మరో పక్క వేరే డివిజన్ ఉండటాన్ని ఎప్పుడూ చూసి ఉండమన్నారు.అధికార పార్టీ.. నాయకులు సూచనలతో .. కార్పొరేషన్ అధికారులు.. వారు చెప్పిన దానికి తానా తందాన అంటూ డివిజన్ల పునర్విభజన ప్రక్రియను.. చిందరవందరగా చేపట్టడం జరిగిందన్నారు. పెన్నా నదికి ఇటుపక్కన ఉన్న బర్మాషాల్ గుంట అవతల వైపున గాంధీ గిరిజన కాలనీ.. తీసుకొని ఒకే డివిజన్ గా ఏర్పాటు చేయడం మునిసిపల్ చట్ట నిబంధనలకు విరుద్ధమన్నారు. 13 డివిజన్ లో ఉన్న ఒక ప్రాంతాన్ని తీసుకువెళ్లి 16 డివిజన్ లో కలపడం. .అలాగే 16 డివిజన్లో ఉన్న కొంత ప్రాంతాన్ని తీసుకెళ్లి 13 డివిజన్లో కలపడం.. చూస్తుంటే డివిజన్ల పునర్విభజన ప్రక్రియ మూడు ముక్కలాటను తలపిస్తుందన్నారు.పూర్తిగా మైనారిటీలు నివసిస్తున్న ప్రాంతమైన 43వ డివిజన్ ను నాలుగు ముక్కలుగా చేసి.. మైనారిటీల ఐక్యత విడదీసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.పెద్ద డివిజన్ గా ఉన్న 43వ డివిజన్ ను పరిపాలన సౌలభ్యం కోసం రెండు డివిజన్ లుగా విభజించి ఉంటే.. సరిపోయి ఉండేదని..కాని ఇలా చేయడం పట్ల ప్రజలు.. గందరగోళానికి గురయ్యే పరిస్థితి తీసుకువచ్చారన్నారు.మంత్రి నారాయణ అవగాహన రాహిత్యంతోనే.. డివిజన్ల పునర్విభజన ప్రక్రియ.. గాడి తప్పిందన్నారు. నిన్నటి రోజున నెల్లూరు డివిజన్ల పునర్విభజన ప్రక్రియలో ఉన్న అభ్యంతరాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిషనర్ కలిసి తెలియజేయడం జరిగిందన్నారు. కనీసం ఎస్ఐఆర్ ను దృష్టిలో పెట్టుకొని.. డివిజన్ల పునర్విభజన ప్రక్రి య చేపట్టంటే బాగుండేదన్నారు. సెప్టెంబర్ 7వ తేదీ కి ముగినున్న ఎస్ ఐ ఆర్ తో లిస్టులో మార్పులు వచ్చే అవకాశం ఉందని.. దీన్ని మరిచి ఈరోజు వార్డుల పునర్విభజన ప్రక్రియ చేపట్టడం.. సరైన విధానం కాదన్నారు. ఈరోజు కూటమి ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న వ్యతిరేక భావనతోనే.. సాధ్యమైనం త త్వరగా ఎన్నికలు నిర్వహించాలనే దురుద్దేశంతోనే.. అధికార పార్టీ ఈ విధంగా వ్యవహరిస్తుందన్నారు. మంత్రి నారాయణ వ్యవహార శైలి ప్రజాస్వామ్య.. స్ఫూర్తికి విగతం కలిగిస్తోంద న్నారు.. మీరు చేస్తున్న తప్పులను ఈరోజు ప్రజాస్వామ్యంలో ఎండగడతామని హెచ్చరించారు.కూటమి ప్రభుత్వం కనీసం నాడు నేడు.. లో జిల్లాలోని అసంపూర్తిగా ఉన్న స్కూల్లో నిర్మాణాలను కూడా పూర్తి చేయలేకపోయిందన్నారు. ఏదో నగరంలో రెండు మూడు స్కూల్స్ కి రంగులేసి రెండు బిల్డింగ్ కట్టి.. మేమేదో చేసేసాము అని చెప్పుకోవడం సరైన విధానం కాదన్నారు.ఈరోజు మంత్రి నారాయణ ఎన్ టీమ్ సభ్యులకు నెల్లూరు నగరాన్ని అప్పనంగా దోచిపెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఒకటే చెబుతున్నాం డిలిమిటేషన్ ప్రక్రియలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా.. మార్పులు చేపట్టాలి లేకపోతే న్యాయస్థానాలను ఆశ్రయించి ప్రజా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

**--జిల్లా ఎస్పీ అజిత**



**నెల్లూరు మే 25** నెల్లూరు జిల్లాలో బక్రీద్ పండుగ సందర్భంగా బయటి ప్రాంతాల నుండి జిల్లాలోకి, అలాగే జిల్లా నుండి బయట ప్రాంతాలకు అక్రమ రవాణాను నిరోధించేందుకు నెల్లూరు రూరల్ పరిధిలో వెంటాచలం టోల్ ప్లాజా, బుచ్చి టోల్ ప్లాజా, కావలి పరిధిలో ముసు నూరు టోల్ ప్లాజా, తిమ్మారెడ్డిపల్లి అంతర్ జిల్లా చెక్‌పోస్ట్ (వి.కె. పాడు), ఎల్‌వీఆర్ జంక్షన్ (ఎస్. ఆర్. పురం), ఆత్మకూరు పరిధిలో జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్ (మర్రిపాడు), పంగిలి అటవీ చెక్‌పోస్ట్ (రాపూరు), గూడూరు పరిధిలో భూదానం టోల్ ప్లాజా (చిల్లకూరు) వద్ద ప్రత్యేక నిఘాకై ఎనిమిది చెక్‌పోస్టులు, టోల్‌ప్లాజాలను ఏర్పాటు చేస్తున్నాము అని జిల్లా ఎస్పీ అజితఅన్నారు . ప్రత్యేక తనిఖీ బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు వీడియోగ్రఫీ చేయాలన్నారు. అలాగే నెల్లూరు టౌన్ లో చిన్న బజార్ (8), నవాబ్ పేట (7), సంతపేట (4), దర్గామిట్ట (3), వేదాయపాలెం (5), బాలజీనగర్ (5)..మొత్తం 32 పోలీస్ పికెట్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు."వధ నిషేధం – ఆవులు, దూ డలు, ఒంటెల వధ నిషేధం చట్టరీత్యా నేరం" అనే పోస్టర్ ను కలెక్టర్, ఎస్పీ విడుదల చేసారు.

## రాష్ట్రంలో విభిన్న వాతావరణం - ఓ వైపు భానుడి భగభగలు - మరో వైపు ఆకస్మిక వానలు



**కర్నూలు:** ఎల్ నినో ప్రభావంతో వాతావరణంలో తీవ్రమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రమంతటా భానుడి ప్రతాపానికి ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతుండగా, మరికొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో పెద్ద పెద్ద చెట్లు నేలకూలాయి. ఈ కుండపోత వర్షం వల్ల లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి.వర్షాలకు అంతా అల్లకల్లోలం: అల్లూరి జిల్లాలో భారీ వర్షాపాతం నమోదైంది. పాడేరు, హుకుంపేట, డుంబ్రిగూడ మండలాల్లో వీచిన తీవ్రమైన ఈదురుగాలులతో ఒక్కసారిగా బీభత్సం సృష్టించింది. వర్షం తీవ్రత కారణంగా లోతట్టు ప్రాంతాలన్నీ నీటితో నిండిపోయాయి. మార్కాపురం జిల్లాలోని యర్రగొండపాలెంలో, బలమైన ఈదురుగాలులతో పాటు వడగళ్ల వర్షం కురిసింది. ఉదయం నుంచి తీవ్రమైన ఉక్కపోతతో సతమతమవుతున్న స్థానికులకు, ఈ వర్షంతో కొంత ఉపశమనం లభించింది. త్రిపురాంతకం మండలంలోని మేడపి వద్ద ఉన్న టోల్ ప్లాజా పైకప్పు కూలిపోయింది. అదృష్టవశాత్తు, ప్రమాదం జరిగిన సమయంలో అక్కడం ఎవరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రస్తుతం వాహనాల రాకపోకలను టోల్ ప్లాజా పక్కనే ఉన్న సర్వీసు రోడ్డు ద్వారా మళ్లిస్తున్నారు.కర్నూలు జిల్లాలోనూ ఇదే పరిస్థితి: కర్నూలులో వీచిన ఈదురు గాలుల కారణంగా విద్యుత్ స్తంభాలు, చెట్లు నేలకూలాయి. కర్నూలు కలెక్టర్ కార్యాలయ ఆవరణలోనే పలు భారీ వృక్షాలు కూలిపోయాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కూలిన చెట్లు కార్లు, ద్విచక్ర వాహనాలపై పడ్డాయి. కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన తాగునీటి కేంద్రం, చల్లదనాన్నిచ్చే పందిరి కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయి. విద్యుత్? కోతలపై స్పందించిన మంత్రి : భారీ వర్షాలు, బలమైన గాలుల కారణంగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన పరిస్థితిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే స్పందించారు. ఆయన క్షేత్రస్థాయి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. గాలుల తీవ్రతను తట్టుకోలేక చెట్లు,సరఫరాకు అంతరాయం ఏర్పడిన పరిస్థితిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెంటనే డిస్‌ప్లే హోర్డింగ్‌లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని అధికారులు మంత్రికి వివరించారు. వివిధ ప్రదేశాలలో లైన్లను క్లియర్ చేస్తూ, పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నట్లు వారు ఆయనకు తెలియజేశారు.

# బక్రీద్ సందర్భంగా జంతు సంక్షేమ చట్టాలను కఠినంగా అమలు చేయాలి

**--జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా**



**నెల్లూరు, మే 25 :**
బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో జంతు సంక్షేమ చట్టాలు, ప్రజా ఆరోగ్య పరిరక్షణ, పశువుల రక్షణకు సంబంధించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు.త్వరలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల , డిఆర్వో విజయకుమార్ ల తో కలిసి.. పశుసంవర్ధక, పోలీస్,మున్సిపల్, రవాణా శాఖ అధికారులతో నేరుగా అలగే ఆర్డీవోలు, మున్సిపల్ కమీషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా సమన్వయ సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను శాంతియుతంగా, సామరస్య వాతావరణంలో చట్టపరమైన నిబంధనలకు లోబడి నిర్వహించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.లైసెన్స్ కలిగిన వధశాలల్లో మాత్రమే పశువులను వధించాలని, పశువైద్యుల ధృవీకరణ పొందిన పశువులను మాత్రమే వధించేందుకు అనుమతించాలని తెలిపారు. వధశాలల్లో పరిశుభ్రత తప్పక పాటించాలన్నారు. జంతు సంక్షేమ చట్టాలు – 1960, స్థానిక మున్సిపల్ చట్టాలు, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. పశువులను అక్రమంగా రవాణా చేయరాదని, అక్రమ వధ లేదా జంతువుల పట్ల క్రూరత్వం గమనించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.అదేవిధంగా లైసెన్స్ లేని వధశాలల్లో లేదా అనుమతి లేని ప్రదేశాల్లో పశువులను వధించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. పశువైద్య ధృవీకరణ లేని పశువులను వధించడం, ఒంటెలు, గోవులు, మూడు సంవత్సరాల లోపు దూడలను వధించడం పూర్తిగా నిషేధమని తెలిపారు. పశువులకు బాధ కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ సమన్వయంతో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఫుడ్ సేఫ్టీ శాఖలు విస్తృత తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో పశువుల అక్రమ వధ, అక్రమ రవాణా జంతువుల పట్ల క్రూరత్వం జరగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

జిల్లాలోని అందరూ ఆర్డీవోలు, మున్సిపల్ అధికారులు, ఎంపిడీవోలు తమ తమ పరిధిలో సమావేశాలు ఏర్పాటు చేసి జంతు వద చట్టంపై అవగాహన కల్పించాలని ఆదేశించారు."వధ నిషేధం – ఆవులు, దూడలు, ఒంటెల వధ నిషేధం మరియు చట్టరీత్యా నేరం" అనే పోస్టర్ ను కలెక్టర్, ఎస్పీ విడుదల చేసారు.ఈ సమావేశంలో జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి రమేష్ నాయక్, జడ్పి సీఈఓ శ్రీధర్ రెడ్డి, జంతువుల పట్ల క్రూరత్వం నిరోధక చట్టం నోడల్ అధికారి యశోద . పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తాం

**-- జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల,**



**నెల్లూరు మే 25** ప్రజా సమస్యలను సత్వరంగా పరిష్కరించడంతో పాటు, ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా విచారించి న్యాయం చేయాలని జిల్లా ఎస్పి డా. అజిత వేజెండ్ల, సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజా వినతులు పునరావృతం కాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పి గారు మరియు ఇతర అధికారుల సమక్షంలో నిర్వహించిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జై అర్ ఎస్ )" కార్యక్రమంలో ప్రజల నుండి 178 ఫిర్యాదులు స్వీకరించారు.జిల్లా ఎస్పి ముఖ్య సూచనలు:మేరకు ప్రజా ఫిర్యాదుల పట్ల ఎలాంటి అలసత్వం ప్రదర్శించరాదు.ప్రజలతో మర్యాదపూర్వకంగా, జవాబుదారీతన ంతో వ్యవహరించాలి.ప్రతి పిటిషన్‌ను సమగ్రంగా విచారించి త్వరితగతిన పరిష్కరించాలి.బాధితులకు చట్టపరమైన న్యాయం అందేలా చర్యలు చేపట్టాలి.జిల్లా ఎస్పీకి అందిన ఫిర్యాదులలో ముఖ్యమైనవి:. నెల్లూరు రూరల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పిర్యాది,తన భార్య తేది:11.05.26 నుంచి ఇంటినుంచి వెళ్ళిపోయినట్టు ఆమె ఆచూకీ తెలియనట్టు దాని విషయమై నెల్లూరు రూరల్ పీస్ లో కేసు నమోదైనట్టు,దానికి కారణమైన వ్యక్తులపై చర్యలు తీసుకొని తన భార్య ఆచూకీ కనుగోనమని పిర్యాది కోరారు. కోవూరు పోలీస్ స్టేషన్‌కు చెందిన వ్యక్తి,తన కుమారునికి సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగం ఇప్పిస్తానని పాటూరు కు చెందిన కళ్యాణం.రోహినేశ్వర్ రావు తన స్నేహితులు శివకుమార్,మహేష్ కుమార్,మహేష్ రెడ్డి ద్వారా 6 లక్షలు తీసుకొని ఇప్పించకుండా అడిగితే బెదిరిస్తునట్టు,ఫిర్యాదు చేస్తూ న్యాయం చేయాలని కోరారు. రాపూర్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన పిర్యాది,తన కుమారునికి .సాత్విక్ రెడ్డి,హైదరాబాద్ లో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 2,50,000/ తీసుకొని సంవత్సరం నుంచి ఇబ్బంది పెడుతునట్టు,అడిగితే బెదిరిస్తునట్టు, సదరు విషయమై విచారించి న్యాయం చేయమని పిర్యాది కొరారు. . సంగం పోలీస్ స్టేషన్‌కు చెందిన పిర్యాది,తన భార్య తేది:24.05.26 నుంచి కనిపించడం లేదని, ఆమె దివ్యంగురాలని సదరు విషయమైన, కారకులపై చర్యలు తీసుకొని ఆమె ఆచూకీ కనుగోనమని పిర్యాది కోరారు. కొండాపురం పోలీస్ స్టేషన్‌కు చెందిన పిర్యాది,తనకు వివాహం జరిగి నెలరోజులు కాకమునుపే అత్త ఇంటివారు,భర్త వేదింపులకు గురిచేస్తునట్టు విచారించి న్యాయం చేయమని కోరారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ, వచ్చిన ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా , అడిషనల్ ఎస్.పి.అడ్మిన్ సౌజన్య , మహిళా పోలీస్ స్టేషన్డిఎస్పీ , మహిళా పోలీస్ స్టేషన్ సి.ఐ.సుబ్బారావు , పిసిఆర్ సీఐ రామారావు మరియు కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్యాస్, ఎసిడిటీ సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..? ఇక నో ప్రాబ్లమ్.. ఉదయాన్నే ఇలా చేస్తే దెబ్బకు రిలీఫ్..



పేలవమైన జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు తరచుగా గ్యాస్, ఉబ్బరం, ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యలకు దారితీస్తాయి. ఈ సమస్యలను తగ్గించడానికి, కొన్ని ఉదయపు దినచర్యలను పాటించడం మంచిదని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. ఈ రోజుల్లో, దాదాపు ప్రతి ఒక్కరూ అధ్వాన్నమైన జీవనశైలిని గడుపుతున్నారు. రోజును బ్రెడ్, వెన్నతో ప్రారంభించడం, మధ్యాహ్న భోజనంలో బరువైన, నూనెతో కూడిన ఆహారాలు తినడం, ఆపై రాత్రి భోజనానికి బయట జంక్ ఫుడ్ తినడం.. ఇవన్నీ ఉరుకులు పరుగుల జీవితంలో దినచర్యగా మారిపోయాయి. ఫలితంగా, ప్రజలు చిన్న వయస్సులోనే అధికంగా బరువు పెరుగుతున్నారు. అంతేకాకుండా, గుండెపోటుకు కూడా గురవుతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో కొన్నిసార్లు, గ్యాస్, ఎసిడిటీ రోజంతా కొనసాగవచ్చు. దీనివల్ల వారు పనిపై దృష్టి పెట్టలేకపోతారు.. అంతేకాకుండా తినడానికి కూడా ఇష్టపడరు. గ్యాస్, ఎసిడిటీ, బరువుగా అనిపించకుండా ఉండటానికి ఏమి చేయాలి? గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం పొందడానికి ఉదయం ఏమి చేయాలి..? అనే విషయాలపై ఆయుర్వేద డైరెక్టర్, గైనకాలజిస్ట్ అయిన డాక్టర్ చంచల్ శర్మ కొన్ని సూచనలు చేశారు.. అవేంటో తెలుసుకుందాం..

ఉదయం గ్యాస్, ఎసిటీ నుంచి ఉపశమనం పొందడానికి ఏమి చేయాలి?

ఆయుర్వేద వైద్యురాలు చంచల్ శర్మ ప్రకారం.. గ్యాస్ మరియు ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి ఉదయం పూట కొన్ని పనులు చేయవచ్చు. ఇలా చేయడం ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, జీర్ణ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం చాలా అవసరం.

గోరువెచ్చని నీరు తాగండి..గ్యాస్ -- ఎసిడిటీ నుండి ఉపశమనం పొందడానికి, ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీటిని తాగండి. ఇది శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపడానికి, జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది.యోగా చేయండి..వజ్రాసనం, పవనముక్తాసనం, బాలాసనం వంటి యోగాసనాలు ఉదయం పూట గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం కలిగించడానికి ప్రయోజనకరంగా ఎఉండటానికి ఏమి చేయాలి? గ్యాస్, ఎసిడిటీ నుండి ఉపశమనం పొందడానికి ఉదయం ఏమి చేయాలి..? అనే విషయాలపై ఆయుర్వేద డైరెక్టర్, గైనకాలజిస్ట్ అయిన డాక్టర్ చంచల్ శర్మ కొన్ని సూచనలు చేశారు.. అవేంటో తెలుసుకుందాం..

ఉదయం గ్యాస్, ఎసిటీ నుంచి ఉపశమనం పొందడానికి ఏమి చేయాలి?

ఆయుర్వేద వైద్యురాలు చంచల్ శర్మ ప్రకారం.. గ్యాస్ మరియు ఎసిడిటీ వంటి జీర్ణ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి ఉదయం పూట కొన్ని పనులు చేయవచ్చు. ఇలా చేయడం ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, జీర్ణ సమస్యల నుండి ఉపశమనం పొందడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటించడం చాలా అవసరం.

గోరువెచ్చని నీరు తాగండి..గ్యాస్ -- ఎసిడరిగణించబడతాయి. అవి మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కూడా సహాయపడతాయి.మూలికా పానీయాలు తాగండి..గ్యాస్ -- ఎసిడిటీ నుండి ఉపశమనం పొందడానికి, ఉదయం పూట జీలకర్ర నీరు, వాము టీ, కొత్తిమీర నీరు వంటి హెర్బల్ పానీయాలను తాగండి. ఇలా చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడి, ఆరోగ్య సమస్యలను నివారించవచ్చు. అలాగే, ఖాళీ కడుపుతో టీ లేదా కాఫీ తాగడం మానుకోండి.

జీర్ణక్రియను మెరుగుపరచుకోవడానికి ఏమి చేయాలి?జీర్ణక్రియను మెరుగుపరచుకోవడానికి, క్రమం తప్పకుండా సమతుల్య ఆహారం తీసుకోండి. 8-9 గంటల పాటు తగినంత నిద్ర పొందండి. గ్యాస్ -- ఎసిడిటీ నుండి ఉపశమనం పొందడానికి, పరగడుపున గోరువెచ్చని నీరు తాగండి. మూలికా పానీయాలు సేవించండి.ఇది ఆరోగ్య సమస్యలను నివారించడంలో సహాయపడుతాయి.. ఇలా చేయడం వల్ల జీర్ణ సమస్యల నుండి ఉపశమనం లభించి, మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే.. మీకు ఏవైనా జీర్ణ సమస్యలు ఎదురైతే, వెంటనే వైద్యుడిని సంప్రదించడం మరువద్దు..

# ఎండకు నిప్పుల కొలిమిలా మారిన రాష్ట్రం - వడదెబ్బకు 18 మంది మృతి



**(పశ్చిమ గోదావరి జిల్లా):** సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తుండటంతో రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారిపోయింది. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 48 డిగ్రీల సెల్సియస్‌ను మించి నమోదవుతున్నాయి. కేవలం ఆదివారం ఒక్కరోజే వడదెబ్బ కారణంగా 18 మంది ప్రాణాలు కోల్పోయారు. రోజురోజుకూ వేడి తీవ్రత పెరుగుతుండటంతో ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. ఈ పరిస్థితులు మరో కొన్ని రోజుల పాటు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఆదివారం రోజు తూర్పు గోదావరి జిల్లాలోని గోపాలపురం మండల పరిధిలో ఉన్న చిట్యాలలో 48.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు నమోదైన అత్యధిక ఉష్ణోగ్రత ఇదే కావడం విశేషం. తణుకు (పశ్చిమ గోదావరి జిల్లా) పిడుగురాళ్ల (పల్నాడు జిల్లా)లలో 48.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వాస్తవానికి ఈ నెల 26న రుతుపవనాలు కేరళను తాకుతాయని తొలుత అంచనా వేసినప్పటికీ వాటి రాక మరింత ఆలస్యమయ్యే అవకాశం కనిపిస్తోంది.174 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు : రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 45 డిగ్రీల సెల్సియస్‌ను మించిన ఉష్ణోగ్రతలు నమోదైనట్లు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. అంతేకాకుండా 17 జిల్లాల పరిధిలోని 174 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం, మంగళవారం రోజుల్లో కూడా తీవ్రమైన వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. సోమవారం నాడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, పోలవరం, ఏలూరు, ఎన్టీఆర్, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో 45 నుంచి 47 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరిక జారీ చేసింది. ఆదివారం నాడు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వడదెబ్బ ప్రభావం కారణంగా 18 మంది మరణించారు.కంచికచర్ల మండలం (ఎన్టీఆర్ జిల్లా) లోని తిరువూరుకు చెందిన గజ్జల స్వరాజ్యలక్ష్మి (53), ఉయ్యూరు (కృష్ణా జిల్లా)కు చెందిన తమిశెట్టి సాంబయ్య (45), పశ్చిమ బెంగాల్‌కు చెందిన బిపుల్ దాస్ (49 - పెనమలూరులో నివాసం) వడదెబ్బకు బలయ్యారు. విజయవాడ రైల్వే స్టేషన్‌లో ఒక మహిళా ప్రయాణికురాలు (55), విజయవాడలోని చిట్టినగర్ ప్రాంతంలో ఒక గుర్తుతెలియని వ్యక్తి (45), అలాగే నా. రాయవరం మండలం (అనకాపల్లి జిల్లా) అడ్డురోడ్డు కూడలి వద్ద ఒక బిచ్చగాడు (53) కూడా ప్రాణాలు కోల్పోయారు. తూర్పు గోదావరి జిల్లాలో తిరుసుల సత్యనారాయణ (50), బురిగ కన్నమ్మ (84) మరణించారు. అదేవిధంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పెరబత్తుల వెంకటరత్నం (44), సారిదే భాను (65) మృతి చెందారు. అవిభక్త పశ్చిమ గోదావరి జిల్లాలో గంగాధరన్ బాలరామన్ (49), రాజు (50), బోడుకొల్ల జయరాజు (60), గవర్ల పెరుమాళ్ (80), నోముల వంశీ (35), నెల్లి రంగారావు (50), ఒక బిచ్చగాడు (49) తీవ్రమైన ఎండ వేడి తట్టుకోలేక మరణించారు.విజయవాడలో బీభత్సం సృష్టించిన తుఫాను : ఆదివారం సాయంత్రం విజయవాడ నగరవ్యాప్తంగా ఒక తీవ్రమైన తుఫాను బీభత్సం సృష్టించింది. చెట్ల కొమ్మలు, భారీ హోర్డింగ్‌లు విరిగి విద్యుత్ తీగలపై పడటంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మహానాడు కూడలి వద్ద, ఒక భారీ హోర్డింగ్ విరిగి జాతీయ రహదారిపై కూలిపోయింది. ఆ సమయంలో రహదారిపై ఎవరూ లేకపోవడంతో ఒక పెను ప్రమాదం తృటిలో తప్పింది.

# చక్కెర బదులు బెల్లం తింటున్నారా? బరువు తగ్గకపోగా పెరిగే ఛాన్స్.. నిపుణులు ఏమంటున్నారంటే!



బరువు తగ్గాలని ( ప్రయత్నించేవారు తరచుగా చక్కెరను పూర్తిగా మానేసి, దానికి బదులుగా ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయంగా బెల్లం () వాడుతుంటారు. బెల్లం చక్కెర కంటే తక్కువ ప్రాసెస్ చేయబడుతుంది. కాబట్టి, ఇందులో ఐరన్, పొటాషియం, కాల్షియం వంటి పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అయితే, పోషకాహార నిపుణుల ప్రకారం.. కేవలం చక్కెర స్థానంలో బెల్లం తిన్నంత మాత్రాన బరువు తగ్గరు, పైగా అతిగా తింటే బరువు మరింత పెరిగే అవకాశం ఉంది. బరువు తగ్గడానికి మొత్తం క్యాలరీల నియంత్రణ, మితంగా తినడం చాలా ముఖ్యం అంటున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే..పోషకాలు ఎక్కువ.. కానీ క్యాలరీలు సమానం!న్యూట్రిషనిస్ట్ ఎడ్వినా రాజ్ ప్రకారం, చక్కెరతో పోలిస్తే బెల్లాన్ని చాలా తక్కువగా ప్రాసెస్ (=వటఆఅవ) చేస్తారు. దీనివల్ల బెల్లంలో ఐరన్ (ఇనుము), పొటాషియం, కాల్షియం, మేగ్నీషియం వంటి అవసరమైన ఖనిజాలు మరియు పోషకాలు అలాగే నిలిచివుంటాయి. బెల్లం పీచు పదార్థాన్ని కలిగి ఉండటం వల్ల అది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది.అయితే బరువు తగ్గే విషయానికి వస్తే ఒక ముఖ్యమైన విషయాన్ని గమనించాలి. చక్కెర, బెల్లం రెండింటిలోనూ ఉండే క్యాలరీల పరిమాణం ( దాదాపు సమానంగానే ఉంటుంది. వంద గ్రాముల చక్కెరలో ఎంత క్యాలరీలు ఉంటాయో, అంతే బెల్లంలోనూ ఉంటాయి. కాబట్టి, మీరు చక్కెర మానేసి, బెల్లం కదా అని ఎక్కువ మొత్తంలో తీసుకుంటే శరీరంలో బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగడంతో పాటు బరువు తగ్గడానికి బదులు వేగంగా పెరిగే ప్రమాదం ఉంది.అనస్థీషియా లేని కాలంలో ఆపరేషన్లు ఎలా చేసేవారో తెలుసా? వింటేనే భయంబరువు తగ్గడానికి అసలైన సూత్రంవెయిట్ లాస్ జర్నీలో కేవలం పదార్థాన్ని క్యాలరీల పరిమాణం (మీద నియంత్రణ ఉండాలి. బెల్లం శరీరానికి మంచిదే అయినప్పటికీ బరువు తగ్గాలనుకునే వారు రోజుకు కేవలం 1 నుండి 2 చిన్న చెంచాలు (సుమారు 5-10 గ్రాములు) మాత్రమే పరిమిత పరిమాణంలో తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# బరువు తగ్గడానికి గ్రీన్ టీ ఎప్పుడు తాగాలి? ఫలితం ఉండాలంటే ఈ రూల్స్ పాటించాల్సిందే!



ేటి కాలంలో బరువు తగ్గడానికి, ఫిట్‌గా ఉండటానికి చాలా మంది గ్రీన్ టీని క్రమం తప్పకుండా తాగుతున్నారు. గ్రీన్ టీలో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, కేవలం గ్రీన్ టీ తాగడం వల్లే బరువు తగ్గిపోము. దానిని ఏ సమయంలో తాగుతున్నాం, ఎలా తాగుతున్నాం అనే విషయాలపైనే వెయిట్ లాస్ ఫలితాలు ఆధారపడి ఉంటాయి. బరువు తగ్గడానికి గ్రీన్ టీ తాగేటప్పుడు పాటించాల్సిన ముఖ్యమైన నియమాలుగ్రీన్ టీ తాగడానికి ఉత్తమ సమయాలు: చాలా మంది ఉదయాన్నే పరగడుపున గ్రీన్ టీ తాగుతుంటారు. కానీ ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత తాగితే శరీర మెటాబాలిజం (జీవక్రియ) రేటు పెరుగుతుంది.

గ్రీన్ టీ తాగడానికి ఉత్తమ సమయాలు: చాలా మంది ఉదయాన్నే పరగడుపున గ్రీన్ టీ తాగుతుంటారు. కానీ ఖాళీ కడుపుతో తాగడం వల్ల ఎసిడిటీ, గ్యాస్ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే బ్రేక్‌ఫాస్ట్ చేసిన తర్వాత తాగితే శరీర మెటాబాలిజం (జీవక్రియ) రేటు పెరుగుతుంది.వర్కవుట్‌కు ముందు: వ్యాయామం లేదా వర్కవుట్ చేయడానికి 30 నుండి 45 నిమిషాల ముందు గ్రీన్ టీ తాగడం వల్ల ఫ్యాట్ బర్నింగ్ (కొవ్వు కరగడం) ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఇందులోని కెఫిన్, క్యాటెకిన్స్ శరీరానికి అవసరమైన శక్తిని అందించి, ఎక్కువ కేలరీలు ఖర్చు కావడానికి సహాయపడతాయి. వర్కవుట్‌కు ముందు: వ్యాయామం లేదా వర్కవుట్ చేయడానికి 30 నుండి 45 నిమిషాల ముందు గ్రీన్ టీ తాగడం వల్ల ఫ్యాట్ బర్నింగ్ (కొవ్వు కరగడం) ప్రక్రియ వేగవంతం అవుతుంది. ఇందులోని కెఫిన్, క్యాటెకిన్స్ శరీరానికి అవసరమైన శక్తిని అందించి, ఎక్కువ కేలరీలు ఖర్చు కావడానికి సహాయపడతాయి.మధ్యాహ్న భోజనం తర్వాత: లంచ్ చేసిన తర్వాత గ్రీన్ టీ తాగడం వల్ల కడుపు ఉబ్బరం లేదా హెవీగా అనిపించడం తగ్గుతుంది. జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అలాగే, సాయంత్రం పూట జంక్ ఫుడ్ లేదా నూనె పదార్థాలు తినాలనే క్రేవింగ్స్ (ఆకలి) ను కంట్రోల్ చేయడానికి గ్రీన్ టీ అద్భుతంగా పనిచేస్తుంది. మధ్యాహ్న భోజనం తర్వాత: లంచ్ చేసిన తర్వాత గ్రీన్ టీ తాగడం వల్ల కడుపు ఉబ్బరం లేదా హెవీగా అనిపించడం తగ్గుతుంది. జీర్ణక్రియ సజావుగా సాగుతుంది. అలాగే, సాయంత్రం పూట జంక్ ఫుడ్ లేదా నూనె పదార్థాలు తినాలనే క్రేవింగ్స్ (ఆకలి) ను కంట్రోల్ చేయడానికి గ్రీన్ టీ అద్భుతంగా పనిచేస్తుంది.ఈ తప్పులు అస్సలు చేయకండి: రాత్రి పడుకునే ముందు గ్రీన్ టీ తాగడం మంచిది కాదు. ఇందులోని కెఫిన్ మీ నిద్రను పాడు చేస్తుంది. సరిగ్గా నిద్ర లేకపోతే బరువు తగ్గడం మరింత కష్టమవుతుంది. అలాగే, బరువు త్వరగా తగ్గాలని రోజుకు నాలుగైదు కప్పుల కంటే ఎక్కువ తాగకూడదు. రోజుకు 2-3 కప్పులు మాత్రమే సరైన మోతాదు. ఈ తప్పులు అస్సలు చేయకండి: రాత్రి పడుకునే ముందు గ్రీన్ టీ తాగడం మంచిది కాదు. ఇందులోని కెఫిన్ మీ నిద్రను పాడు చేస్తుంది. సరిగ్గా నిద్ర లేకపోతే బరువు తగ్గడం మరింత కష్టమవుతుంది. అలాగే, బరువు త్వరగా తగ్గాలని రోజుకు నాలుగైదు కప్పుల కంటే ఎక్కువ తాగకూడదు. రోజుకు 2-3 కప్పులు మాత్రమే సరైన మోతాదు.ముఖ్యంగా, గ్రీన్ టీలో చక్కెర లేదా ఎక్కువ తేనె కలిపితే అదనపు కేలరీలు చేరి బరువు తగ్గడం కుదరదు. మార్కెట్లో దొరికే ఇన్‌స్టంట్ ఫ్లేవర్డ్ గ్రీన్ టీల కంటే లూస్ లీవ్స్ లేదా మంచి బ్రాండ్ టీని ఎంచుకుని, సరైన డైట్, వ్యాయామంతో పాటు దీనిని తీసుకుంటే ఆశించిన మార్పును చూడవచ్చు.ముఖ్యంగా, గ్రీన్ టీలో చక్కెర లేదా ఎక్కువ తేనె కలిపితే అదనపు కేలరీలు చేరి బరువు తగ్గడం కుదరదు. మార్కెట్లో దొరికే ఇన్‌స్టంట్ ఫ్లేవర్డ్ గ్రీన్ టీల కంటే లూస్ లీవ్స్ లేదా మంచి బ్రాండ్ టీని ఎంచుకుని, సరైన డైట్, వ్యాయామంతో పాటు దీనిని తీసుకుంటే ఆశించిన మార్పును చూడవచ్చు.

# హైదరాబాద్ మెట్రోకు భారీ ఆర్థిక సాయం... రూ.13,600 కోట్లు రీఫైనాన్స్ కోసం ఒప్పందం

హైదరాబాద్ : మెట్రో రైలు సంస్థకు భారీ ఆర్థిక ప్రయోజనం లభించనుంది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ భారతీయ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్‌తో రీ-ఫైనాన్సింగ్ కోసం ఒప్పందం చేసుకుంది. మొత్తం రూ.13,600 కోట్ల రుణాలకు సంబంధించి ఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ రుణాల వల్ల మెట్రోపై ఉన్న ఆర్థిక భారం తగ్గుతుంది. అంతేకాదు, భవిష్యత్తులో విస్తరణ ప్రణాళికలకు కూడా అవకాశం కల్పిస్తుంది.హైదరాబాద్ మెట్రో రైల్ సర్వీసును పూర్తిగా స్వాధీనం చేసుకున్న తెలంగాణ ప్రభుత్వం .. ఆర్థికంగా బలోపేతం చేసేలా కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ మొత్తం రూ.13,600 కోట్ల రుణాలను రీఫైనాన్స్ చేసేందుకు అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఆ సంస్థ సీఎండీ మనోజ్‌కుమార్ దూబె, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే .రామకృష్ణారావు సమక్షంలో ఒప్పంద పత్రాలపై సోమవారం అధికారులు సంతకాలు చేశారు. ఈ రుణాన్ని 20 ఏళ్ల కాలపరిమితితో త్రైమాసిక పద్ధతిలో చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రోలోని 100శాతం వాటా ప్రభుత్వానికి బదిలీ అయిందని చెప్పారు. "నగరంలో రవాణా వ్యవస్థను మెరుగుపరచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.. దేశ ఆర్థికాభివృద్ధికి హైదరాబాద్ నగరం కీలక చోదకశక్తిగా ఎదుగుతోంది.. మెట్రో అనుసంధానం బలోపేతం వల్ల ట్రాఫిక్ తగ్గి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు లభిస్తాయి" అని తెలిపారు. ఈ సందర్భంగా రుణాన్ని రీఫైనాన్స్ చేసినందుకు సహకరించిన కేంద్రం, ఐఆర్‌ఎఫ్సీ,




ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో సంస్థ బృందాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సమర్థవంతమైన, సుస్థిరమైన ప్రజా రవాణా వ్యవస్థను విస్తరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-1, మూడు కారిడార్లలో 57 స్టేషన్లతో 69.2 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ కింద అభివృద్ధి చేసిన ప్రపంచంలోని అతిపెద్ద మెట్రో రైల్ ప్రాజెక్టులలో ఇది ఒకటి. ఈ నెట్‌వర్క్ ప్రస్తుతం ప్రతిరోజూ ఐదు లక్షలకు పైగా ప్రయాణీకులను గమ్యస్థానాలకు చేర్చుతోంది. ఈ రీఫైనాన్సింగ్, మెట్రో నెట్‌వర్క్‌ను కొత్త కారిడార్లలోకి విస్తరించడానికి, హైద రాబాద్ మహానగర అంతటా లాస్ట్-మైల్ కనెక్టివిటీని మెరుగుప రచడానికి తెలంగాణ ప్రభుత్వ ప్రణాళికలకు కూడా మద్దతు ఇస్తుందని భావిస్తున్నారు.ఈ ఫైనాన్సింగ్‌లో ఎలాంటి ప్రాసెసింగ్ ఫీజులు, కమిట్‌మెంట్ ఛార్జీలు లేదా ముందస్తు చెల్లింపు జరిమానాలు లేవని ఐఆర్‌ఎఫ్‌సి స్పష్టం చేసింది. ఐఆర్‌ఎఫ్‌సికి చెల్లించాల్సిన బకాయి లను తీర్చడానికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన బేషరతు హామీ, రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ, ఆర్బీఐ మద్దతు కలిగి డైరెక్ట్ డెబిట్ ఆదేశాలు ఉన్నాయి.

# సోమగూడెంలో ప్రభుత్వ భూమి కబ్జా.. అడ్డుకున్న గ్రామస్తులు



కాసిపేట, మే 25 : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం ఆకేనపల్లి శివారులోని సోమగూడెం రహదారి పక్కన గల సర్వే నెంబర్ 2పైక గల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ట్రాక్టర్ తో చదును చేస్తుండగా లంబాడి తండా(కే) గ్రామస్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వ భూమిని కొంత మంది పట్టాలు ఉన్నాయని వస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా ఇది ప్రభుత్వ భూమిగా ఉందని, రెవెన్యూ శాఖ బోర్డులు కూడా పెట్టారని గ్రామస్తులు పేర్కొన్నారు.సర్వే నెంబర్ పెద్దది కావడంతో పొజిషన్ వేరే దగ్గర ఉండగా రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమినే తమ భూమిగా చూపిస్తున్నారని, ఇది పూర్తిగా ప్రభుత్వ భూమి అని పేర్కొన్నారు. బెల్లంపల్లి రెవెన్యూ అధికారులకు సమాచారం ఇవ్వడంతో జీపీవోలు ప్రతిభ, దాస్ లు వచ్చి విచారణ చేపట్టారు. విచారణ చేసి సర్వే పూర్తి అయ్యే వరకు ఎటువంటి సూచించారు.

# మైనారిటీ శాఖలో షాడో మినిస్టర్ హల్చల్.. మంత్రి అజారుద్దీన్‌కు తెలియకుండానే సమీక్షలు



హైదరాబాద్ : రాష్ట్ర మైనారిటీ శాఖలో షాడో మినిస్టర్ హల్చల్ చేస్తున్నారనే ప్రచారం రాజకీయ, అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నామినేటెడ్ పోస్టులో ఉన్న ఓ నాయకుడు మైనారిటీ శాఖను తన గుప్పిట్లో పెట్టుకుని పెత్తనం చలాయిస్తున్నాడని జోరుగా ప్రచారం జరుగుతోంది. మంత్రి అజారుద్దీన్‌కు తెలియ కుండానే సమీక్షా సమావేశాలు సైతం నిర్వహి స్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి.జిల్లా స్థాయి నుంచి సెక్రటేరియట్ స్థాయి వరకు మైనారిటీ శాఖకు సంబంధించిన ఏ పనైనా తన అనుమతి లేకుండా జరగకూడదని అధికా రులకు సదరు లీడర్ హుకుం జారీ చేసినట్లుగా ఆరోపణలు ఉన్నాయి. అధికారులు లేదా స్థానిక నేతలు ఆయన్ను పక్కనబెట్టి నేరుగా ఉన్నత స్థాయి అధికారులను సంప్రదిస్తే.. స్వయంగా ఫోన్ చేసి క్లాస్ పీకుతాడని.. బదిలీ చేస్తానని బెదిరిస్తాడని కొందరు అధికారులు చెబుతున్నారు. దీంతో ఆయనతో వైరం పెట్టుకునే బదులు చేయి కలపడమే మేలు అనుకుని అతని ఇంటికి వెళ్లి మరీ పలువురు లీడర్లు, అధికారులు కలుస్తున్నారని చర్చ నడుస్తోంది.ఇటీవల ఉత్తర తెలంగాణలోని ఓ ఉమ్మడి జిల్లాకు సంబంధించిన మైనారిటీ శాఖ సమీక్ష వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించగా.. మైనారిటీ శాఖ మంత్రి లేకుండానే సదరు షాడో మినిస్టర్‌నే సమీక్ష చేపట్టడం మరింత చర్చకు దారి తీసింది. దీంతో అజారుద్దీన్‌కు కేవలం పేరుకే మంత్రి పదవి ఇచ్చారా? ఆయన డమ్మీ మంత్రేనా అని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

# 200 కోట్ల ఆస్తి వదులుకుంటే.. 10కోట్లు ఇస్తరట!.. అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ డైరెక్టర్లు నితీశ్, అశోక్‌రెడ్డి ఆరోపణ

హైదరాబాద్ :పది కోట్లు తీసుకొని 200 కోట్ల విలువైన భూమిని వదులుకోవాలంటూ అధికార పార్టీ ఎంపీ ఒత్తిడి చేస్తున్నారని అనన్య ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు నితీశ్ విజయ్ వర్గియా, అశోక్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో వారు ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాచారం గ్రామంలోని సర్వే నంబర్లు 93, 94, 95, 97, 98, 99లోని 34ఎకరాల 25 గుంటల భూమికి గత హక్కుదారులైన కంపెనీ దివాలా తీయడంతో పెట్టుబడి పెట్టిన వారు నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించినట్టు తెలిపారు. 2023 ఫిబ్రవరిలో ఈ స్థలాన్ని ఎన్‌సీఎల్‌టీ కోర్టు వేలంలో రూ.35కోట్లు చెల్లించి తాము సొంతం చేసుకున్నామని పేర్కొన్నారు.బకాయిదారుల బాకీల చెల్లింపులు కూడా పూర్తయినట్లు తెలిపారు. తాజాగా హెచ్‌ఎస్‌ఆర్ కంపెనీ యజమానిగా చెబుతున్న శ్రీనివాస్‌రెడ్డి ఈ సంస్థతో 2018లోనే అగ్రిమెంట్ చేసుకున్నానని ముందుకు వచ్చాడని తెలిపారు. 2018 నుంచి 2023 వరకు కనీసం కోర్టుకు రాని శ్రీనివాస్‌రెడ్డి తనకు క్లయిమ్ కాలేదంటూ మెలికపెట్టాడని, అయితే ఆ అగ్రిమెంట్ చెల్లదని ఇప్పటికే కోర్టు చెప్పిందని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ భూమిని కబ్జా చేసేందుకు కాంగ్రెస్ మాజీ మంత్రి కొడుకైన అధికార పార్టీ ఎంపీ యత్నిస్తున్నాడని ఆరోపించారు. ప్రస్తుతం ఈ భూమిని మూడేండ్లుగా మ్యుటేషన్ చేయకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్, ఆర్డీవోలను కలిసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంపీ ఒత్తిడి ఉన్నదని మ్యుటేషన్




చేయమంటున్నారని తెలిపారు. సెటిల్‌మెంట్ చేసుకోవాలని పోలీసుల సలహాతమ భూమిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారంటూ పోలీసులను ఆశ్రయిస్తే తమపైనే తప్పుడు కేసులు పెట్టారని నితీశ్, అశోక్‌రెడ్డి వాపోయారు. ఎన్‌సీఎల్‌టీ కోర్టు ద్వారా తీసుకున్న భూమిపై తప్పుడు కేసులు ఎలా పెడుతారని, ఇది ఏ చట్టంలో ఉన్నదని ప్రశ్నించారు. ఈ కేసును సీసీఎల్‌కు బదిలీ చేయగా, ఏసీపీ నర్సింహారెడ్డి తమను పిలిపించుకొని బెదిరిస్తున్నారని తెలిపారు. ఆ ఎంపీతో సెటిల్ చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారని పేర్కొన్నారు.

ఓఆర్ఆర్ ఎగ్జిట్ నం.10లో ఉన్న ఈ భూమి ప్రస్తుత మార్కెట్ ధర రూ.200 కోట్లకు పైగా ఉంటుందని తెలిపారు. రూ.10కోట్లకు వదులుకోవాలని సీసీఎస్ పోలీసుల ద్వారా ఎంపీ ఒత్తిడి చేస్తున్నాడని పేర్కొన్నారు. సీసీఎల్‌లో పోలీసులు ఉదయం నుంచి రాత్రి వరకు కూర్చోబెడుతున్నారని, టార్చర్ చేస్తున్నారని వాపోయారు. కోర్టు ఇచ్చిన తీర్పును ధిక్కరిస్తూ తప్పుడు కేసులు పెట్టారని, సీఎం రేవంత్ జోక్యం చేసుకోవాలని కోరారు. లేకుంటే సుప్రీంకోర్టు వరకు వెళ్లయినా న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

# వడదెబ్బతో మరణిస్తే ప్రభుత్వం నుంచి రూ.4 లక్షల పరిహారం.. ఈ పనులు చేయడం తప్పనిసరి..!

హైదరాబాద్ :ఈ వేసవిలో తెలంగాణలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. ఎండల కారణంగా జనం వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఆదివారం ఒక్క రోజే రాష్ట్రంలో 42 మంది వడ దెబ్బ తగిలి ప్రాణాలు కోల్పోయారు. దీన్ని బట్టి పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మే 25న రోహిణి కార్తె ప్రారంభం కావడంతో ఎండల తీవ్రత మరింత పెరగనుంది. ఈ నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.తెలంగాణలో ఎండలు ఠారెత్తిస్తున్నాయి. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఉదయం 10 గంటలు దాటితే జనం ఇళ్ల నుంచి బయటకు రావడానికి జంకుతున్నారు. సాయంత్రమైనా సరే వేడి తీవ్రత తగ్గడం లేదు. అత్యవసర పనుల మీద బయటకు వెళ్తున్నవారు, కూలీలు, వయసు పైబడిన వారు వడదెబ్బతో అనారోగ్యం బారిన పడుతున్నారు. కొందరైతే పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోతున్నారు. తెలంగాణలో ఆదివారం ఒక్క రోజే 42 మంది వడదెబ్బతో ప్రాణాలు కోల్పోయారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్ జిల్లాల్లో వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ ఉమ్మడి జిల్లాల పరిధిలోకి వచ్చే పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో తీవ్రమైన వడగాల్పులు వీచే అవకాశం ఉండటంతో వాతావరణ శాఖ సోమవారం రెడ్ అలర్ట్ జారీ చేసింది.రాష్ట్రంలో మూడు రోజుల్లోనే 100



మందికిపైగా వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగిస్తోంది. రోహిణి కార్తె ప్రభావంతో మే 25 నుంచి ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.

రూ.4 లక్షల పరిహారం..కాగా వడదెబ్బతో మరణిస్తే తెలంగాణ ప్రభుత్వం నుంచి బాధిత కుటుంబాలు రూ.4 లక్షల పరిహారం పొందొచ్చు. గతంలో ఈ పరిహారం రూ.50 వేలు మాత్రమే ఉండేది. అయితే వడదెబ్బను విపత్తుగా గుర్తించిన ప్రభుత్వం పరిహారాన్ని పెంచింది. అయితే వడదెబ్బ కారణంగా చనిపోయిన వారి కుటుంబ సభ్యులు పరిహారం పొందేందుకు కొన్ని కీలక పత్రాలను అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. పరిహారం పొందడానికి ఇవి తప్పనిసరి..తమ కుటుంబ సభ్యుడు వడదెబ్బతో చనిపోయాడని స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయాలి. అలాగే స్థానికంగా ఉండే ఆరోగ్య కార్యకర్త లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి, రెవిన్యూ సిబ్బందికి సైతం సమాచారం ఇవ్వాలి. వడదెబ్బ వల్లే చనిపోయాడని నిర్ధారించడం కోసం ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించాలి.ఆ తర్వాత మరణ ధ్రువీకరణ పత్రం (డెత్ సర్టిఫికెట్), పోస్టుమార్టం రిపోర్ట్, పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్, ఆఫీసులో దరఖాస్తు చేసుకోవాలి.

# మొక్కల కొనుగోలులో జాప్యంపై రైతుల ఆందోళన.. కరీంనగర్ మార్కెట్ కమిటీ గేట్ మూసి వేసి ఆందోళన

ముకరంపుర, మే 25: కరీంనగర్ వ్యవసాయ మార్కెట్‌లో మక్క రైతులు సోమవారం ఉదయం ఆందోళనకు దిగారు. మార్కెట్‌కు వచ్చి 20 రోజులైనా కొనుగోలు చేసే దిక్కు లేక ఆందోళన బాట పట్టారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ మార్కెట్ కమిటీ మెయిన్ గేట్ ఎదుట బైఠాయించారు. మార్కెట్‌కు వచ్చే మామిడి రైతులు, కొనుగోలుదారులు, వ్యాపారులు లోపలికి రాకుండా మార్కెట్ కమిటీ మెయిన్ గేట్ మూసివేశారు. దీంతో మార్కెట్ ప్రధాన ద్వారం ముందు రద్దీ ఏర్పడి భారీగా వాహనాలు నిలిచిపోయాయి.మార్కెట్ లో గత నెల 20 న మార్క్‌ఫెడ్ తరఫునా డీసీఎంఎస్ మక్కల కొనుగోళ్లు చేపట్టింది. ఒక్కో రైతు మార్కెట్‌కు మక్కలు తెచ్చి 20 రోజులైనా ఇంతవరకు కొనుగోళ్లు జరగక ఎండలో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. సంచులు అందుబాటులో లేకపోవడంతో రైతులే స్వయంగా వాటిని కొనుగోలు చేస్తున్నారు. ఇదంతా ఒకెత్తయితే బస్తాలను సకాలంలో



తూకం వేసి లారీల్లో లోడింగ్ చేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ నిర్వాహకులు రైతుల ఇబ్బందులపై దృష్టి సారించి పరిష్కరించడానికి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. గత 15 రోజుల క్రితం మార్కెట్ కు మక్కలు తెచ్చి పోసిన ఇంత వరకు ప్రభుత్వం కొనలేదని, ఊరి నుంచి మార్కెట్ కు వచ్చి పోవడానికి, తిండి కోసం రూ.500 దాకా ఖర్చు అవుతుందని బద్దిపల్లి, కొత్తపల్లికి చెందిన రైతులు తిరుపతి, బీరయ్య ఆవేదన వ్యక్తం చేశారు.

# తిరుమల శ్రీవారి భక్తులకు రైల్వే శాఖ తీపి కబురు.. కొత్త ట్రైన్ సర్వీసులు, తెలంగాణలో ఆగే స్టేషన్లు ఇవే..



తిరుమల : శ్రీవారి భక్తులకు తీపి కబురు. జూన్ 1 నుంచి తిరుపతి - రక్సల్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభం కానుంది. ఈ రైలు ప్రతి సోమవారం తిరుపతిలో, గురువారం రక్సల్‌లో బయలుదేరి పెద్దపల్లి, మంచిర్యాల, కాగజ్‌నగర్ మీదుగా సాగుతుంది. దీనివల్ల ఉత్తర తెలంగాణ జిల్లాల నుంచి తిరుపతి భక్తులతో పాటు జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, ఏపీ, కర్ణాటక వెళ్లే ప్రయా ణికులకు లబ్ధి చేకూరుతుంది. దీంతో పాటు ఇటీవల ప్రారంభమైన నాందేడ్-ధర్మవరం ఎక్స్‌ప్రెస్‌తో కలిపి పెద్దపల్లి మీదుగా తిరుపతికి ప్రయాణించే వారికి మరిన్ని రైల్వే సేవలు అందుబాటులోకి వచ్చాయి.కుమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల రైల్వే ప్రయాణికులకు, తిరుమల శ్రీవారి భక్తులకు రైల్వే శాఖ తీపి కబురు అందించింది. ఈ జిల్లాల నుంచి నేరుగా తిరుపతికి వెళ్లేందుకు వీలుగా సరికొత్త వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును అందు బాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. తిరుపతి - రక్సల్ - తిరుపతి (ట్రైన్ నంబర్లు 17433 / 17434) మధ్య నడవనున్న ఈ వీక్లీ ఎక్స్ప్రెస్‌ను ప్రారంభించనున్నారు.

# పంట కొనాలని ఆందోళన చేశారని.. భట్టి విక్రమార్క ఇలాకాలో రైతులపై కేసు నమోదు

హైదరాబాద్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నియోజకవర్గంలో రైతులపై కేసులు పెట్టారు. పంట కొనుగోలు చేయాలని ఆందోళనకు దిగినందుకు ముగ్గురు రైతులపై పోలీసులు కేసు నమోదు చేశారు.కల్లాల్లో కాంటాలు వేసిన మొక్కజొన్న బస్తాలను 55 రోజులు దాటినా ఇంకా తరలించడం లేదని ఆరోపిస్తూ రైతులు ఈ నెల 22వ తేదీన చింతకాని సొసైటీ కార్యాలయ గేటుకు శుక్రవారం తాళాలు వేసి ఆందోళన చేపట్టారు. కల్లాల్లో కాంటాలు వేసి 55 దాటినా బస్తాలను ఇంకా తరలించడం లేదని, కొందరు అధికారులు అధికార పార్టీకి చెందిన వ్యక్తులకు కొమ్ముకాస్తూ వారు చెప్పిన వారికే లారీలను పంపిస్తున్నారని ఆరోపించారు. ట్రక్ షీట్లు



ఇవ్వకుండా మిగిలిన రైతులను సొసైటీ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు వేసి ఇన్ని రోజులుగా ఇబ్బంది పడుతున్నా ఇటు ప్రభుత్వం, అటు అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. వాతావరణ పరిస్థితులు చూస్తుంటే ఎప్పుడు వర్షం వస్తుందో తెలియడం లేదని, వెంటనే ప్రభుత్వం స్పందించి సరుకును తరలించేందుకు లారీలను పంపించే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.అయితే, మొక్కజొన్న పంట కొనుగోలు చేసి, తరలించి రైతులకు న్యాయం చేయాల్సిన ప్రభుత్వం దాన్ని విస్మరించింది. ఉల్టా రైతులపైనే కేసు పెట్టింది. అధికారుల విధులకు ఆటంకం కలగించారని పొనుగోటి రత్నాకర్, సీతయ్య, ఆకుల చంద్రయ్య అనే రైతులపై కేసు నమోదు చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్.. సిట్ ముందుకు సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అనుచరుడు

హైదరాబాద్ :తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు, కొడంగల్ కాంగ్రెస్ నేత శ్రీరాం రెడ్డికి సిట్ నోటీసులు జారీ చేసింది. నేడు ఆయన బషీర్‌బాగ్ పాత సీపీ కార్యాలయంలో విచారణకు హాజరుకానున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి రాజకీయ, ఆర్థిక వ్యూహాలను తెలుసుకునేందుకు ఇంటెలిజెన్స్ అధికారులు శ్రీరాం రెడ్డి ఫోన్ ట్యాప్ చేశారనే అనుమానంతో ఈ విచారణ జరగనుంది. అధికారులు ఆయన స్టేట్‌మెంట్‌తో పాటు సాంకేతిక ఆధారాలను సేకరించనున్నారు.తెలంగాణ రాష్ట్ర రాజకీయాలను గత



కొంతకాలంగా కుదిపేస్తున్న వివాదాస్పద ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన అనుచరుడు, కొడంగల్ నియోజకవర్గ కాంగ్రెస్ కీలక నేత అయిన శ్రీరాం రెడ్డికి ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం నోటీసులు జారీ చేసింది. ఈ నోటీసుల నేపథ్యంలో నేడు ఆయన బషీర్ బాగ్‌లోని పాత పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సిట్ అధికారుల ముందు విచారణకు హాజరుకానున్నారు. ఈ పరిణామంతో ఫోన్ ట్యాపింగ్ ఉచ్చు మరికొందరు కీలక వ్యక్తుల చుట్టూ బిగుసుకునే అవకాశం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరందుకుంది.శ్రీరాం రెడ్డి కొడంగల్ నియోజక వర్గంలోని దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా సుదీర్ఘ కాలంగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గత కొన్నేళ్లుగా ఆయన సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు తిరుపతి రెడ్డికి అత్యంత నమ్మకస్తుడైన ప్రధాన అనుచరుడిగా కొనసాగుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఇంటెలిజెన్స్ విభాగం రేవంత్ రెడ్డిని ప్రధానంగా టార్గెట్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డిల వ్యక్తిగత వివరాలు వారి అంతర్గత రాజకీయ వ్యూహాలు, ప్రణాళికలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన రహస్య సమాచారాన్ని సేకరించేందుకు నాటి ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు శ్రీరాం రెడ్డి ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సిట్ ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది.ఈ నేపథ్యంలో శ్రీరాం రెడ్డి ఫోన్‌ను చేశారు.

# తెలంగాణలో భానుడి భగభగలు.. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు, వడదెబ్బతో 58 మంది మృతి

హైదరాబాద్ :తెలంగాణలో తీవ్రమైన వడగాల్పులు కొనసా గుతున్నాయి. ఆదివారం కొమురం భీం ఆసి ఫాబాద్ జిల్లా దహేగాంలో అత్యధికంగా 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గత ఏడు రోజు లుగా ఎండల తీవ్రత రికార్డు స్థాయికి చేరడంతో ఆదివారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా వ డదెబ్బకు గురై 58 మంది మరణించారు. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే అత్య ధికంగా 20 మంది ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్ సహా మెజారిటీ ప్రాంతాలు పొడిగా ఉండగా.. కొన్ని జిల్లాల్లో చెదు రుమట్నదురు వర్షాలు



కురిశాయి. రాబోయే నాలుగు రోజుల పాటు ఇదే తీవ్రత కొనసాగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.తెలంగాణలో భానుడు భగ్గమంటున్నాడు. గత వారం రోజులుగా ఎండల తీవ్రత రికార్డు స్థా యికి చేరింది. ముఖ్యంగా చేస్తున్నాయి.

# భూదాన్ స్కామ్‌లో పొలిటికల్ లింకులు ఈడీ విచారణకు హాజరైన సీనియర్ ఐఏఎస్

**హైదరాబాద్ :**తెలంగాణలో సంచలనం సృష్టించిన భూదాన్ భూముల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తీవ్ర అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్, రంగారెడ్డి జిల్లా మాజీ కలెక్టర్ అమోయ్ కుమార్ నేడు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ఎదుట విచారణకు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ గతంలోనే ఈ వ్యవహారంలో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసు విచారణలో భాగంగా ఇదివరకు 2024లోనే అమోయ్ కుమార్‌ను ఈడీ అధికారులు పలుమార్లు సుదీర్ఘంగా ప్రశ్నించి ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేశారు. తాజాగా ఈ నెల 25న వ్యక్తిగతంగా విచారణకు రావాలంటూ ఈడీ సమన్లు జారీ చేయడంతో ఆయన హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు.అమోయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో




మహేశ్వరం పరిధిలోని సుమారు 42 ఎకరాల విలువైన భూదాన్ భూములను నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారనేది ప్రధాన ఆరోపణ. ఈ భూముల బదలాయింపు ప్రక్రియలో పెద్ద మొత్తంలో అక్రమంగా నిధులు, డబ్బు చేతులు మారినట్లు బలమైన ఆధారాలు లభించాయి. ముఖ్యంగా 22-ఎ (నిషేధిత భూముల జాబితా) లో ఉన్న ఈ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రైవేట్ వ్యక్తుల పేరిట రిజిస్ట్రేషన్లు చేయించడం ద్వారా అమోయ్ కుమార్ భారీగా ఆర్థిక లబ్ధి పొందారని ఈడీ అనుమానిస్తోంది. నాడు ధరణి పోర్టల్ వేదికగా ఈ భూములకు సంబంధించి రాత్రికి రాత్రే మార్పులు చేర్పులు జరగడం, నిషేధిత జాబితాలోని భూములకు రిజిస్ట్రేషన్ పూర్తి కావడం ఆ వెంటనే కొత్త పాస్ పుస్తకాలు జారీ కావడం వంటి అంశాలపై అటు రాష్ట్ర పోలీసులు, ఇటు ఈడీ అధికారులు సంయుక్తంగా దృష్టి పెట్టారు.అమోయ్ కుమార్ హయాంలో జరిగిన సేల్ డీడ్లు 1209, 1212, 4594 లలో భారీ ఎత్తున నిబంధనల ఉల్లంఘనలు, అవకతవకలు జరిగాయని ఈడీ ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించింది. ఈ క్రమంలోనే ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. అయితే ఈ భూముల వ్యవహారం వెనుక కేవలం అధికారులే కాకుండా.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోని కొందరు కీలక పెద్దల హస్తం, పాత్ర కూడా ఉందనే ప్రచారం గట్టిగా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఈనాటి విచారణలో ఐఏఎస్ అధికారి నుంచి ఈడీ ఎలాంటి కీలక రహస్యాలు, రాజకీయ లింకులను రాబట్టబోతోంది అనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయ, ఐఏఎస్ వర్గాల్లో సస్పెన్స్‌గా మారింది.

# కేంద్ర ప్రభుత్వ వైఫల్యాల వల్లే దేశంలో ఇంధన సంక్షోభం

**హైదరాబాద్, మే 25:** ప్రధాని నరేంద్ర మోదీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లే దేశం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని.. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు (వీహెచ్) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీ భవన్‌లో సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పెట్రోల్ కొరత, విపరీతమైన ధరల పెరుగుదల, అంతర్జాతీయ పరిణామాలు, దేశ ఆర్థిక పరిస్థితిపై ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ప్రభుత్వ సలహాదారు వీ.హెచ్ మాట్లాడుతూ.. 'దేశంలో సామాన్యుడు ఎక్కడికి వెళ్లినా పెట్రోల్ బంకుల్లో 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ ఘోర వైఫల్యానికి నిదర్శనం. మోదీ నిర్ణయాల వల్ల ఆయన స్నేహితులు అంబానీ, అదానీ లాభపడుతున్నారు. ప్రధాని మోదీ నిరంతరం జపించే 'సబ్ కా సాత్-సబ్ కా వికాస్' అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోయింది. ఆచరణలో మాత్రం అది



'అందరినీ ఇబ్బంది పెట్టే' విధానంగా మారింది. యుద్ధాన్ని ఆపేందుకు మోదీ ఎందుకు ప్రయత్నం చేయలేదు? మోదీకి ట్రంప్ ఫ్రెండ్ అని అంటారు కదా ట్రంప్‌కి చెప్పి యుద్ధాన్ని ఆపవచ్చు కదా. దేశ ఆర్థిక పరిస్థితి కుంగిపోతోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరంతరం హెచ్చరిస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల్లో ఎలా గెలవాలో తెలిసిన అమిత్ షాకి ఆర్థిక సంక్షోభాన్ని ఎలా ఎదుర్కోవాలో తెలియడం లేదా?" అని అన్నారు.

# చిరంజీవి నివాసానికి టాలీవుడ్ ప్రముఖులు.. పర్సంటేజ్‌పై చర్చ..

**హైదరాబాద్, మే 25**: తెలంగాణలో సింగిల్ స్క్రీన్ థియేటర్ల మనుగడ కోసం పర్సంటేజ్ విధానం అమలు చేయాలని డిమాండ్ బలంగా వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో చిత్ర పరిశ్రమలోని నిర్మాతలు, ఎగ్జిబిటర్ల మధ్య తీవ్ర వివాదం నెలకొంది. దీనిపై చర్చించేందుకు సోమవారం జూబ్లీహిల్స్‌లోని చిరంజీవి నివాసానికి తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు, ప్రముఖ నిర్మాత కె.ఎల్. నారాయణతోపాటు ఎగ్జిబిటర్స్ చేరుకున్నారు. పర్సంటేజ్ విధానంపై చిరంజీవితో వీరు చర్చిస్తున్నారు. ఈ సమావేశంలో సునీల్ నారంగ్, బాలగోవింద్, అనుపమ్ రెడ్డి, శేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు. మరో వైపు ఫిలిం చాంబర్ సబ్ కమిటీ ఇచ్చిన సూచనలపై ఎగ్జిబిటర్లు అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే.మల్టీప్లెక్స్‌ల కన్నా తక్కువైనా పర్లేదు..



తమకు పర్సంటేజ్ ఇవ్వాలని ఎగ్జిబిటర్స్ ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. అదీకాక రామ్‌చరణ్ తేజ్ నటించిన పెద్ది చిత్రం నుంచి ఈ పర్సంటేజ్ విధానాన్ని అమలు చేయాలని ఎగ్జిబిటర్లు డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎగ్జిబిటర్లు వర్సెస్ నిర్మాతలు అన్నట్లుగా వివాదం ఏర్పడింది. మెగాస్టార్ చిరంజీవి జోక్యంతో ఈ సమస్య పరిష్కారమయ్యేనా? అనే చర్చ ప్రస్తుతం టాలీవుడ్‌లో కొనసాగుతోంది.

# జయీద్‌ఖాన్ ఉగ్ర లింక్ కేసు దర్యాప్తులో కీలక విషయాలు

**హైదరాబాద్:** జయీద్ ఖాన్ ఉగ్ర లింక్ కేసులో ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాల కోసం జయీద్ ఖాన్ ప్రయత్నించినట్లుగా తేలింది. మేడ్చల్‌లో నివాసం ఉంటున్న జయీద్ ఖాన్‌ను నిన్న అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఉగ్రవాద సంబంధిత సంస్థలను జయీద్ సంప్రదించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. విచారణలో పలు కీలక విషయాలను జయీద్ ఖాన్ వెల్లడించాడు. దేశ భద్రత సమాచారాన్ని ఐఎస్ఐకి చేరవేసినట్లు అతడు అంగీకరించినట్లుగా సమాచారం. కోల్‌కతాలో వస్త్రదుకాణంలో పని చేసి తర్వాత జయీద్‌ఖాన్ హైదరాబాద్ నగరానికి వచ్చాడు.అసలు ఎవరీ జయీద్‌ఖాన్ : యూపీలోని ఘాజియాబాద్?కు చెందిన జయీద్‌ఖాన్(22) ఈ సంవత్సరం ఫిబ్రవరిలో హైదరాబాద్ నగరానికి వచ్చి, మేడ్చల్‌లోని ఓ రెస్టారెంట్లో సర్వర్‌గా పనిచేస్తున్నాడు. ఖాళీ సమయాల్లో రీల్స్‌ను షూట్ చేస్తూ ఇన్‌స్టాలో




పోస్ట్ చేస్తుండేవాడు. బొమ్మ తుపాకులతో చేసిన వీడియోలకు నెటిజన్ల నుంచి మంచి స్పందన రావడంతో అలాంటివి మరిన్ని చిత్రీకరించాడు. సోషల్ మీడియాలో ఈ పోస్టులు గమనించిన పాక్‌లోని ఐఎస్ఐ సానుభూతి పరులు హబీబ్, రాణాహుస్సేన్, లైక్‌లతో అతనికి దగ్గరయ్యారు. వీరిద్దరికి పాక్ ఐఎస్ఐకు చెందిన షహబాద్‌తో సన్నిహిత సంబంధాలున్నాయి. అతడి నుంచి వచ్చిన ఆదేశాలతోనే సోషల్ మీడియా ద్వారా హబీబ్, రాణాహుస్సేన్‌లు జయీద్‌ఖాన్‌లో సంప్రదింపులను ప్రారంభిం చాడు. చాటింగ్ ద్వారా అతడిని రెచ్చగొట్టి, తాము చెప్పినట్లుగా చేస్తే అసలైన తుపాకులను పంపుతామని ఆశ చూపించారు.పాక్ ఉగ్రవాదులతో చాటింగ్ : సోషల్ మీడియాలో జయీద్‌ఖాన్ రీల్స్, అనుమానాస్పద కదలికలను గమనించిన నిఘా అధికారులు.. మేడ్చల్ పోలీసులను అప్రమత్తం చేశారు. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని ప్రశ్నించారు. అతడి నివాసంలో 2 నకిలీ తుపాకులు, స్మార్ట్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫోన్‌లో ఇన్‌స్టా రీల్స్, స్క్రీన్‌షాట్‌లు, వాయిస్ చాట్‌లను గుర్తించారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి నిందితుడు పాక్ ఐఎస్ఐ మద్దతుదారుల ముఠా సభ్యులు, ఉగ్రవాదులతో చాటింగ్ చేసినట్లుగా గుర్తించారు. తనకు అవకాశం ఇస్తే పాకిస్థాన్ వస్తానని చెప్పినట్లు సమాచారం. నిందితుడి ఫోన్‌ను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. న్నారు. నిందితుడికి న్యాయస్థానం 14 రోజులు జ్యూడీషియల్ రిమాండ్ విధించడంతో చర్లపల్లి జైలుకు తరలించారు.

# ఇందిరమ్మ ఇళ్లపై పిడుగు - నిర్మాణ సామగ్రిపై లబ్ధిదారులకు అధిక భారం

**హైదరాబాద్:**పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్య ంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రార ంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకం అమ లులో మొదటి నుంచి అనేక సమస్యలు ఎదు రవుతున్నాయి. నిర్మాణ సామగ్రి ధరలు పెరు గుదల ఇందిరమ్మ ఇళ్ల పురోగతికి ఆటంకం కలిగిస్తోంది. ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక, స్టీల్, ఇతర సామగ్రి ధరల పెరుగుదల లబ్ధిదారులపై అదనపు భారాన్ని మోపుతోంది. గత కొద్ది రోజులుగా ఇంధన ధరలు పెరగడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేసింది. ఇంటికి సంబంధించి ఇసుక, సిమెంట్?ను తక్కువ ధరకే సరఫరా చేస్తామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ప్రస్తుతం మార్కెట్‌లో వ్యాపారులు చెబుతున్న ధరకు, వారు తెస్తున్న సామగ్రి ధరకు తేడా లేకుండా ఒకేలా ఉంది.సామాన్యులపై అధనపు భారం :కరీంనగర్ జిల్లాలో ఇందిరమ్మ పథకం మొదటి దశ 10,860 ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. దానిలో 8,992 ఇళ్లకు మార్కింగ్ చేసి పనులు మొదలుపెట్టారు.బేస్‌మెంట్ ఫేజ్ 1,601, గోడల దశలో 981, స్లాబ్ దశలో



4,009 ఉన్నాయి. 1,057 నిర్మాణాలు పూర్తితో పాటు గృహ ప్రవేశాలు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. వీటిలో 1,898 ఇళ్ల నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం చేయాల్సి ఉంది.ఇంటి స్థలం విషయంలో కొందరు కుటుంబ సభ్యుల మధ్య వివాదం ఉండగా, మరికొందరు భూమి కొరత కారణంగా నిర్మాణాలు ప్రారంభించలేకపోయారు. నిర్మాణ సామగ్రి ధరలు పెరగకుండా సర్కారు నియంత్రణ చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు డిమాండ్ చేస్తున్నారు.ఇనుము, సిమెంట్? వంటి నిత్యావసర వస్తువుల ధరలతో పాటు ఇళ్ల నిర్మాణంలో ఉపయోగించే ఇసుక, మట్టి, కంకర, మొరం, కూలీలు, ఇంటి నిర్మాణంలో వాడే కర్రతో పాటు ఇతర సామగ్రి ధరలు ధరలు కూడా పెరుగుతుండటంతో ఇప్పుడు మారుతోంది."ఇందిరమ్మ ఇళ్లకు తక్కువ ధరకే సామగ్రి అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఆరు నెలల కిందటి కంటే ప్రస్తుతం ఎక్కువ ధరలుండటం, మేస్త్రీలు, సెంట్రింగ్ నిర్వాహకులు కూలీ ధరలు అమాం తం పెంచడంతో ఆర్థికంగా తీవ్రంగా నష్టపో వాల్సి వస్తోంది" - ఎండీ షబ్బీర్?, మల్లాపూర్ నిర్మాణ సామగ్రి కొరతే కారణం : ప్రస్తుతం ఇంధన ధరలు పెరగడంతో ఇసుక సరఫరాకు మరింత డిమాండ్? పెరిగింది. ప్రభుత్వ సరఫరా అందని పరిస్థితుల్లో ప్రైవేటుగా కొనుగోలు చేయాలంటే వేల రూపాయలు అదనంగా చెల్లించాల్సి వస్తోంది. అలాగే సిమెంట్?, ఉక్కు, ఇటుక ధరలు సామాన్య పేదలకు అందని స్థాయికి చేరాయి. గతంలో ధరల నియంత్రణ కోసం కమిటీలు ఏర్పాటు చేస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పరిమితమయ్యాయి.రుణాలు, బిల్లుల సమస్యలు : మహిళా సంఘాల ద్వారా రుణాలు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ అనేక చోట్ల క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండటంతో కాంట్రాక్టర్లు, కూలీలు ముందుకు రావడం లేదని, దీంతో లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలన్నా తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని సమాచారం.క్షేత్రస్థాయి చర్యలు అవసరం : ఇందిరమ్మ ఇళ్ల పథకం విజయం సాధించాలంటే కేవలం నిధుల విడుదల సరిపోదని ప్రజలు చెబుతున్నారు. నిర్మాణ సామగ్రిపై ధరల నియంత్రణ, ఇసుక సరఫరాకు ప్రత్యామ్నాయ మార్గాలు, రుణాల తక్షణ అమలు, అధికారులు క్షేత్రస్థాయి పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలి. అప్పుడే పేదల ఇళ్ల కల నిజమవుతుందని, లేకపోతే ఆశలతో ప్రారంభమైన ఈ పథకం నత్తనడకనే సాగే ప్రమాదం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# 'రోడ్డు, రేషన్ షాప్ సమస్యలు పరిష్కరించాలి'



**బీబీనగర్, మే 25 :** బీబీనగర్ మండలంలోని రావిపహాడ్ గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ మేడబోయిన వెంకటేష్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్తులు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. మగ్దుంపల్లి నుండి రావిపహాడ్ తండా వరకు ఉన్న ప్రధాన రహదారి గత 16 ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోక గుంతలమయంగా మారిందని తెలిపారు. రహదారి అధ్వాన్నంగా ఉండడంతో ఆర్టీసీ బస్సు గ్రామానికి రావడం లేదని చెప్పారు. రావిపహాడ్, మాదారం గ్రామాలకు చెందిన సుమారు 40 నుండి 50 మంది విద్యార్థులు ప్రతిరోజూ విద్యాభ్యాసం కోసం ప్రయాణిస్తున్నారని, బస్సు సౌకర్యం లేక ఆటోలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.80 వరకు ఖర్చవుతోందని, ఇది పేద, మధ్యతరగతి కుటుంబాలకు భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అత్యవసర సమయాల్లో అంబులెన్స్ రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. వెంటనే స్థల పరిశీలన చేసి సీసీ లేదా బీటీ రోడ్డు నిర్మించాలని కోరారు. అదేవిధంగా రావిపహాడ్, రావిపహాడ్ తండా ప్రస్తుతం వేర్వేరు గ్రామ పంచాయతీలుగా ఉన్నప్పటికీ రేషన్ షాప్ మాత్రం తండాలోనే కొనసాగుతోందని తెలిపారు. దీంతో గ్రామ ప్రజలు సుమారు 1.5 కిలోమీటర్ల దూరం వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోందన్నారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ రావిపహాడ్ గ్రామంలో కొత్త రేషన్ షాప్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బబిత బాల్‌రాజ్, రాసాల కమలమ్మ, మాజీ ఉప సర్పంచులు రాసాల శేఖర్, కొంతం భాస్కర్, కొసని వెంకటేష్, యంజాల బాల్‌రాజ్, గజ్జి మహేష్, కొసని సాయి, ఇంద్రియాల మైలారం భరత్ పాల్గొన్నారు.

# అడ్వకేట్ ఖాజా మొయినుద్దీన్ హత్య కేసులో పురోగతి

**హైదరాబాద్:** మాసబ్‌ట్యాంక్ వద్ద కారు ఢీకొన్న ఘటనలో న్యాయవాది ఖాజా మొయినుద్దీన్ మరణించిన విషయం తెలిసిందే. తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆయన శనివారం తుదిశ్వాస విడిచారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు కీలక ఆధారాలను సేకరిస్తున్నారు. బెంగళూరు హైవేపై హత్యకు ఉపయోగించిన స్కార్పియో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. భూ తగాదాలే ఈ ఘటనకు ప్రధాన కారణమని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించినట్లు తెలుస్తోంది.పోలీసుల వివరాల ప్రకారం, ఇంటి



నుంచి బయటకు వచ్చిన ఖాజా మొయినుద్దీన్‌ను నిందితులు వాహనంతో ఢీకొట్టి హత్య చేసినట్లు గుర్తించారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా స్కార్పియో వాహనాన్ని ఇటీవల స్వాధీనం చేసుకున్న పోలీసులు, ఆ కారును గతంలో విక్రయించిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, తాను ఆ వాహనాన్ని ఆరు నెలల క్రితమే అమ్మేశానని వాహన యజమాని పోలీసులకు తెలిపినట్లు సమాచారం. ప్రస్తుతం ఆ వాహనం ఎవరి వద్ద ఉందన్న దానిపై అధికారులు లోతుగా అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసుకు సంబంధించిన  కోసం కూడా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఎండ తీవ్రతతో పిట్టల్లా రాలిపోతున్న ప్రాణాలు

**హైదరాబాద్:**పట్టణం, పల్లె తేడా లేకుండా ఏదైనా సరే భా నుడి ప్రతాపంతో ప్రజలు సతమతమవుతున్నా రు. ఎండ తీవ్రతతో రికార్డు స్థాయిలో 46 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమో దవుతున్నాయి. వేడి తీవ్రతకు వృద్ధులు, మహి ళలు, పిల్లలు, రోగులు, యువత మొత్తం అల్లా డుతున్నారు. జీవనోపాధి కోసం బయటకు వెళ్లే వారి పరిస్థితి మరింత దుర్భరంగా తయారైంది. రాష్ట్రవ్యాప్తంగా మండుటెండ, వడగాల్పులు, ఉక్కపోతతో మృత్యువాత పడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. మృతి చెందిన వారిలో ఎక్కువగా పేద ప్రజలే ఉండటం కలచివేస్తుంది.వడదెబ్బ బారిన పడకుండా ఉండాలని అధికార యంత్రాంగం ప్రజలను అప్రమత్తం చేస్తుంది. ఇక పలు స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు సోషల్ మీడియాను వేదిక చేసుకుని అవగాహన



కల్పిస్తున్నారు. ప్రాణం తీస్తున్న ఎండ నుంచి అప్రమత్తతే రక్షణగా భావించాలి. ఈరోజు నుంచి రోహిణి కార్తె మొదలైంది. ఈ నేపథ్యంలో వడదెబ్బ లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఒకవేళ డీహైడ్రేషన్?కు గురై అస్వస్థతకు గురైతే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం.వడదెబ్బ లక్షణాలు : శరీరంలో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా పెరిగితే అస్వస్థతకు గురవుతారు. మన శరీరంలో సాధారణంగా 98 డిగ్రీల ఫారెన్ హీట్ స్థిరమైన ఉష్ణోగ్రత ఉంటుంది. దీని కన్నా ఇంకా ఎక్కువగా వేడి పెరిగినప్పుడు త్వరంగా నీరసించి వడదెబ్బ బారిన పడతారు. తీవ్రమైన తల నొప్పి, కళ్లు తిరగడం, విరేచనాలవడం, చెమట రాకపోవడం, తల తిప్పడం, నీరసించడం, సొమ్మసిల్లిపోవడం, వాంతులు చేసుకోవడం, లాలాజలం ఎండిపోవడం తదితర లక్షణాలు కనిపిస్తే వడదెబ్బకు గురైనట్లు భావించాలి. కొందరిలో చర్మంపై కూడా పొక్కులు పొడిచి ఎర్రబారుతుంది.కారణాలు ఇవీ : విశ్రాంతి లేకుండా నిరంతరాయంగా ఎండలో పని చేయడం, తిరగడంతో పాటు నీరు తక్కువగా సేవించడం, ఆహారం సరిగ్గా తీసుకోకపోవడం. వీటికి తోడు మత్తు పానీయాలు ఎక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగులుతుంది.ఇలా చేయండి : వడదెబ్బకు గురైన వ్యక్తిని తక్షణమే నీడ ఉన్న ప్రదేశంలోకి తీసుకెళ్లాలి. పెరిగిన అతడి శరీర ఉష్ణోగ్రత తగ్గించడానికి తడిపిన వస్త్రంతో శరీరాన్ని తుడవాలి. ద్రవ పదార్థాలు వీలైనంత మేరకు ఎక్కువసార్లు తాగించాలి. త్వరగా వేగంగా సమీప ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లి ట్రీట్‌మెంట్ అందించాలి. కలవర పెడుతున్న మరణాలు : రాష్ట్రంలో రోజుకు రెండెంకల సంఖ్యలో వడదెబ్బతో మరణించడం కలవరపెడుతుంది. వారం రోజుల నుంచి ఏకంగా 100కు పైగా మరణాలు వడదెబ్బతో సంభవించాయంటే తీవ్రత ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు.రాత్రి వేళలోనూ వేడిగా లులు : గతానికి భిన్నంగా ఇప్పుడు పగలు రాత్రి అనే తేడా ఏ మాత్రం లేదు. 24 గంటలూ వేడి ఉబ్బరపోతతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.అలసత్వం ప్రదర్శించినా ప్రాణానికి ముప్పు వాటిల్లే పరిస్థితులు ప్రస్తుతం నెలకొని ఉన్నాయి. ప్రజలను మేలుకొల్పడానికి భారత వాతావరణ శాఖ మోడ్రన్ టెక్నాలజీని వినియోగిస్తుంది.

## ఆ సంస్థకు ఈడీ నుంచి నోటీసు వచ్చింది



**విజయవాడ, మే 25 :** ఇశాన్వీ, కేశినేని డెవలపర్స్ సశీస్థలు కలిసి చేసిన రియల్ ఎస్టేట్ సంస్థకు ఈడీ అధికారుల నుంచి ఓ నోటీసు వచ్చిందని విజయవాడ పార్ల మెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలి పారు. ఆ కంపెనీకి వచ్చిన నోటీసుపై ఈనెల 27వ తేదీన వివరణ ఇస్తామని పేర్కొన్నారు. పక్క పక్క సైట్లు ఉండటంతో రాజ్ కసిరెడ్డికి సంబంధించిన ఇశాన్వీ సంస్థతో 2021లో రియల్ ఎస్టేట్ చేసేందుకు ప్రైడ్ ఇన్‌ఫ్రా సంస్థ ఏర్పాటు చేశామని ప్రస్తావించారు. ఆ సంస్థ ద్వారా రూ.35 లక్షల లావాదేవీలు జరిగాయని తెలిపారు. (సోమవారం) విజయవాడ వేదికగా కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు.రాజ్ కసిరెడ్డి సంగతి తెలిశాక 2022లోనే.. ఆ కంపెనీ నుంచి బయటకు వచ్చేశామని కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు. ఆ లావాదేవీకి సంబంధించే ఈడీ అధికారులు సమాధానం కోరుతూ నోటీసు పంపించారని వెల్లడించారు. ఆర్కిటెక్ ఫీజు కోసం చేసిన రూ.35లక్షల ట్రాన్సాక్షన్ తప్ప ఇంకేమి జరుగలేదనే విషయాన్ని ఈడీ అధికారులకు చెబుతామని తెలిపారు. ఏపీ లిక్కర్ స్కామ్‌లో తన భార్యకు నోటీసులు ఇచ్చినట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. అప్పుడు పెట్టిన కంపెనీలో తన భార్య ఓ డైరెక్టర్ మాత్రమేనని తేల్చిచెప్పారు. ఆ కంపెనీకి నోటీసు వచ్చిందే తప్ప.. తన భార్యకు ఎలాంటి నోటీసు రాలేదని ఎంపీ కేశినేని శివనాథ్ స్పష్టం చేశారు.

## అధికారంలోకి వస్తామని జగన్ అండ్ కో పగటి కలలు కంటున్నారు.. ధూళిపాళ్ల సెటైర్లు



**గుంటూరు జిల్లా, మే 25 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కులాల మధ్య చిచ్చుపెట్టడమే జగన్ అండ్ కో పని అని ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో బడుగువర్గాల పై దాడులు చేశారని ఆరోపించారు. (సోమవారం) గుంటూరు జిల్లాలో ధూళిపాళ్ల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా వ్యతిరేక చర్యలతోనే వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారని దుయ్యబట్టారు.వైసీపీ నేతల్లో మార్పు రాలేదు..ప్రజల తీర్పు చూసిన తర్వాత కూడా వైసీపీ నేతల్లో మార్పు రాలేదని ఎమ్మెల్యే ధూళిపాళ్ల ఫైర్ అయ్యారు. వివాదాలు సృష్టించి యువతను పలు కేసుల్లో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ అండ్ కో మళ్లీ అధికారంలోకి వస్తామని పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలను ధ్వంసం చేశారని ఆరోపించారు. జడ్జిలు, వాళ్ల కుటుంబసభ్యులపైనా కూడా దుష్ప్రచారం చేశారని ఆగ్రహించారు. జగన్ అండ్ కో మాట వినలేదని అనేకవందిని హత్య చేశారని ఆరోపించారు. ప్రజలు అధికారం ఇవ్వలేదనే అక్కసుతోనే ఈ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికి వెళ్లినా డ్రామాలు ఆడటమే వైసీపీ నేతలు పనిగా పెట్టుకున్నారని సెటైర్లు గుప్పించారు. ప్రభుత్వాలపై ఆధారపడి మేము వ్యాపారం చేయట్లేదు.మొక్కజొన్న రైతన్నలకు న్యాయం చేయాలని అడిగితే తప్పు లేదని.. కానీ రైతుల పేరుతో దీక్ష పెట్టి తనపై, సంగం డెయిరీపై వైసీపీ నేతలు విమర్శలు చేశారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దుయ్యబట్టారు. గత 15 ఏళ్లుగా డెయిరీ అవసరాల కోసం మొక్కజొన్న కొంటున్నామని ప్రస్తావించారు. ప్రభుత్వాలపై ఆధారపడి తాము వ్యాపారం చేయటం లేదని స్పష్టం చేశారు. మొక్కజొన్న కొనాలంటే కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మొక్కజొన్న త్వరగా కొనాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారని చెప్పుకొచ్చారు. జగన్ రాజకీయ లబ్ధి కోసం అన్నదాతలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. మహిళలను రోడ్లపైకి రెచ్చగొట్టి పంపించి వారిపై కేసులకు కారణం అయ్యారని అన్నారు. అంబటి మురళి తన రాజకీయ అవసరాల కోసం మహిళలను రెచ్చగొడుతున్నారని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఈదురుగాలులకు నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు



**బాపట్ల :**ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పు లు జరుగుతున్నాయి. రాష్ట్రమంతా భానుడి భగ భగలకు మండిపోతుంటే మరికొన్ని ప్రాం తాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. బాపట్ల జిల్లాలో తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాని కి కొన్ని ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరి గాయి. భారీగా వర్షం కురవడంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. బాపట్ల జిల్లాలోని అమృతలూరులో ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన అకాల వర్షం బీభత్సం సృష్టించింది. దాంతో గ్రామదేవత ఆలయ ప్రాంగణంలోని వేపచెట్టు ఈదురు గాలులకు విరిగిపోయి విద్యుత్తు లైన్లు, తెనాలి చెరుకుపల్లి అర్అం డ్ బీ రోడ్డుపై పడింది. మూడు స్తంభాలు నేలమట్టమయ్యాయి. విద్యుత్ తీగలు సైతం తెగిపోయాయి.అస్తవ్యస్తమైన విద్యుత్ వ్యవస్థ: ఫలితంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చెట్టు, విద్యుత్తు స్తంభాలు రోడ్డుపై అడ్డంగా పడడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామస్థులు వాహనాలను విద్యుత్తు శాఖ సిబ్బంది వేరే మార్గంలో మళ్లించారు. రహదారిపై అడ్డుగా పడిన విద్యుత్తు లైన్లు, స్తంభాలు, చెట్టును తొలగించే పనిలో నిమగ్నమయ్యారు. ఫలితంగా గ్రామంలో అంధకారం నెలకొంది.పరిస్థితిపై ఆరా తీసిన మంత్రి గొట్టిపాటి: రాష్ట్రంలో కురిసిన భారీ వర్షం, ఈదురుగాలుల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన పరిస్థితిపై విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయి అధికారులతో ఫోన్?లో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. గాలుల తీవ్రతకు చెట్లు, డిస్‌ప్లే హోర్డింగ్లు విరిగి విద్యుత్ స్తంభాలపై పడటంతోనే సరఫరా నిలిచిపోయిం దని అధికారులు మంత్రికి వివరించారు. ఎక్కడికక్కడ లైన్లను క్లియర్ చేస్తూ పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. సరఫరాను పునరుద్ధరించాలని స్పష్టం: వినియోగదారులకు ఇబ్బంది కలగకుండా విద్యుత్ పునరుద్ధరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. ఎక్కడా ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా, సిబ్బంది భద్రతను చూసుకుంటూ పనులు ముగించాలని సూచించారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి వీలైనంత త్వరగా అన్ని ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఈ సందర్భంగా మంత్రి రవికుమార్ అధికారులకు స్పష్టం చేశారు.కర్నూలు జిల్లాలో సైతం: కర్నూలులో వీచిన ఈదురు గాలులకు విద్యుత్ స్తంభాలు చెట్లు నేలకొరిగాయి. కర్నూలు కలెక్టర్ కార్యాలయం ఆవరణలో పలు భారీ చెట్లు కూలిపోయాయి. ఫలితంగా విద్యుత్ వ్యవస్థ?కు తీవ్ర అంతరాయం కలిగింది. కూలిన చెట్లు కారు, ద్విచక్ర వాహనాలపై పడ్డాయి. కలెక్టర్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రం, చలువ పందిరి సైతం పూర్తిగా దెబ్బతిన్నాయి.

## తిరుపతి వెటర్నరీ వర్సిటీలో చిరుత సంచారంపై డిప్యూటీ సీఎం ఆరా



**అమరావతి, మే 25:** తిరుపతి శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలో చిరుత సంచారంపై ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ ఆరా తీశారు. ప్రస్తుతం చిరుత ఎక్కడ ఉంది? పట్టుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశాల పై అటవీ శాఖ ఉన్నతాధికారులతో రాజమండ్రి నుంచి పవన్ ఫోన్‌లో సమీక్షించారు. చిరుత ప్రస్తుతం గదిలో నక్కి ఉందని.. సిబ్బంది ఇప్పటికే ఆ ప్రదేశానికి చేరుకున్నట్టు అధికారులు తెలిపారు. నిర్దేశిత మార్గదర్శకా లకు అనుగుణంగా అప్రమత్తంగా వ్యవహరించాలని, చిరుతకు ఎలాంటి హాని కలగకుండా సురక్షితంగా పట్టుకుని తిరిగి అటవీ ప్రాంతంలో విడిచిపెట్టేందుకు తక్షణం చర్యలు చేపట్టాలని పవన్ దిశానిర్దేశం చేశారు.జూ సిబ్బంది సహకారం తీసుకోవాలని డిప్యూటీ సీఎం సూచించారు. రెస్క్యూ సందర్భంగా విద్యార్థులు, విశ్వవిద్యాలయం సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. చిరుత సంచారంపై ప్రజలు ఎలాంటి ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎంవో సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

## చేతికొచ్చిన పంటలను నాశనం చేసిన ఏనుగులు




**తిరుపతి జిల్లా, మే 25:** యర్రావారిపాలెం మండలంలో ఏనుగుల గుంపు హల్‌చల్ చేసింది. కూరపర్తివారిపల్లి, నెరబైలు, మడిచెరు వు అటవీ సమీపంలోని మామిడి తోటలు, టెంకాయ, వరి పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. నేడు, రేపో మామిడి కాయలను మండీలకు తరలించే సమయంలో ఈ విధంగా ఏనుగులు నష్టం కలిగించడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చేతికొచ్చిన పంటను ఏనుగులు ధ్వంసం చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.గడిచిన 4 నెలల కాలంలో సుమారు 60% వరకు అన్ని పంటలను ఏనుగులు ధ్వంసం చేశాయి. ఏనుగుల గుంపు ఇలా పంటలను నాశనం చేస్తూ నష్టం కలిగిస్తూ పోతే తమకు చావే శరణ్యమంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు. ఏనుగుల గుంపు నుంచి తమ పొలాలను కాపాడే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఫారెస్ట్ అధికారులను రైతులు కోరారు.

## ఈ ఏడాది 5 లక్షల డ్వాక్రా మహిళలను ఎంటర్ ప్రెన్యూర్లుగా మారుస్తాం: సీఎం చంద్రబాబు




**అమరావతి:** ఓ చిన్న ఆలోచనను పెద్ద పరిశ్రమగా మార్చే అవకాశం ఎంఎస్ఎంఈలకు మాత్రమే ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపా రు. దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ ఉద్యోగాలు కల్పిస్తున్న రంగం ఇదేనని అన్నారు. ఏపీలో వనరులు వినియోగించుకునేలా ఎంఎస్ఎంఈలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎంఎస్ఎంఈ పాలసీతోపాటు ప్రైవేటు పారిశ్రామిక పార్కుల పాలసీలు తీసుకువచ్చా మని సీఎం వెల్లడించారు. ఈ సమ్మిట్ ద్వారా స్టార్టప్‌లు, పారిశ్రామిక యూనిట్‌లు, నిపుణు లు, బ్యాంకులు ఒకే వేదిక పైకి వచ్చాయ న్నారు. వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద పెద్ద ఎత్తున పారిశ్రామిక యూనిట్‌లు ఏర్పాటు కావాలని సీఎం సూచించారు.500 కోట్ల మేర పారిశ్రామిక ప్రోత్సాహకాలు కూడా ఇప్పటికే విడుదల చేశామన్నారు. 200 కోట్లతో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కూడా ప్రారంభిస్తున్నాని చంద్రబాబు తెలిపారు. ప్రతీ నియోజక వర్గంలో ఒక ఏంఎస్ఎంఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. శంకుస్థాపన చేసిన 38 పార్కులతో పాటు వంద పార్కులకు ఇప్పటికే శంకుస్థాపన చేశామన్నారు. ఎలాంటి వివాదాలు లేకుండా ఈ పారిశ్రామిక పార్కులకు భూములు ఇచ్చిన రైతులకు చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ప్రైవేటు పారిశ్రామిక పార్కులకు కూడా ఇన్సెంటివ్స్ ఇస్తామన్నారు.మహిళల సంఘాల వద్ద 28 వేల కోట్ల కార్పస్ ఫండ్ : శ్రీసిటీ విజయవంతమైన పారిశ్రామిక పార్క్ అని అన్నారు. 28 వేల కోట్ల కార్పస్ ఫండ్ డ్వాక్రా మహిళల సంఘాల వద్ద ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ ఏడాది 5 లక్షల మంది డ్వాక్రా సంఘాల మహిళలను ఎంటర్ ప్రెన్యూర్లుగా మారుస్తామన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా స్టార్టప్‌లను ప్రోత్సహిస్తామన్నారు. ఏపీ నుంచి వంద యునికార్న్ సంస్థలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చేది నాలెడ్జ్ ఎకానమీ దీనిని అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. విలేజ్ టు గ్లోబల్ మార్కెట్ అనేది తమ ప్రభుత్వ నినాదమన్నారు. ఒక పరిశ్రమ వ్యర్థాలు మరో పరిశ్రమకు ముడి సరుకుగా మారుతుందన్నారు. సర్క్యులర్ ఎకానమీ వ్యవస్థ, ఎంఎస్ఎంఈ ఎకో సిస్టమ్ తయారు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. అంతకుముందు విజయవాడ గ్రోత్ సమ్మిట్ 2026లో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు. లోని వివిధ స్టార్టప్అంతకుముందు విజయవాడ గ్రోత్ సమ్మిట్ సంస్థలు రూపొందించిన టెక్నాలజీ ఎనేబుల్డ్ హ్యాండ్, వీరపనేని గూడెంలో డిఫెన్స్ ఉత్పత్తుల, మచిలీపట్నంలోని బీహెచ్ఈఎల్ తయారు చేసిన ఎలక్ట్రికల్ ఉత్పత్తులను సీఎం తిలకించారు. డ్రోన్ బోట్స్ సహా గిరిజనులు సాగు చేస్తోన్న కొండ చీపురు గడ్డి ఉత్పత్తులను ఆయన పరిశీలించారు.

## 'చంద్రబాబూ.. లోకేశ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించి, సీబీఐ విచారణ కోరండి'



ఏపీ ప్రభుత్వం గతేడాది నిర్వహించిన మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగార్థులను దగా చేసిందని వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు. మీరు నిర్వహించింది మెగా డీఎస్సీనా లేదా ఉద్యోగార్థులను మోసం చేసిన దగా డీఎస్సీనా? అని జగన్ ప్రశ్నించారు. పరీక్ష నిర్వహణలో పారదర్శకత ఎక్కడ ఉందని నిలదీశారు.తమ హయాంలో ఇచ్చిన డీఎస్సీ నోటిఫికేషన్‌ను రద్దు చేసి.. ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేసి మళ్లీ కొత్త నోటిఫికేషన్ ఇచ్చారని.. దాన్ని పబ్లిసిటీ కోసం వాడుకున్నారని జగన్ ఆరోపించారు. పేపర్లు లీక్ చేయడం, డేటా డిలీట్ చేయడం, మెరిట్ లిస్ట్ మాయం చేయడం లాంటి పనుల ద్వారా ఉద్యోగార్థులకు ద్రోహం చేయలేదా? అని ప్రశ్నించారు. మీ సుపుత్రుడి శాఖలో లీకులతో సాగిన డార్క్ ఆపరేషన్‌ను ఎందుకు దాచి పెడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుణ్ని జగన్ ప్రశ్నించారు. మెగా డీఎస్సీ.. మెగా లీక్... మెగా అవినీతికి బాధ్యత వహిస్తూ లోకేశ్‌ను విద్యాశాఖ మంత్రి పదవి నుంచి తప్పించాలని.. వెంటనే సీబీఐ దర్యాప్తు కోరాలని డిమాండ్ చేశారు. పరీక్షలో ప్రతిభ చూపిన అభ్యర్థులకు న్యాయం చేయాలన్నారు.డీఎస్సీ పరీక్ష నిర్వహణలో చురుగ్గా పాల్గొన్న ఎస్ఈఆర్టీ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి డీఎస్సీలో ఫస్ట్ ర్యాంక్ ఎలా వచ్చిందని జగన్ ప్రశ్నించారు. వివరాలను డేటా బేస్ నుంచి ఎందుకు తొలగించారు? మెరిట్ లిస్టులను ఎందుకు దాచిపెట్టారు? టాపర్ల వివరాలను ఎందుకు తొలగించారని ప్రశ్నలు గుప్పించారు.కలెక్టర్ ఆఫీసుల్లో ఎంపికైన వారి జాబితాలు పెట్టకుండా.. నేరుగా ఎంపికైన వారికే మెసేజ్‌లు ఎందుకు పంపించారని జగన్ ప్రశ్నించారు. రూ.15 లక్షలకు స్పోర్ట్స్ కోటా పోస్టులను అమ్ముకున్నారు అన్నట్టుగా జగన్ తన ఎక్స్ పోస్టులో రాసుకొచ్చారు. ఎప్పుడూ క్రీడా మైదానంలో అడుగుపెట్టని వాళ్లకు కూడా ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన మాట వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలోని 16 వేలకుపైగా టీచర్ ఉద్యోగాలను భర్తీ చేయడానికి గత ఏడాది ఏప్రిల్‌లో డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. గత ఏడాది జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు నిర్వహించారు. అయితే డీఎస్సీ నియామకాల్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిందనిచంద్రబాబు నాయుడు ప్రభుత్వం అవకతవక వైసీపీ అధినేత జగన్ ఆరోపిస్తున్నారు. వెంటనే లోకేశ్‌ను మంత్రి పదవి నుంచి తప్పించి, సీబీఐతో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.టెట్ కన్వీనర్‌గా ఉన్న అధికారి డీఎస్సీ ఎగ్జామ్ కన్వీనర్ అయినప్పటికీ.. అకస్మాత్తుగా టెట్ కన్వీనర్‌ను తొలగించి విద్యాశాఖలోని జాయింట్ కమిషనర్‌ను డీఎస్సీ కన్వీనర్‌గా ఎందుకు నియమించారని జగన్ ప్రశ్నించారు. దీని వెనుక మతలబు ఏంటో చెప్పాలన్నారు. చంద్రబాబు నాయుడికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా.. ప్రతిభ చూపిన అభ్యర్థులకు న్యాయం చేయాలని జగన్ సూచించారు.

## ఆయిల్ కంపెనీల తీరుపై పెట్రోల్ బంక్ యజమానుల ఆగ్రహం



**విజయవాడ, మే 25:** ఆయిల్ కంపెనీల తీరుపై విజయవాడలోని పెట్రోల్ బంక్ యజమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజులుగా పెట్రోల్, డీజిల్ సరఫరా చేయకపోవడంపై అభ్యంతరం తెలిపారు. బంక్ యజమానులు తెలిపిన వివరాల ప్రకారం.. ధరలు పెరుగుతాయన్న సమాచారం మేరకు ముందుగానే ఆర్డర్లు ఇచ్చినా.. ఆయిల్ కంపెనీలు సరఫరా చేయలేదని ఆరోపించారు. దీంతో ఇప్పుడు పెరిగిన ధరల ప్రకారమే కొనుగోలు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయిల్ కంపెనీల వల్ల నష్టపోయామని బంక్ యజమానులు వాపోయారు. దీనిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, ఆయిల్ కంపెనీలపై తగిన చర్యలు తీసుకోవాలని పెట్రోల్ బంక్ యజమానులు విజ్ఞప్తి చేశారు.దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలు మరోసారి పెరిగాయి. ఇప్పటికే మూడు సార్లు ధరలను పెంచిన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు వరుసగా నాలుగో సారి ధరలను పెంచేశాయి. పెరిగిన ధరల ప్రకారం హైదరాబాద్‌లో లీటర్ పెట్రోల్ ధర రూ.115.69కి , లీటర్ డీజిల్ ధర రూ.103.82కి చేరుకుంది. విజయవాడలోను లీటర్ పెట్రోల్ ధర రూ.117.75కి చేరగా.. లీటర్ డీజిల్ ధర రూ.105.43కు చేరుకుంది.

# పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్ ఆశలు ఆవిరి.




ఐపీఎల్ 2026 సీజన్ లీగ్ మ్యాచ్‌లు ముగిసే సమయానికి ఊహించని మలుపులు చోటుచేసుకున్నాయి. వరుసగా రెండోసారి ప్లేఆఫ్స్ చేరి తీరాలని పట్టుదలగా ఉన్న పంజాబ్ కింగ్స్ ఆశలు ఆఖరి నిమిషంలో గల్లంతయ్యాయి. గత సీజన్‌లో కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఏకంగా 11 ఏళ్ల తర్వాత ప్లేఆఫ్స్‌తో పాటు ఫైనల్ చేరిన పంజాబ్, ఈసారి కూడా అదే రేంజ్‌లో టోర్నీని ప్రారంభించింది. కానీ విధి ఆడిన వింత నాటకంలో కేవలం ఒక్క పాయింట్ తేడాతో ప్లేఆఫ్స్ బెర్త్‌ను కోల్పోయింది. సరిగ్గా పంజాబ్ జట్టు టోర్నీ నుంచి అవుట్ అవ్వగానే.. గతంలో శ్రేయస్ అయ్యర్ సోదరి శ్రేష్ఠ అయ్యర్ సోషల్ మీడియాలో పెట్టిన ఒక వీడియో మళ్లీ తెరపైకి వచ్చింది. నాడు ఆమె చేసిన వెటకారం, నేడు పంజాబ్ జట్టుకే శాపం అయి కూర్చుంది.

ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభమైన మొదటి నెల రోజులు పంజాబ్ కింగ్స్ ఆడిన ఆట చూసి మిగతా జట్లు వణికిపోయాయి. టోర్నీలో ఆడిన మొదటి 7 మ్యాచ్‌ల్లో ఒక్కటి కూడా పంజాబే. ఆ 7 మ్యాచ్‌ల్లో 6 మ్యాచ్‌లను క్లీన్‌గా గెలిచిన పంజాబ్.. గెలవలేకపోయిన ఏకైక మ్యాచ్ కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=)తో జరగాల్సింది. ఆ మ్యాచ్‌కు వరుణ దేవుడు అడ్డుపడటంతో మ్యాచ్ రద్దయింది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ (1-1 పాయింట్) కేటాయించారు. అప్పట్లో పంజాబ్ ఉన్న ఫామ్‌కు ఆ మ్యాచ్ జరిగి ఉంటే కచ్చితంగా గెలిచేదనే నమ్మకం అందరిలోనూ ఉండింది.

కోల్‌కతాతో మ్యాచ్ రద్దయి రెండు జట్లకు ఒక్కో పాయింట్ రాగానే, శ్రేయస్ అయ్యర్ సోదరి శ్రేష్ఠ అయ్యర్ పంజాబ్ సపోర్టర్లతో కలిసి ఒక సరదా వీడియో చేసింది. ఆ సీజన్ ఆరంభంలో కేకేఆర్ ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ ఘోరంగా ఓడిపోయి కనీసం ఖాతా కూడా తెరవలేదు. పంజాబ్‌తో మ్యాచ్ రద్దు కావడం వల్లే కేకేఆర్‌కు మొదటి పాయింట్ దక్కింది. దీంతో శ్రేష్ఠ అయ్యర్ తన స్నేహితులతో కలిసి డాన్స్ చేస్తూ "ఆ ఒక్క పాయింట్‌ను కేకేఆర్‌కు మేమే దానం చేశాం" అంటూ ఇన్ స్టాలో కేకేఆర్ జట్టును విపరీతంగా ట్రోల్ చేసింది. అప్పట్లో ఈ వీడియోపై తీవ్ర విమర్శలు రావడంతో ఆమె డిలీట్ చేసింది. కానీ ఇప్పుడు పంజాబ్ సరిగ్గా ఆ ఒక్క పాయింట్ వల్లే ప్లేఆఫ్స్ రేసు నుంచి తప్పుకోవడంతో, నెటిజన్లు ఆ పాత వీడియోను బయటకు తీసి శ్రేష్ఠ అయ్యర్, పంజాబ్ కింగ్స్‌ను ఓ రేంజ్‌లో ఆడుకుంటున్నారు.

## పేరులో పొరపాటు.. కట్‌చేస్తే.. డ్రెస్సింగ్ రూంలో నవ్వులు పూయించిన ఛోటా ప్యాకెట్..




హైదరాబాద్‌లోని ఉప్పల్ మైదానంలో మే 22న జరిగిన లీగ్ చివరి మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ (ూ=ు) బ్యాటర్లు చెలరేగిపోయారు. మొదట బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 255 పరుగుల భారీ స్కోరు బోర్డుపై ఉంచింది. అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్‌లతో పాటు ఇషాన్ కిషన్ కేవలం 46 బంతుల్లోనే 79 పరుగులతో మెరుపు హాఫ్ సెంచరీ సాధించాడు. ట్రావిస్ హెడ్, నితీష్ కుమార్ రెడ్డి కూడా కీలక ఇన్నింగ్స్ ఆడటంతో బెంగళూరు (=జదీ) ముందు భారీ లక్ష్యం నమోదైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు 200 పరుగులకే పరిమితం కావడంతో, హైదరాబాద్ 55 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి లీగ్ దశను విజయంతో ముగించింది.

డ్రెస్సింగ్ రూమ్‌లో అసలు కథ.. కిషన్ అనుకున్నదొక్కటి, అయినదొక్కటి..!మ్యాచ్ ముగిసిన అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ డ్రెస్సింగ్ రూమ్‌లో ఆనాటి మ్యాచ్ అత్యుత్తమ ప్రదర్శనకారుడికి ఇచ్చే అవార్డు వేడుక జరిగింది. తాను ఆడిన మెరుపు ఇన్నింగ్స్‌కుగానూ ఆ అవార్డు తనకే దక్కుతుందని ఇషాన్ కిషన్ పూర్తి నమ్మకంతో ఉన్నాడు. కోచింగ్ సిబ్బందిలో ఒకరు విజేత పేరును ప్రకటిస్తూ 'ఇషాన్...' అని పిలవగానే, కిషన్ ఎంతో గర్వంగా, నమ్మకంతో సీట్లోంచి లేచి నిలబడ్డాడు. కానీ అక్కడే అసలైన ట్విస్ట్ ఎదురైంది.కోచింగ్ స్టాఫ్ పిలిచింది ఇషాన్ కిషన్‌ను కాదు, జట్టులోని మరో ఆటగాడు 'ఈషాన్ మలింగ'ను. ఇద్దరి పేర్ల ఉచ్చారణ ఒకేలా ఉండటంతో కిషన్ పొరబడ్డాడు. అసలు విషయం అర్థం కావడంతో ఇషాన్ కిషన్ సిగ్గుతో ముఖం దాచుకుంటూ మళ్లీ సీట్లో కూలబడ్డాడు. అతని ముఖకవళికలు చూసిన డ్రెస్సింగ్ రూమ్‌లోని మిగతా ఆటగాళ్లు, సిబ్బంది ఒక్కసారిగా పెద్ద పెట్టున నవ్వుతూ సందడి చేశారు.ఇషాన్ కిషన్ బ్యాట్‌తో అద్భుతం చేసినప్పటికీ, బౌలింగ్‌లో ఈషాన్ మలింగ కీలకమైన పాత్ర పోషించాడు. భారీ స్కోర్లు నమోదవుతున్న ఈ మ్యాచ్‌లో మలింగ తన 4 ఓవర్లలో కేవలం 33 పరుగులు మాత్రమే ఇచ్చి వెంకటేష్ అయ్యర్, దేవదత్ పడిక్కల్ లాంటి ఇద్దరు ముఖ్యమైన బ్యాటర్ల వికెట్లు పడగొట్టాడు.

## 15 ఏళ్ల వయసులో హిస్టారికల్ రికార్డు



ఐపీఎల్ 2026 సీజన్‌లో ప్రతి మ్యాచ్ ఒక కొత్త రికార్డుకు వేదికవుతోంది. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ (==) జట్టుకు ఆడుతున్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఈ సీజన్ అంతటా తన బ్యాటింగ్‌తో అందరినీ ఆశ్చర్యపరిచాడు. అయితే మే 24న ముంబై ఇండియన్స్‌తో వాంఖడే స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో వైభవ్ బ్యాట్‌తో కాకుండా, తన ఫీల్డింగ్ విన్యాసంతో ఒక అరుదైన ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకు కేవలం ఇంపాక్ట్ ప్లేయర్‌గా మాత్రమే వచ్చి వెళ్లే ఈ లెఫ్ట్ హ్యాండ్ ఓపెనర్, ఈ మ్యాచ్‌లో మాత్రం పూర్తి స్థాయి ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడే అవకాశం దక్కించుకుని దుమ్మురేపాడు.ఈ సీజన్ అంతటా వైభవ్ సూర్యవంశీ కేవలం రాజస్థాన్ రాయల్స్ బ్యాటింగ్ చేసేటప్పుడు మాత్రమే ఓపెనర్‌గా క్రీజులోకి వచ్చేవాడు. ఆ తర్వాత ఫీల్డింగ్ సమయానికి అతని స్థానంలో ఒక అదనపు బౌలర్‌ను ఇంపాక్ట్ సబ్‌స్టిట్యూట్‌గా జట్టులోకి తెచ్చేవారు. దీనికి ప్రధాన కారణం 15 ఏళ్ల వయసున్న వైభవ్, శారీరకంగా కొంచెం లావుగా ఉండటమే. క్రీజులో రన్స్ తీసేటప్పుడు చురుగ్గానే ఉన్నా.. ఫీల్డింగ్‌లో బౌండరీలు ఆపడానికి, డైవ్‌లు కొట్టడానికి అతను అంతగా ఫిట్‌గా లేడని రాజస్థాన్ రాయల్స్ మేనేజ్‌మెంట్ భావించింది. అందుకే అతనిపై విమర్శలు కూడా వచ్చాయి. కానీ, ముంబైతో జరిగిన లీగ్ చివరి మ్యాచ్‌లో మేనేజ్‌మెంట్ నమ్మకం ఉంచి అతనికి ఫీల్డింగ్ చేసే ఛాన్స్ ఇచ్చింది.ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్ నాల్గో ఓవర్లో నెంద్రే బర్గర్ వేసిన రెండో బంతిని ముంబై బ్యాటర్ ర్యాన్ రికెల్టన్

# రుణాలు తీసుకున్న వారికి బిగ్ రిలీఫ్.. లోన్ రికవరి ఏజెంట్ల ఆటలు ఇక సాగవు..




బ్యాంకు నుంచి రుణం తీసుకున్న తర్వాత ఏజెంట్ల నుంచి తరచూ వచ్చే ఫోన్ కాల్స్‌తో మీరు ఆందోళన చెందుతున్నారా? ఇప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణగ్రహీతలకు ఊరటనిచ్చింది. ఇటీవల రుణ వసూలు పేరుతో వినియోగదారులు దుర్భాష, మానసిక వేధింపులు, శారీరక హింసకు గురైన అనేక ఘటనలు వెలుగులోకి వచ్చాయి. వసూలు ఏజెంట్లు, బ్యాంకు ఉద్యోగుల ఈ ప్రవర్తనను అరికట్టేందుకు ఆర్‌బిఐ ఇప్పుడు ఒక కొత్త ముసాయిదా నియమావళిని విడుదల చేసింది. ఈ కొత్త నిబంధనలో ఏముంది?

ఏజెంట్లు బలాన్ని ఉపయోగించలేరు:రుణ వసూళ్లలో పాల్గొనే రికవరీ ఏజెంట్ల కోసం ఆర్‌బిఐ కఠినమైన నిబంధనలను రూపొందించింది. రుణగ్రహీతనే కాకుండా వారి హామీదారు, బంధువులు లేదా స్నేహితులను శారీరకంగా లేదా మానసికంగా బెదిరించడం. గుర్తు తెలియని నంబర్ల నుండి బెదిరింపు కాల్స్ చేయడం, ఎవరినైనా అవమానించడం లేదా వాటి రికార్డింగ్‌లను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం వంటివి "బలవంతపు/కఠినమైన పద్ధతులు"గా పరిగణించనున్నట్లు కేంద్ర బ్యాంకు స్పష్టం చేసింది. ఇటువంటి చర్యలన్నింటినీ చట్టవిరుద్ధంగా ప్రకటించారు.ఏజెంట్ల పోలీసు ధృవీకరణ తప్పనిసరి:బ్యాంకులు తరచుగా ఎలాంటి సరైన ధృవీకరణ లేకుండా స్థానిక ప్రజలను రుణ వసూలు ఏజెంట్లుగా నియమించుకుంటాయి. ఏజెంట్లు వినియోగదారులను పదేపదే బెదిరించిన, వారిపై శారీరకంగా దాడి చేసిన కేసులు కూడా చాలా ఉన్నాయి. రిజర్వ్ బ్యాంక్ కొత్త ముసాయిదా నిబంధనల ప్రకారం.. రికవరీ ఏజెంట్లందరికీ పోలీసు వెరిఫికేషన్ తప్పనిసరి చేసింది. నేర చరిత్ర లేదా నేర ప్రవృత్తి ఉన్న వ్యక్తులు రుణ వసూలు ప్రక్రియలో పాల్గొనడానికి వీలు లేదు.×

సర్టిఫికేట్, గుర్తింపు కార్డు తప్పనిసరి:రుణ వసూలు ఏజెంట్లందరూ ఐఐబిఎఫ్ (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్) నుండి చెల్లుబాటు అయ్యే ధృవీకరణ పత్రాన్ని కలిగి ఉండటాన్ని ఆర్‌బిఐ తప్పనిసరి చేసింది. అలాగే ఏజెంట్ రుణగ్రహీత ఇంటికి వెళ్ళినప్పుడల్లా, అతను ఏజెన్సీ జారీ చేసిన గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుంది. ఒకవేళ ఏజెంట్ రుణ వసూలు గురించి కస్టమర్‌తో మాట్లాడితే అతను ఏజెన్సీ గుర్తింపు కార్డు, బ్యాంకు నుండి అధికారిక అధికార పత్రం (లేదా అనుమతి పత్రం), వసూలు నోటీసు కాపీని చూపించాల్సి ఉంటుంది. కస్టమర్ ఇంటికి వెళ్ళడానికి కనీసం ఒక రోజు ముందుగానే ఈ విషయం గురించి కస్టమర్‌కు తెలియజేయడం తప్పనిసరి చేసింది.

## ప్రపంచమంతా అల్లకల్లోలమైనా.. బలంగా ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ! కారణం అదే!




పశ్చిమ ఆసియా సంఘర్షణ ప్రభావంపై మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ విడుదల చేసిన తాజా నివేదిక భారత ఆర్థిక వ్యవస్థకు మిశ్రమ సంకేతాలను ఇస్తోంది. ఒకవైపు సరఫరా వైపు షాక్‌లు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరుగుతుండగా, మరోవైపు దేశీయ డిమాండ్, ప్రభుత్వ పెట్టుబడులు ఆర్థిక వ్యవస్థకు బలమైన రక్షణగా నిలుస్తున్నాయని నివేదిక స్పష్టం చేసింది. ప్రధానంగా వెస్ట్ ఏసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు చమురు, ఎరువుల సరఫరాను ప్రభావితం చేసే ప్రమాదం ఉంది. దీని వల్ల ద్రవ్యోల్బణం, వాణిజ్య లోటు, కరెంట్ అకౌంట్ లోటు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పెట్రోలియం దిగుమతులపై అధికంగా ఆధారపడే భారతదేశానికి ఇది ఒక కీలక సవాలు.ఇక వాతావరణ పరిస్థితులు కూడా మరో ప్రమాదంగా కనిపిస్తున్నాయి. ప్రభావంతో ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు బలహీనపడే అవకాశం ఉందని అంచనా. తక్కువ వర్షపాతం వ్యవసాయ ఉత్పత్తిని దెబ్బతీసి, ఆహార ద్రవ్యోల్బణాన్ని పెంచవచ్చు. అయితే ఈ ప్రతికూలతల మధ్య కూడా భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉందని నివేదిక చెబుతోంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి 7--7.4 శాతం వృద్ధి అంచనా వేయబడగా, 2025-26లో ఇది 7.6 శాతంగా ఉండొచ్చని అంచనా. బ్యాంకింగ్ వ్యవస్థలో మూలధన సమృద్ధి, మంచి ఆస్తి నాణ్యత, సరిపడ ద్రవ్యత వంటి అంశాలు ఆర్థిక స్థిరత్వాన్ని నిలబెట్టే కీలక బలాలు.ప్రభుత్వం కూడా ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ఎరువుల ఉత్పత్తికి గ్యాస్ సరఫరా పెంపు, కస్టమ్స్ సుంకాల మినహాయింపు, ఖరీఫ్ సీజన్‌కు సబ్సిడీల పెంపు వంటి నిర్ణయాలు వ్యయ ఒత్తిళ్లను తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే =దీ× ద్రవ్యతను సమర్థంగా నిర్వహించేందుకు సిద్ధంగా ఉంది. ఇంకా ఒక సానుకూల అంశం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (ఖీూలు). ఇవి భారత ఎగుమతులను పెంచి, గ్లోబల్ సప్లై చైన్‌లో దేశ స్థానం బలోపేతం చేయగలవు. ప్రపంచ అస్థిరతను ఒక అవకాశంగా మార్చుకునే సామర్థ్యం భారత్‌కు ఉందని నివేదిక పేర్కొంది.

## బ్యాంక్ అకౌంట్ ఉన్నవాళ్లకు గుడ్ న్యూస్.. ఆర్బీఐ కీలక ఆదేశాలు.. ఇక ఆ బాధ ఉండ




డిజిటల్ బ్యాంకింగ్ యుగంలో మన చేతిలో మొబైల్ ఉంటే చాలు.. బ్యాంకింగ్ పనులన్నీ చిటికెలో పూర్తవుతాయి. అయితే ఈ సౌలభ్యంతో పాటు కొన్ని ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా బ్యాంక్ యాప్‌లు, వెబ్‌సైట్ల రూపకల్పనలో వినియోగదారులను తప్పుదారి పట్టించే డార్క్ ప్యాటర్న్‌ పట్ల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి మోసపూరిత విధానాలకు స్వస్తి పలకాలని బ్యాంకులకు గడువు విధించింది.ఏమిటీ డార్క్ ప్యాటర్న్‌బ్యాంకింగ్ సేవలను వాడుకునేటప్పుడు మనకు తెలియకుండానే అదనపు ఛార్జీలు పడటం, అవసరం లేని ఇన్సూరెన్స్ లేదా సర్వీసులను పదేపదే పాప్ అప్‌ల ద్వారా చూపించడం, క్లిష్టమైన నిబంధనలతో గందరగోళానికి గురిచేయడం వంటి వాటిని డార్క్ ప్యాటర్న్‌ అంటారు. ఇవి వినియోగదారులను తప్పుదోవ పట్టించి, డబ్బులు ఖర్చు పెట్టేలా చేస్తాయి.ఆర్‌బీఐ కీలక ఆదేశాలు.. 2026 జూలై డెడ్ లైన్‌వినియోగదారుల ప్రయోజనాలను రక్షించడానికి ఆర్‌బీఐ రెస్పాన్సిబుల్ బిజినెస్ కండక్ట్ అమెండ్మెంట్ డైరెక్షన్ 2026 ముసాయిదా మార్గదర్శకాలను విడుదల చేసింది.బ్యాంకులు తమ వెబ్‌సైట్లు, మొబైల్ యాప్‌లలో ఉన్న అన్ని రకాల డార్క్ ప్యాటర్న్‌ను 2026 జూలై నాటికి పూర్తిగా తొలగించాలి.ఆర్థిక ఉత్పత్తులను ప్రచారం చేసేటప్పుడు వినియోగదారులను తప్పుదారి పట్టించే ప్రకటనలు చేయకూడదు. ఏదైనా కొత్త సేవను అందించే ముందు లేదా అదనపు ఛార్జీ విధించే ముందు వినియోగదారుడి నుండి స్పష్టమైన అనుమతి తీసుకోవడం తప్పనిసరి.వినియోగదారులకు కలిగే లాభాలు:తాము తీసుకునే సేవలు, వాటి ఛార్జీల గురించి పూర్తి అవగాహన ఏర్పడుతుంది.తెలియకుండా జరిగే లావాదేవీలు ఆగిపోతాయి.పారదర్శకమైన విధానాల వల్ల బ్యాంకింగ్ వ్యవస్థపై కస్టమర్ల విశ్వాసం పెరుగుతుంది.ఈ నిర్ణయం డిజిటల్ బ్యాంకింగ్‌ను మరింత సురక్షితంగా, బాధ్యతాయుతంగా మార్చనుంది. వినియోగదారులు కూడా బ్యాంకింగ్ యాప్‌లను ఉపయోగించేటప్పుడు నిబంధనలను జాగ్రత్తగా చదవడం మంచిది.

# ఆ స్టార్ హీరో ఇచ్చిన సలహా ఇప్పటికీ పాటిస్తున్నా..



టాలీవుడ్ అందాల చందమామ కాజల్ అగర్వాల్.. ప్రస్తుతం సినిమాల స్పీడ్ తగ్గించింది. పెళ్లి తర్వాత ఈ ముద్దుగుమ్మ ఆచితూచి సినిమాలు చేస్తుంది. భగవంత్ కేసరి సినిమా తర్వాత ఇప్పుడు ఈ అమ్మడు తెలుగులో మరో సినిమా చేయలేదు. కాగా గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో తన కో స్టార్స్ గురించి, అల్లు అర్జున్, ప్రభాస్‌లతో తన జ్ఞాపకాలను ఒక ఇంటర్వ్యూలో పంచుకుంది. తాను తన సహనటులందరితోనూ మంచి పని సంబంధాలను కలిగి ఉన్నానని, సెట్‌లో అందరూ సహకారంతో ఉంటారని చెప్పుకొచ్చింది. సలహాలను ఎల్లప్పుడూ స్వాగతిస్తానని, కొన్నిసార్లు సహనటులు ఇచ్చిన సలహాలను తాను ఉపయోగించి అవి విజయవంతం అయినప్పుడు వారికి కృతజ్ఞతలు చెప్పడానికి వెనకాడనని కాజల్ పేర్కొన్నారు.అలాంటి ఒక ముఖ్యమైన సలహాను అల్లు అర్జున్ నుండి పొందినట్లు కాజల్ గుర్తుచేసుకున్నారు. తాను స్వతహాగా ఆత్రుత కలిగిన, చురుకైన వ్యక్తిని కాజల్ తెలిపింది. డైరెక్టర్ "కట్" అని చెప్పిన వెంటనే ఆ సీన్ ఎమోషన్ ను వదిలేసే అలవాటు తనకు ఉండేదని, కట్ చెప్పిన వెంటనే తాను రిలాక్స్ అయ్యేదానినని ఆమె చెప్పారు. అయితే, బన్నీ తనకు "కట్" చెప్పిన తర్వాత కెమెరా బీప్ సౌండ్ వినిపించే వరకు భావోద్వేగాన్ని అలానే ఉంచమని సలహా ఇచ్చారని కాజల్ వెల్లడించారు.అలాంటి ఒక ముఖ్యమైన సలహాను అల్లు అర్జున్ నుండి పొందినట్లు కాజల్ గుర్తుచేసుకున్నారు. తాను స్వతహాగా ఆత్రుత కలిగిన, చురుకైన వ్యక్తిని కాజల్ తెలిపింది. డైరెక్టర్ "కట్" అని చెప్పిన వెంటనే ఆ సీన్ ఎమోషన్ ను వదిలేసే అలవాటు తనకు ఉండేదని, కట్ చెప్పిన వెంటనే తాను రిలాక్స్ అయ్యేదానినని ఆమె చెప్పారు. అయితే, బన్నీ తనకు "కట్" చెప్పిన తర్వాత కెమెరా బీప్ సౌండ్ వినిపించే వరకు భావోద్వేగాన్ని అలానే ఉంచమని సలహా ఇచ్చారని కాజల్ వెల్లడించారు.

# ఆ సీనియర్ నటుడు నన్ను చెప్పుతో కొట్టాడు



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత బండ్ల గణేశ్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. కమెడియన్ గా కెరీర్ ప్రారంభించిన ఆయన ఆ తర్వాత సహాయక నటుడిగా, నిర్మాతగానూ సక్సెస్ అయ్యారు. అయితే చాలా రోజులుగా ఆయన సినిమా ఇండస్ట్రీకి దూరంగా ఉన్నారు. సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు బండ్లన్న. తన ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులతో నెట్టింట హాట్ టాపిక్ అవుతున్నారు. తాజాగా ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్న బండ్ల గణేష్ చేసిన కామెంట్లు ఇప్పుడు టాలీవుడ్ తో పాటు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ తరచూ వార్తల్లో నిలుస్తున్నారు బండ్లన్న. తన ప్రసంగాలు, సోషల్ మీడియా పోస్టులతో నెట్టింట హాట్ టాపిక్ అవుతున్నారు. తాజాగా ఓ పాడ్ కాస్ట్ లో పాల్గొన్న బండ్ల గణేష్ చేసిన కామెంట్లు ఇప్పుడు టాలీవుడ్ తో పాటు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ప్రముఖ నటుడు రాజా రవీంద్ర నిర్వహిస్తోన్న పాడ్ కాస్ట్ కు హాజరయ్యారు బండ్లన్న. చాలా విషయాలపై ఓపెన్ గా మాట్లాడాడు. ' తెలుగు సినిమ ఇండస్ట్రీలో ఓ పెద్దాయన ఉండేవాడు. ఆయన మంచివాడే. నాకు చాలా సాయం చేశాడు. ఆ రోజు ఆయన ఏ మూడ్ లో ఉన్నాడో ఏమో మరి. నాకు బాగా గుర్తుంది. సౌందర్య హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన రోజు అది'.
ప్రముఖ నటుడు రాజా రవీంద్ర నిర్వహిస్తోన్న పాడ్ కాస్ట్ కు హాజరయ్యారు బండ్లన్న. చాలా విషయాలపై ఓపెన్ గా మాట్లాడాడు. ' తెలుగు సినిమ ఇండస్ట్రీలో ఓ పెద్దాయన ఉండేవాడు. ఆయన మంచివాడే. నాకు చాలా సాయం చేశాడు. ఆ రోజు ఆయన ఏ మూడ్ లో ఉన్నాడో ఏమో మరి. నాకు బాగా గుర్తుంది. సౌందర్య హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయిన రోజు అది'.కో నటుడు ఆయన పక్కన కూర్చుకున్నాం. మామూలుగా సార్ సార్ అనడం మనకు అలవాటు కదా. అలాగే అంటున్నా. అంతే.. ఏమైందో తెలియదు కానీ సడెన్ గా చెప్పు తీసుకొని కొట్టాడు. ఆ తర్వాత రెండు

# మా ఆయన బంగారం



నటి అవికా గోర్ రీసెంట్ గా అగ్లీ స్టోరీ అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమా పాజిటివ్ టాక్ తో దూసుకుపోతుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ ఓ ఇంటర్వ్యూలో కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది అవికా. తన ఏడేళ్ల ప్రేమ వివాహం, పెళ్లి తర్వాత తన జీవితంలో వచ్చిన మార్పుల గురించి తెలిపింది అవికా. బాలికా వధు వంటి సీరియల్ తో చిన్నతనంలోనే ఆమె కెరీర్ ప్రారంభమైంది. ముంబైలో పెరిగిన అవికాకు రాజస్థానీ భాషపై అవగాహన లేకపోయినా, బాలికా వధులో రాజస్థానీ పాత్రకు ఎంపికైంది. ఈ సీరియల్ విజయం ఆమెకు విశేష గుర్తింపు తెచ్చింది.ఆ తర్వాత 15 ఏళ్ల వయస్సులో ఉయ్యాల జంపాల చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. తాను సినిమాల్లోకి రావాలని, ప్రత్యేకించి తెలుగు చిత్రాలు చేయాలని ఎప్పుడూ అనుకోలేదని, కానీ ఇదంతా అనూహ్యంగా జరిగిందని అవికా తెలిపింది. తన కెరీర్ వేగంగా సాగిందని, బాలికా వధు, ఉయ్యాల జంపాల వంటి డ్రీమ్ రోల్స్ చిన్నతనంలోనే దక్కాయని అవికా చెప్పుకొచ్చింది. తనది ప్రేమ వివాహమని, ఏడేళ్ల నుంచి తమకు ఒకరి గురించి మరొకరికి తెలుసని తెలిపింది. తన తల్లి ఆరు నెలల్లోనే తన భర్తను ఒప్పుకున్నారని అవికా గోర్ పేర్కొందిఆ తర్వాత 15 ఏళ్ల వయస్సులో ఉయ్యాల జంపాల చిత్రంతో తెలుగు తెరకు పరిచయమైంది. తాను సినిమాల్లోకి రావాలని, ప్రత్యేకించి తెలుగు చిత్రాలు చేయాలని ఎప్పుడూ అనుకోలేదని, కానీ ఇదంతా అనూహ్యంగా జరిగిందని అవికా తెలిపింది. తన కెరీర్ వేగంగా సాగిందని, బాలికా వధు, ఉయ్యాల జంపాల వంటి డ్రీమ్ రోల్స్ చిన్నతనంలోనే దక్కాయని అవికా చెప్పుకొచ్చింది. తనది ప్రేమ వివాహమని, ఏడేళ్ల నుంచి తమకు ఒకరి గురించి మరొకరికి తెలుసని తెలిపింది. తన తల్లి ఆరు నెలల్లోనే తన భర్తను ఒప్పుకున్నారని అవికా గోర్ పేర్కొంది.పెళ్లి తర్వాత తమ దాంపత్య జీవితం చాలా సంతృప్తికరంగా ఉందని, ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఒకరి ఎదుగుదలకు మరొకరు మద్దతు ఇస్తూ

# రెండు రోజుల్లో స్టోరీ రాసా..! కట్ చేస్తే సినిమా ఇండస్ట్రీ హిట్ కొట్టింది.




దర్శకుడు వి.వి. వినాయక్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. మాస్ యాక్షన్ సినిమాలకు వినాయక్ పెట్టింది పేరు. ఆయన సినిమా వస్తుందంటే చాలు ఆడియన్స్ లో భారీ అంచనాలు నెలకొంటాయి. ఒకానొక సమయంలో భారీ హిట్స్ అందుకున్న వి.వి. వినాయక్ ప్రస్తుతం సినిమాలు తగ్గించారు. చివరిగా బెల్లం కొండ సాయి శ్రీనివాస్ తో హిందీలో ఛత్రపతి సినిమాను రీమేక్ చేశారు. కానీ ఈ సినిమా అంతగా విజయం సాధించలేదు. ఇక ఇప్పుడు ఆయన తిరిగి సినిమాలు చేస్తూ బిజీ అవ్వాలని చూస్తున్నారు. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వి.వి. వినాయక్ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా జూ. ఎన్టీఆర్ తో ఆయన తెరకెక్కించిన ఆది సినిమా గురించి అనేక ఆసక్తికర, అంతగా తెలియని విషయాలను పంచుకున్నారు.ఆ ఇద్దరు స్టార్ డైరెక్టర్లు అవమానించారు.. షూటింగ్ నుంచి ఏడ్చుకుంటూ వెళ్లా..వి.వి. వినాయక్ మాట్లాడుతూ.. ఆది సినిమా ఆకస్మికంగా ప్రారంభమైంది. చెప్పాలని ఉంది సినిమా షూటింగ్ నిమిత్తం వినాయక్ తన బృందంతో కలిసి స్విట్జర్లాండ్‌కు వెళ్లారట. అక్కడ అనూహ్యంగా జూ. ఎన్టీఆర్ ను కలవడం జరిగింది. అప్పటికే వినాయక్ వద్ద వేరే కథ సిద్ధంగా ఉన్నప్పటికీ, తన స్నేహితుడు జూ. ఎన్టీఆర్ కు వినాయక్ ఒక మంచి కథ చెప్పాలని కోరాడట. తారక్ ఆ కథ వినడానికి అంగీకరించారు. అయితే, కథా చర్చల మధ్యలో తారక్ స్నేహితుడు కొడాలి నాని అనూహ్యంగా అక్కడకు వచ్చి, జూ. ఎన్టీఆర్ పక్కన నిలబడి మాకు మాస్ కథ కావాలి అని వినాయక్‌ను కోరారట. కొడాలి నాని కోరడంతో వినాయక్ కేవలం రెండు రోజుల్లోనే "ఆది" సినిమా కథను రాశారట. ఆ సమయంలో "ప్రూవ్ చేసుకోవాలనే కసి" తప్ప మరే ఇతర ఆలోచనలు లేవని వినాయక్ గుర్తు చేసుకున్నారు.ఏంటి భయ్యా.. ఈ సిరీస్ ఇలా ఉంది..!! ఓటీటీని ఊపేస్తోంది.. ఎక్కడ చూడొచ్చంటే జూ. ఎన్టీఆర్ సామర్థ్యంపై వినాయక్‌కు మొదటి నుంచి నమ్మకం ఉండేది. తారక్ మొదటి చిత్రం "నిన్ను చూడాలని" విడుదలైనప్పుడు ఆయనకు కేవలం 18 సంవత్సరాలు మాత్రమే. రామోజీరావు గారు ఈ సినిమాను థియేటర్ కు తీసుకెళ్లి చూపించారని వినాయక్ తెలిపారు. నిన్ను చూడాలని క్లైమాక్స్ సన్నివేశంలో తారక్‌ను పొడిచిన తర్వాత, ఆయన "ఏయ్!" అని మాస్‌గా అరుస్తాడు. ఆ సన్నివేశం వినాయక్‌ను బాగా ఆకట్టుకుందట. "అలాంటి మాస్ ఎమోషన్ చూసిన తర్వాత, తారక్‌తో ఒక పెద్ద సినిమా చేయవచ్చని నాకు అనిపించింది," అని వినాయక్ పేర్కొన్నారు. అప్పటికి తారక్ కేవలం "రామాయణం" లాంటి బాలనటుడి పాత్రలు మాత్రమే చేసి ఉండటంతో, యాక్షన్ హీరోగా ఆయన ఎలా ఉంటారో ఎవరికీ అంచనా అందలేదని వినాయక్ అన్నారు. జూ. ఎన్టీఆర్ "స్టూడెంట్ నెం.1" సినిమాతో భారీ విజయం సాధించిన తర్వాత "ఆది" వచ్చింది. ఈ సినిమాతో ఆయన మాస్ యాక్షన్ హీరోగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నారని వివి వినాయక్ చెప్పుకొచ్చారు.

# అందుకే 'ఛావా' సినిమాను రిజెక్ట్ చేశాను..



బాలీవుడ్ స్టార్ హీరో విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన హిస్టారికల్ మూవీ ఛావా. ఛత్రపతి శివాజీ కుమారుడు శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ మూవీలో రష్మిక మందన్నా ఏసుబాయిగా మెప్పించింది. అలాగే కీలకమైన ఔరంగ జేబు పాత్రలో ఒకప్పటి బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ ఖన్నా అద్దిరిపోయే పెర్ఫామెన్స్ ఇచ్చాడు. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించిన ఛావా చిత్రం రూ.800 కోట్లకు పైగా కలెక్షన్లు సాధించింది. బాలీవుడ్ లో అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. ఈ సినిమాలో శంభాజీ పాత్రలో విక్కీ కౌశల్ అభినయం నెక్స్ట్ లెవెల్ అని చెప్పుకోవచ్చు. అతను తప్పితే మరొకరు ఈ పాత్రలో నటించలేరన్న విధంగా యాక్ట్ చేశాడు విక్కీ. ఇక ఆ తర్వాతి రోల్ ఔరంగ జేబు పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాదే అని చెప్పుకోవచ్చు. ముఖ్యంగా క్లైమాక్స్ లో అక్షయ్ క్రూరత్వాన్ని చూసి తిట్టుకోని వారుండరంటే అతి శయోక్తి కాదు. అంతలా ఆ పాత్రలో ఒదిగిపోయాడు అక్షయ్ ఖన్నా. అయితే ఔరంగ జేబు పాత్రకు ఫస్ట్ ఛాయిస్ అక్షయ్ ఖన్నా కాదట. బాలీవుడ్ వెర్సటైల్ యాక్టర్ రణ్ దీప్ హుడాను మొదట ఈ పాత్ర కోసం సంప్రదించారట. అయితే అతను రిజెక్ట్ చేయడంతో అక్షయ్ ఖన్నా లైన్ లోకి వచ్చాడట.తాజాగా ఈ విషయం గురించి రణ్ దీప్ హుడా మాట్లాడుతూ.. 'అప్పటికే నేను స్వతంత్ర్య వీర్ సావర్కర్ సినిమా కోసం బాగా బరువు తగ్గి సన్నబడ్డాను. ఆ సమయంలో ఔరంగజేబు పాత్ర కోసం నేను సరిపోతాననిపించలేదు. పైగా వీర్ సావర్కర్ సినిమా సంబంధించి ఓ కోర్టు కేసు కూడా ఎదుర్కొంటున్నాను. అదే సమయంలో ఛావా సినిమాలో హిందూ-ముస్లింకి సంబంధించిన అంశాలు ఎక్కువగా ఉన్నాయి. దాంతో మళ్లీ ఈ సినిమా కథలో ఇరుక్కుని మరిన్ని ఇబ్బందులు పడాలనుకోలేదు. ఆ దారిలో అసలు నడవాలనుకోలేదు' అని రణ్ దీప్ హుడా చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ నటుడి కామెంట్స్ నెట్టింట వైరల్ గా మారాయి.

# బాలయ్య వదిలేసిన సినిమా.. రవితేజ పూర్తి చేశాడు.



సినిమా పరిశ్రమలో కథలు చేతులు మారడమనేది సర్వ సాధారణం. ఒక హీరో కోసం అనుకున్న కథలు, లైన్లు అనుకోకుండా మరో హీరో వద్దకు వెళ్లడం ఇక్కడ తరచూ జరుగుతుంటుంది. టాలీవుడ్‌లోనూ ఇలాంటివి ఎన్నో ఆసక్తికరమైన సంఘటనలు జరిగాయి. నందమూరి బాలకృష్ణ, మాస్ మహారాజా రవితేజ విషయంలోనూ ఇదే జరిగింది. వివరాల్లోకి వెళితే.. నందమూరి బాలకృష్ణ హీరోగా, ఒక క్రేజీ డైరెక్టర్ దర్శకత్వంలో ఒక క్రేజీ ప్రాజెక్ట్ లాంఛనంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమాలతో ఘనంగా సినిమా ప్రారంభోత్సవం జరిగింది. అయితే బాలయ్య సినిమా అంటేనే అభిమానుల్లో ఉన్న అంచనాలు అన్నీ ఇన్నీ కావు. ఇదే ఆ డైరెక్టర్ ను ఆందోళనకు గురి చేసింది. బాలయ్యను హ్యాండిల్ చేయగలనా? లేదా? అన్న ఒత్తిడి పెరిగిపోయింది. ఏం చేయాలో తెలియక ఏవేవో కారణాలు చెబుతూ సినిమా షూటింగ్ లేట్ చేశాడు. దీంతో చివరికి బాలయ్యనే స్వయంగా ఈ సినిమా నుంచి తప్పుకున్నాడు. ఆ తర్వాత లైన్ లోకి రవితేజ వచ్చాడు. బాలకృష్ణతో అనుకున్న కథను కొద్ది మార్పులు చేసి సినిమాను పూర్తి చేశాడు. కట్ చేస్తే సినిమా రిలీజయ్యాక డిజాస్టర్ గా మిగిలింది. ఆ సినిమా ఏదో చాలా మందికి తెలిసే ఉంటుంది..ఆ మూవీ మరేదో కాదు వీర. 2011లో రిలీజైన ఈ సినిమా ఫ్లాప్ గా నిలిచిపోయింది. రమేశ్ వర్మ తెరకెక్కించిన ఈ సినిమాలో కాజల్ అగర్వాల్, తాప్సీ హీరోయిన్లుగా నటించారు. శ్రీదేవి రవితేజ సోదరి పాత్రలో ఆకట్టుకుంది. అయితే ఈ సినిమాను మొదట బాలయ్యతో అనుకున్నారు రమేశ్ వర్మ. 'భీష్మ' అనే టైటిల్‌ను కూడా ఖరారు చేశారు. శ్రీ సాయి గణేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బెల్లంకొండ సురేష్ ఈ సినిమాను నిర్మిద్దామనుకున్నారు. ఎంతో అట్టహాసంగా పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుని ఇక రెగ్యులర్ షూటింగ్ కూడా

Edited, Printed, Published and Owned by Padakanti Venkateshwarlu, Printed at Sri Kanaka Mahalakshmi Web Offset, 39-33-86/3, Plot No. Mig-137, Madhava Dhara, Vuda Colony, Visakhapatnam -530018, Andhra Pradesh. Published At 49-14-16, Beside Ramakrishna Printers, 2nd Floor, Lalitha Nagar, Visakhapatnam-530016, Andhra Pradesh. Editor: Padakanti Venkateshwarlu, (RNI: APTEL/2013/50107). E-Mail: News9TeluguDailyAp@gmail.com. Cell 8331888861.